




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
19 వ వసంతంలోకి ...
ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం
శుక్రవారం 05-12-2025 పేజీలు : 27




# పోటెత్తిన భక్తజనం









2వ పేజీలో



# విశాఖకు క్రికెట్ ఫీవర్

## మహిళా భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం..

(వార్త 6వ పేజీలో)

## వైకాపా దుర్మార్గ పాలన ప్రజలు మర్చిపోలేదు

- వైకాపా పాలనలో ప్రజలకు మిగిలింది దాడులు దౌర్జన్యాలే
- జగన్ పాలనలో అభివృద్ధి ఎక్కడ...?
- పేర్ని అవాకులు, చవాకులు మానుకోవాలి
- అభివృద్ధి అంటేనే కూటమి ప్రభుత్వం

3వ పేజీలో



# డిసిసిబి లో నిధుల దుర్వినియోగం..?

➢ 4 నెలల లోనే 25 లక్షల మాయ..! ➢ సొంత పార్టీ కార్పొరేటరే బట్టబయలు చేసిన బాగోతం ➢ డీసీసీబి లో సొమ్ము ను మింగేసిన మహా ఘనులు..!

2 లో






## చీటింగ్ కేసులో బాధితులకు శఠగోపం..!

- తండ్రి, కొడుకులు అరెస్టు..!
- ఇన్వెస్ట్మెంట్ పేరుతో మోసం
- కోటి 75 లక్షల రూపాయలు మోసపోయిన మహిళ
- వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు
- నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించిన పోలీసులు



(వార్త 2వ పేజీలో)

# పోటెత్తిన భక్త జనం

**● సిరుల తల్లి కల్పవల్లి కి పోటెత్తిన జనసంద్రం ● శ్రీ కనకమలక్ష్మీ అమ్మవారి రెండవ గురువారం పూజలు ● తరలివచ్చిన వేలాది మంది భక్తులు ● భారీగా క్యూ లైన్లు ● రాత్రి 10 గంటల వరకు కొనసాగిన రద్దీ ● నేరుగా సిపి శంఖబత్రబాగ్చీ బందోబస్తు ఏర్పాట్ల పర్యవేక్షణ**

**(ప్రత్యేక ప్రతినిధి : మేజర్ న్యూస్)**

ఉత్తరాంధ్ర ఇలావేల్పు కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మాసోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి, రెండవ గురువారం ఉత్సవాలు వైభవంగా జరిగాయి.నవంబర్ 21 నుండి డిసెంబర్ 19 వరకు ఈ నెలరోజుల ఉత్సవాలు కొనసాగునున్నాయి. ఈ సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ ఉత్సవాల్లో భాగంగా రెండవ గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు. రెండవ గురువారం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, వేదసభ వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల సమయంలో భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

### వేలాదిగా తరలివచ్చిన భక్తులు..

రెండవ గురువారం నాడు అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాదిగా భక్తులు తరలివచ్చారు.బుధవారం అర్ధరాత్రి నుంచే భక్తుల రద్దీ మొదలయ్యింది.ఇక గురువారం తెల్లవారుజాము నుంచి మధ్యాహ్నం వరకు విశేషంగా భక్తులు రావడం జరిగింది.రాత్రి 10 గంటల వరకు కూడా భక్తుల రద్దీ కొనసాగింది.విశాఖ జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుంచి అలాగే ఒరిస్సా రాష్ట్రం నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు.ఎక్కువగా మహిళ భక్తులు రావడం జరిగింది.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉత్సవ కమిటీ ముందస్తు చర్యలు తీసుకుంది.అలాగే నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేతృత్వంలో ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది.ట్రాఫిక్ నకు అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకున్నారు.ఎక్కడ ఎటువంటి పొరపాట్లు లేకుండా యంత్రాంగం మొత్తం జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరిగింది.పిల్లల తో పాటు మహిళలు, వృద్ధులు ఎక్కువగా అమ్మవారిని దర్శించుకున్న వారిలో ఉన్నారు. రెండవ గురువారం అత్యంత ఘనంగా అమ్మవారి పూజలు కొనసాగాయి.

### బందోబస్తును పర్యవేక్షించిన సిపి శంఖబత్రబాగ్చి

రెండవ గురువారం నాడు అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్న దృష్ట్యా సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చి నేరుగా ఆలయం వద్దకు వచ్చి బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఊహించిన దాని కంటే భక్తులు అధిక సంఖ్యలో రావడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తగు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సీపీ సూచించారు.గత ఏడాది కంటే ఈ ఏడాది మరింత ప్రతిష్టాత్మకంగా ఉత్సవాలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది.ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి.క్యూలైన్లలో తోపులాటలు జరగకుండా అలాగే ఆలయ పరిసర ప్రాంతాలలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగింది.

### భక్తులకు మెరుగైన మౌలిక సదుపాయాలు..

అమ్మవారిని దర్శించుకునేందుకు వస్తున్న భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు మెరుగైన సదుపాయాలు కల్పించారు.ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.క్యూ లైన్ లో సజావుగా వెళ్ళేందుకు పటిష్టమైన చర్యలు తీసుకున్నారు.ప్రతి ఒక్కరికి అమ్మవారి దర్శనం కలిగేలా చర్యలు చేపట్టారు.దీంతో బుధవారం అర్ధరాత్రి నుంచి భక్తులు అమ్మవారిని దర్శించుకునేందుకు రావడం ప్రారంభమైంది.స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు తొలి పూజ చేయడం జరిగింది.దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారి దర్శనం కోసం క్యూలు కట్టారు. కోరిన వరాలు తీర్చే దేవతగా కొలిచే అమ్మవారు దర్శన భాగ్యం తమకు ఎంతో సంతృప్తి ఇచ్చిందని భక్తులు తెలియజేస్తున్నారు.

# చీటింగ్ కేసులో బాధితులకు శఠగోపం..!

**(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)**

తక్కువ సమయంలో ఎక్కువ ఆదాయం సంపాదించాలనే దుర్బుద్ధితో కొందరు కేటుగాళ్లు తప్పుడు దారుల్లో వెళ్తున్నారు.అమాయకమైన ప్రజలను టార్గెట్ చేసి మాయమాటలతో వారిని నమ్మించి వారిని పెద్ద ఎత్తున నగదు, నగలు దోచుకుంటున్నారు.వివిధ పేర్లతో సంస్థలు ప్రారంభించడం లేదా చిట్టీల పేరుతో మోసం చేయడం లేదా మరొక పేరుతో బోల్తా కొట్టించడం ద్వారా ప్రజలను నిండా ముంచుతున్నారు.నగరంలో తాజాగా తండ్రి కొడుకులు ఇద్దరు ఇటువంటి మోసానికి తెరలేపారు.ఓ అమాయక మహిళను నమ్మించి మోసం చేసి ఆమె వద్ద నుంచి కోటి రూపాయలకు పైగా వసూలు చేసి తప్పించుకు తిరుగుతున్నారు.ఆమె గట్టిగా నిలదీస్తూ ఉంటే తిరిగి మళ్లీ డబ్బులు కడితే ఎక్కువ అమౌంట్ తిరిగి ఇస్తామని మాయమాటలు చెబుతున్నారు.తాను మోసపోయానని గర్జించిన మహిళ పోలీసులను ఆశ్రయించింది.కేసు నమోదు చేసిన పోలీసులు ఆ ఇద్దరు ప్రబుద్ధులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.రిటైర్డ్ రైల్వే టి టి ఈ సదరం శివ అతని కుమారుడు సదరం ప్రేమ్ సాగర్ లు మాయమాటలతో మభ్యపెట్టి కే .రమ్య రాజు అనే మహిళను తమ దారిలోకి తెచ్చుకున్నారు. ఆన్లైన్లో పెట్టుబడి పెడితే అధిక లాభాలు వస్తాయని ఆశ చూపి ఒక కోటి 97 లక్షలు నమ్మించి పెట్టుబడి పెట్టించారు. అవి వెనక్కి రాకపోగా ఆమె ఆ డబ్బులు కోసం సదరం ప్రేమ్ సాగర్ ని గట్టిగా నిలదీసి అడగగా ఇంకొంత డబ్బులు పెట్టుబడి పెడితే ఆ డబ్బులు వెనక్కి వస్తాయని ఆమెను నమ్మించారు. ఆమె తన దగ్గర ఇంకా డబ్బులు లేవని చెప్పగా, ఇంట్లో బంగారం ఉంటే తీసుకురమ్మని చెప్పగా ఆమె వారి మాటలు నమ్మి 75 తులాల బంగారం వారిద్దరూ ఆనంద్ అనే వ్యక్తి ద్వారా తాకట్టు పెట్టి మరల ఆ డబ్బుల్ని కాజేశారు. ఆమె పలుమార్లు తను పెట్టుబడి పెట్టిన డబ్బులు కోసం అడగగా ఆమెను బ్లాక్మెయిల్ చేస్తూ వేధింపులకు గురి చేసేవారు. విషయం తెలుసుకున్న ఆమె వన్ టౌన్ పోలీసులను ఆశ్రయించారు. వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు అనంతరం. సదరం శివ, సదరం ప్రేమ్ సాగర్ ను అరెస్టు చేసి రిమాండ్ కి తరలించారు.


FIRST INFORMATION REPORT
(Under Section 173 BNSS)
Visakhapatnam Commissionerate
Written
Kandregula Ramya Raju
Dr K V Ram Kumar
Indian
Housewife
Visakhapatnam Commissionerate
Andhra Pradesh

### కేటుగాళ్ల మాయమాటలను నమ్మి మోసపోవద్దు..

కేటుగాళ్ల మాయమాటలకు నమ్మి మోసపోవద్దని వన్ టౌన్ పోలీసులు హెచ్చరిస్తున్నారు.మోసగాళ్లు ఎక్కువగా అమాయక ప్రజలను టార్గెట్ చేస్తున్నారని తెలిపారు.వీరిలో ఎక్కువగా మహిళలే బాధితులుగా ఉంటున్నారని పేర్కొన్నారు.తక్కువ పెట్టుబడికి ఎక్కువ డబ్బు వస్తుందని ఆశపడి మోసగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్త పడాలని హెచ్చరిస్తున్నారు.ఇటీవల నగరంలో ఇటువంటి కేటుగాళ్లు ఎక్కువయ్యారని తెలిపారు.ఏదేమైనాప్పటికీ ప్రజలు అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# విశాఖ లో క్రికెట్ ఫీవర్..

- **చివరి పోరుకు సిద్ధమైన భారత్- సౌత్ ఆఫ్రికా**
- **విశాఖ వేదికగా 6న మూడో వన్డే మ్యాచ్**
- **విశాఖ చేరుకున్న ఇరు జట్లు**
- **5 న ప్రాక్టీస్ సెషన్**
- **హాట్ కేకుల్లా అమ్ముడుపోయిన టిక్కెట్లు**
- **ప్లేయర్స్ కు కట్టుదిట్టమైన భద్రత**




**(విశాఖ స్పోర్ట్స్ : మేజర్ న్యూస్)**

అమీ తుమీ తేల్చుకునేందుకు భారత్–సౌతాఫ్రికా జట్లు సిద్ధమవుతున్నాయి.మూడు వన్డే మ్యాచ్ల సిరీస్లో ఇప్పటికే రెండు జట్లు ఒక్కో మ్యాచ్ గెలవడం జరిగింది. ఇక ఫైనల్ మ్యాచ్ అయిన మూడో వన్డే మ్యాచ్ విశాఖ వేదికగా ఈనెల ఆరో తేదీన జరగనుంది.ఇప్పటికే ఇరుజట్లు విశాఖకు చేరుకున్నాయి.ఈనెల ఐదున ప్రాక్టీస్ సెషన్ ఉంటుంది.ఆరవ తేదీన రెండు జట్లు ఫైనల్ వార్ కు రెడీ అవుతున్నాయి. అన్ని విభాగాలలో సరి సమానంగా ఉన్న ఇరుజట్లు రంగంలోకి దిగిన తర్వాత నువ్వా నేనా అన్నట్లు తలపడుతున్నాయి.అన్ని విభాగాలలో భారత జట్టుకు సౌతాఫ్రికా జట్టు గట్టి పోటీ ఇస్తుంది.గత రెండు మ్యాచ్లలో విరాట్ కోహ్లీ వరుస సెంచరీలు సాధించడం జరిగింది. రాహుల్ కెప్టెన్సీలో భారత్ జట్టు కూడా అన్ని విభాగాలలో గట్టిగానే ఉంది.అయితే బౌలింగ్ విభాగంలో మాత్రం కాస్త తడబడుతున్నట్లు కనిపిస్తుంది.అయితే విశాఖ మధురవాడ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం వాస్తవంగా భారత జట్టుకు అనుకూలమైన గ్రౌండ్.భారత జట్టు ఇక్కడ ఎన్నో మ్యాచ్లలో విజయాలు సాధించిన ఘనత ఉంది.అయితే కొన్ని మ్యాచ్లలో భారత్ ఓడిపోవలసి వచ్చింది. అయినప్పటికీ కూడా ఈ గ్రౌండ్ లో భారత్ స్ట్రైక్ రేట్ చాలా బాగుంది. అపజయాలకన్నా విజయాల నమోదు సంఖ్య ఎక్కువగా ఉంది.ఆరవ తేదీన జరిగే క్రికెట్ సమరానికి భారతదేశం నలు మూలల నుంచి భారీ ఎత్తున క్రికెట్ అభిమానులు విశాఖ స్టేడియం కి తరలి రానున్నారు. విశాఖ తో పాటు వివిధ జిల్లాల నుంచి అలాగే తెలంగాణ నుంచి అదే విధంగా ఇతర రాష్ట్రాల నుంచి కూడా అభిమానులతో పాటు సెలబ్రిటీలు కూడా వస్తున్నారు.ఆన్లైన్లో జోమాటో ప్రైవేట్ యాప్ ద్వారా టికెట్ లు అరగంటలో హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. 22 వేల టికెట్లను ఆన్లైన్లో పెట్టారు. టిక్కెట్లన్నీ త్వరగా అయిపోవడం విశేషం. అయితే ఇదివరకు ఆన్లైన్ తో పాటు ఆఫ్ లైన్ లో కూడా టిక్కెట్లు విక్రయించేవారు.. ఈసారి ఆఫ్లైన్లో టికెట్లు విక్రయించకుండా కేవలం ఆన్లైన్లో మాత్రమే టికెట్లు విక్రయించడం జరిగింది.. దీనిపై క్రికెట్ అభిమానులు మండిపడుతున్నారు.ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ వ్యవహార శైలిపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.కావాలని కొన్ని టికెట్లను బ్లాక్ చేసారని ఆరోపిస్తున్నారు.అయితే వన్డే సిరిస్ లో రెండు చెట్లకు ఇదే చివరి మ్యాచ్ కావడంతో అటు క్రికెటర్లతో పాటు క్రీడాభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు.విజయం కోసం రెండు చెట్లు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాయి.ఫైనల్ మ్యాచ్లో గెలిచిన జట్టు సిరీస్ కైవసం చేసుకోవడం జరుగుతుంది.

# డిసిసిబిలో నిధుల దుర్వినియోగం

**విశాఖ సిటీ, డిసెంబర్ 04, మేజర్న్యూస్:** ఉమ్మడి విశాఖ జిల్లా డిసిసిబిలో నిధులు దుర్వినియోగం పై జిల్లా వ్యాప్తంగా తీవ్ర దుమారం రేగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఉన్న ప్రాథమిక సహకార పరపతి సంఘాల్లో ఎక్కడ చూసినా ఇదే చర్చ నడుస్తోంది. డి సీ సీ బి చైర్మన్ గా జనసేన పార్టీకి చెందిన కోన తాతారావు నియామకం జరిగి సుమారు 4నెలలు కావొస్తోంది.. గడిచిన నాలుగు నెలల్లో సుమారు 25లక్షలు సాధారణ ఖర్చులు చూపించి బిల్లులు మంజూరు చేసేసారు. సంబంధిత బిల్లులపై ప్రభుత్వం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. చైర్మన్ కోన తాతారావుపై వచ్చిన అభియోగాల నిజా నిజాలు తేల్చి సిఈవో స్థాయి అధికారి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నారు. విశాఖ జిల్లా గాజువాక ప్రాంతానికి చెందిన కోన తాతారావు గడిచిన 3 దశాబ్దాలకు పైగా రాజకీయాల్లో కొనసాగుతున్నారు. కాంగ్రెస్, తెలుగుదేశం, జనసేన పార్టీలలో పనిచేశారు. బి సి కార్పొరేషన్ డైరెక్టర్ గాను జివిఎంసి ఫ్లోర్ లీడర్ గా పని చేసిన అనుభవం. ప్రస్తుతం ఆయన జనసేన నాయకుడుగా చెలామణి అవుతున్నారు. పవన్ కల్యాణ్ దయతో డి సి సి బి చైర్మన్ కాగలిగారు... కోన తాతారావు రాజకీయ ప్రస్తానం ఆది నుండి ఆరోపణల తోనే సాగింది... స్టీల్ ప్లాంట్ ఉద్యోగాలు ఇప్పిస్తానని, పార్టీ లో పదవులు ఇప్పిస్తానని, సమస్య తో ఇంటికి వచ్చిన వారికి పరిష్కారం చేస్తానని డబ్బులు వసూలు చేయడం ఇలా అన్ని రకాలుగా అందిన కాడికి దోచుకునేవాడని గుసగుసలు వినిపిస్తున్నాయి..2024 సార్వత్రిక ఎన్నికల ముందు కొంత కాలం జనసేన పి ఏ సి సభ్యుడి గా పని చేశారు.. ఆ సమయంలో ఒక కార్పొరేటర్ నుండి ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని ఆశ చూపి 5లక్షలు నగదు తీసుకున్నారని అప్పట్లో తీవ్ర ఆరోపణలు వినిపించాయి.. ఇలా పార్టీ పదవులు ఇప్పిస్తానని, పవన్ కళ్యాణ్ కి తాను బాగా క్లోజ్ అని నమ్మ పలికి సామాన్య వ్యక్తులు నుండి గట్టిగానే కలెక్ట్ చేసారు అనే విమర్శలు ఉన్నాయి. రాజకీయ అరంగేట్రం నుండి చేతి వాటం బాగానే ఉంది అని సన్నిహితులే చెబుతుంటారు..ఎన్ని ఆరోపణలు వచ్చినా కుల సమీకరణలు, పార్టీ లు ఈక్వేషన్స్, ప్రాంతాల ప్రకారం కూటమి నాయకులు లెక్కలు వేసి ఎట్టకేలకు కోన తాతారావుకి డి సి సి బి చైర్మన్ పదవి ఇచ్చారు... ఇంత వరకూ బాగానే ఉంది.. దీపం వుండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి అనుకున్నారో ,ఏమో, ఎన్ని రకాలుగా కోపరేటివ్ సంస్థ ను దోచేయవచ్చో అన్ని రకాలుగా లూటీ చేసేస్తున్నారు అని ఆరోపణలు ఆధారాలు తో సహా నివేదిక తయారు అయింది అనే వాదన గట్టిగానే వినిపిస్తోంది..రైతులు కి సంబంధించిన 2400కోట్లు రూపాయలు టర్న్ వర్ కలిగిన విశాఖ డి సి సి బి లో అవినీతి తిమింగలాలు ఉన్నాయి.. రైతులు డబ్బులు నీ పంది కొక్కుల్లా మెక్కేస్తున్నారు.. సెక్షన్ 51 ప్రకారం వీళ్ళ పై ఎంక్వయిరీ వేసి, నేరం రుజువు అయితే,దుర్వినియోగం చేసిన డబ్బులు రికవరీ చేసి జైలు కి పంపే అవకాశం కూడా ఉంది .. దీనిలో పలువురు ఉద్యోగులు, అధికారులు ప్రమేయం కూడా ఉంది.. చైర్మన్ గా కోన తాతారావు నియామకం తరువాత సాక్షాత్తు 25లక్షలు రూపాయిలు బిల్లులు పెట్టీ నగదు విత్ డ్రా చేసేసారు అంటూ ప్రధాన అభియోగం.. వెహికల్ రెంట్, డ్రైవర్ సెలరీ, స్టార్ హొటల్స్, ఫుడ్ బిల్లు లు ఇలా అన్ని రకాలుగా అందిన కాడికి దోచేసుకున్నారు అనే ఫిర్యాదు లు నేపద్యం లో ప్రభుత్వం నివేదిక కోరినట్టు తెలుస్తోంది.. నేరం రుజువు అయితే కోన తాతారావు విత్ డ్రా చేసిన నగదు రికవరీ తో పాటు జైలు శిక్ష పడే అవకాశం ఉంది అంటున్నారు న్యాయ నిపుణులు.. రైతులు సొమ్ము దోచేయడం అత్యంత పెద్ద నేరంగా పరిగణిస్తారు అని తెలుస్తుంది.. కోన తాతారావు పై వచ్చిన ఆరోపణలు నిజమని తేలితే పదవి కోల్పోయే అవకాసం ఉంది. జనసేన క్రమశిక్షణ కలిగిన పార్టీ.. జానీ మాస్టర్ అమ్మాయి విషయం లో, మర్డర్ కేసులో శ్రీకాళ హస్తి నాయకురాలు కోట వినూత తదితర పలువురు నాయకులు నీ జనసేన పార్టీ నుండి సస్పెండ్ చేసింది.. నేరం రుజువు అయితే ఈ కోవలోనే కోన తాతారావు నీ కూడా సస్పెండ్ చేస్తారు అనే గుసగుసలు వినిపిస్తున్నాయి

# సీపీ శంఖబ్రత బాగ్చి కళ నెరవేరింది..!

- పోలీసు సిబ్బంది ఆరోగ్య బాధ్యత పై మరో ముందడుగు
- సిబ్బంది సంక్షేమం కోసం ప్రత్యేక ఫోకస్
- దేశంలోనే తొలిసారిగా పోలీసు కుటుంబాలకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్
- కమిషనరేట్ చరిత్రలో తొలి ఘట్టం
- సిబ్బందికి 30 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వడం చాలా సంతోషకరమైన విషయం

**- రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

దేశంలోనే తొలిసారిగా పోలీసు కుటుంబాలకు రూ. 15 లక్షల నుంచి 30 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ కవరేజ్ అందించడం విశాఖ పోలీస్ కమిషనరేట్ ద్వారారాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా, విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో పోలీస్ ఆరోగ్య భీమా పథకం , 24/7 హెల్త్ అసిస్టెన్స్ సెంటర్ ను నగర పోలీసు కమిషనరేట్ లో ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా హెూం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూహెల్త్ కార్డులు ఇవ్వడమే కాకుండా, ఇన్సూరెన్స్ క్లెయిమ్స్‌ను 24ఐ7 మానిటర్ చేసేందుకు స్పెషల్ సెల్ ఏర్పాటు చేయడం పోలీసు డిపార్ట్మెంట్‌కు ఆదర్శమని చెప్పారు. ఈ కార్యక్రమం అనేక సార్లు వాయిదా పడ్డా, ప్రత్యేకంగా తన చేతుల మీదగా ప్రారంభించగలగడం గర్వంగా భావిస్తున్నట్లు అన్నారు.పోలీసులు మనస్సాక్షితో పనిచేస్తే ఎటువంటి భయం అవసరం లేదని, ఆరోగ్యంగా, ఆనందంగా సేవలందించాలని తెలిపారు.హెూం మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత కానిస్టేబుళ్ల నుంచి ఐపీఎస్ అధికారుల వరకు, అలాగే హెూమ్ గార్డుల నుంచి డ్రైవర్ల వరకు పలువురితో మాట్లాడినప్పుడు హెల్త్ ఇన్సూరెన్స్ పరంగా పోలీసు సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలు స్పష్టమయ్యాయని పేర్కొన్నారు. ఇప్పటికీ పోలీసులు వారి కుటుంబాలు పొందుతున్న ఆరోగ్య భద్రత కవరేజ్ చాలడం లేదని, చిన్న వ్యాధులు వచ్చినా ఖర్చులు అధికమై అప్పులు చేసే పరిస్థితి ఏర్పడుతోందని చెప్పారు. ఈ కారణంగా కొంతమంది ప్రైవేట్ ఆసుపత్రుల్లో చేరడానికి కూడా వెనుకంజ వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీస్ డిపార్ట్మెంట్ చేసే సేవలు దేశంలో అత్యంత బాధ్యతాయుతమైనవి అని, ప్రజల పండుగలు, ఈవెంట్లు, అత్యవసర పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది 24 గంటలు పనిచేస్తారని పేర్కొన్నారు. ఇన్సూరెన్స్ వ్యవస్థను రాష్ట్రవ్యాప్తంగా హైబ్రిడ్ మోడల్‌లో తీసుకురావాలని నిర్ణయించగా, అందులో భాగంగా విశాఖ సీపీ ఇనిషియేటివ్‌తో 2,576 పోలీసు కుటుంబాలకు మొదటి సంవత్సరం ప్రీమియంగా రూ. 46.97 లక్షలు పోలీస్ ఫండ్ ద్వారా చెల్లించటం ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు సీపీతో పాటు డీసీపీలు, పోలీసు అధికారులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సీపీ మాట్లాడుతూ









విశాఖపట్నం సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని ప్రతి పోలీస్ కానిస్టేబుల్, మహిళా కానిస్టేబుల్ నుండి పోలీస్ అధికారులు, అలాగే వారి కుటుంబ సభ్యులు ఈ పథకం ద్వారా కవరేజ్ పొందుతారని తెలిపారు. డ్యూటీ సమయంలో మాత్రమే కాదు, డ్యూటీకి మించిన రక్షణ ఇవ్వడానికి రూపొందించిన ఒక ముఖ్యమైన సంక్షేమ కార్యక్రమమిదని, దేశంలోనే ఇటువంటి ఇన్సూరెన్స్ పథకం మొదటిసారిగా అమలవుతున్నదని పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఒక ప్రత్యేక 24/7 పోలీస్ హెల్త్ అసిస్టెన్స్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగి నేడే హెూం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమం అనంతరం పోలీసు సిబ్బందికి హెల్త్ ఇన్సూరెన్స్ కార్డ్స్ హెూం మంత్రి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. జరిగినది.ఈ కార్యక్రమంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2(ఎల్ అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైకాపా దుర్మార్గ పాలన ప్రజలు మర్చిపోలేదు

**విశాఖ సిటీ, డిసెంబర్ 05, మేజర్‌న్యూస్:** గత వైకాపా ప్రభుత్వం పాలన ప్రజలు మర్చిపోలేదని నేటికి రాష్ట్రమంతా నిద్రలో కలవరిస్తున్నారని యలమంచిలి నియోజకవర్గం జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ కుమార్ ఎద్దేవచేశారు. వైకాపా పార్టీ నాయకుడు పేర్ని నాని విమర్శలపై సుందరపు విజయ్ కుమార్ గురువారం విశాఖలో మీడియా సమావేశం నిర్వహించారు. వైకాపా పాలనలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని తెలిపారు. సోషల్ మీడియాలో వారికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన దమనకాండ సృష్టించారన్నారు. వారిపాలనలో కూల్చుడు తప్ప ఒక్క గుంతైన పూడ్చారా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకులు విమర్శలు పట్టించుకొనే మూడులో ప్రజలు లేరన్నారు. హెలికాప్టర్ పడిపోవాలి తుఫాన్ లు రావాలి అంటూ పేర్ని నాని చేసిన వ్యాఖ్యలు ఆ పార్టీలో ఉన్న అశాంతి,గందరగోళాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ఇలాంటి శాపనార్థాలు కూటమి అభివృద్ధి పనులు చూసి తట్టుకోలేక పోతున్నారని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి,సంక్షేమం పైన మాత్రమే దృష్టి పెట్టినట్లు తెలిపారు. గత ప్రభుత్వ పాలన అయిదు సంవత్సరాలలో కూల్చివేతలు జరిగాయని, మా పాలనలో కక్ష సాధింపులు ఉండవని చెప్పారు. జగన్ సతీమణి భారతితో సహా, పేర్ని నాని భార్య ఆ పార్టీలో ఉన్న అందరు మహిళలకి. కూటమి ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.పని చేసి ప్రభుత్వం లోకి రావాలని కోరుకోవాలి తప్ప శాపనార్థాలు పెట్టీ కాదని సూచించారు.పేర్ని నాని ఆలోచన విధానాన్ని మార్చుకోవాలన్నారు. వారి ఆలోచన, పాలనా సరిగ్గా లేకనే 11 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యారన్నారు.అంబటి రాంబాబు జాగ్రత్తగా మాట్లాడితే ప్రజలు హర్షిస్తారని హితవు పలికారు.మంత్రి పదవి లో పని చేసిన వ్యక్తి హుందాగా ప్రవర్తించాలని కోరారు.2024లో ప్రజలు ఇచ్చిన తీర్పు నుండి గుణపాఠం నిర్వలేకపోతున్నారు.ఒక్కరైనా ఇద్దరైనా అసెంబ్లీకి రావడం నేర్చుకోవాలని చెప్పారు. పేర్ని నాని శాపనార్థాలకి ఏపిలో చింతకాయలు రాలవని చెప్పారు. ఆరోపణలు నిజాలనీ నమ్మే ప్రజలు ఆంధ్రాలో లేరన్నారు.గూగుల్ అనేది ప్రపంచ వ్యాప్తంగా సంస్థ వారు వైజాగ్ ని సెలెక్ట్ చేసుకోవడాన్ని మనందరం ఆనందపడవలసిన విషయమన్నారు. బొత్స సత్యనారాయణనను మేమంతా గౌరవిస్తామని అలాగే మీరు కూడా గౌరవించండం నేర్చుకోవాలని సూచించారు. గోదావరి జిల్లాలను రైస్ బౌల్ ఆఫ్ ఇండియా అంటారని పవన్ కళ్యాణ్ మంచి గా అభివర్ణిస్తే తెలంగాణ నాయకులు తప్పుగా తీసుకోవడం దురదృష్టకరమన్నారు.

# టిడిపి రాష్ట్ర నాయకులకు ప్రమాణ స్వీకారం

**- 10 వ వార్డు గాడు అప్పలనాయుడుకు సత్కారం**



**ఆరిలోవ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , కూటమి నాయకులు కు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు పర్యవేక్షణలో విజయవాడ గొల్లపూడి బీసీ సంక్షేమ భవనం నందు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్పు బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని చిన్ని, రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్, ఎర్రిబోతు రమణారావు , డీ ఎల్ డి ఏ చైర్మన్ గాడు వెంకటప్పుడు , రాష్ట్ర నాగవంశం అధ్యక్షులు గాడు అప్పలనాయుడు ,పదో వార్డు ఇన్చార్జి మద్దిల రాజశేఖర్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ డైరెక్టర్ గాడు అప్పలనాయుడు కు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నాగావంశం జిల్లా నాయకులు, అమానపు వీర్రాజు , ముని మోహన కృష్ణ , కాళ్ల శివ సోమనాయుడు, లింగబోతు రఘు ,బుగత తాతారావు, కాళ్ల అప్పారావు,మొకర వెంకట్రావు గాడు కన్నారావు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రికెటర్ కరుణ కుమారికి ఘన సత్కారం

**విశాఖ సిటీ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** భారత్ వేదికగా నవంబర్ లో జరిగిన భారత అంధుల జట్టు మహిళా టీ20 వరల్డ్ కప్ విజయంలో



కరుణ కుమారి కీలక పాత్ర పోషించినందుకు విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆమెను గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కరుణ కుమారి మన విశాఖ బాలికల అంధుల రెసిడెన్షియల్ విద్యార్థిని కావడం మనకు గర్వకారణమని కలెక్టర్ కొనియాడారు. కరుణ కుమారి క్రమ తల్లిదండ్రులకు, వెన్నంటి ప్రోత్సహించి తన విజయానికి కారణమైన స్కూల్ ప్రిన్సిపల్ , కోచ్ లకు, అసోసియేషన్ వారికి అభినందనలు తెలియజేశారు. విభిన్న ప్రతిభావంతుల శాఖా అధికారులు, అంధ పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు గురువారం సాయంత్రం కరుణ కుమారిని జిల్లా పరిషత్తు జంక్షన్ నుండి కలెక్టరేట్ వరకు ఊరేగింపుగా తీసుకురాగా, కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయన దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, పూలమాలంకరణతో ఘనంగా సత్కరించారు. ప్రపంచకప్ కు సెలెక్ట్ అయిన తరువాత ప్రాక్టీస్ కు అనుగుణంగా కరుణకుమారికి ప్రత్యేకంగా రెండు క్రికెట్ కిట్లు కై రూ.50,000 ఇవ్వడం జరిగింది. నేడు భారత జట్టు విజయంలో కీలక ప్రతిభ చూపినందుకు ప్రోత్సాహకంగా జిల్లా కలెక్టర్ రూ. లక్ష చెక్ ను అందజేశారు. క్రికెట్ ఫర్ ది బ్లైండ్ ఎపి ప్రెసిడెంట్ శరత్ కరుణ కుమారిని అబినందిస్తూ రూ. లక్ష చెక్ ను అందజేశారు. ప్రపంచ స్థాయిలో విజయం సాధించి ఎందరో విభిన్నప్రతిభావంతులకు ఆదర్శంగా మారిన కరుణకుమారి మన ప్రాంత వాసి కావటం గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల శాఖా ఎడి కె.కవిత, క్రికెట్ ఫర్ ది బ్లైండ్ ఎపి ప్రెసిడెంట్ శరత్, పారా స్పోర్ట్స్ అసోసియేషన్ నుండి డా.శీతల్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## దత్తసాయి మందిరంలో ఘనంగా అనఘాదేవి వ్రతం



చీపురుపల్లి డిసెంబర్ 3 మేజర్ న్యూస్: పట్టణంలోని రుంకాణ వీధిలో వేంచేసియున్న శ్రీ దత్త సాయి మందిరంలో దత్తాత్రేయ జయంతి సందర్భంగా గురువారం అనఘాదేవి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే దత్తాత్రేయ స్వామికి, సాయి బాబాకు మందిర నిర్వాహకులు తంగుడు రామకృష్ణ ఆధ్వర్యంలో అర్చకులు, భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సుమారు మూడు వేల మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# తంగుడిబిల్లి భూ సమస్య హోంమంత్రి అనిత దృష్టికి

### – పరిష్కారం చూపాలని ఎమ్మెల్యేమాధవి, రైతులు వినతి



**నెల్లిమర్ల, డిసెంబరు 4 (మేజర్ న్యూస్) :** మండలంలోని తంగుడిబిల్లి గ్రామ భూ సమస్యను నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జిల్లా ఇన్చార్జి మంత్రి, హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మాధవి రైతులతో కలిసి గురువారం విజయనగరం కలెక్టరేట్ కార్యాలయం లో హోంమంత్రితో పాటు జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డికి భూ సమస్యను విన్నవించారు. గ్రామంలో 150 మంది రైతుల భూములు రెవెన్యూ రికార్డులలో లేవని, దీంతో వారికి చట్టపరమైన వారసత్వ బదిలీ జరగడం లేదని చెప్పారు. అలాగే సర్వే నెంబరు 72/1లో సుమారు 2.40 ఎకరాల్లో ఉన్న నీటి వనరును కొందరు వ్యక్తులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, దీని రెవెన్యూ అధికారులు అనుకూలంగా వ్యవహరిస్తు న్నారని మంత్రి, కలెక్టర్ కి రైతులు విన్నవించారు. రెవెన్యూ అధికారులు 150 కుటుంబాల భూ సమస్యను పరిష్కారానికి చర్యలు చేపట్టకుండా, నీటివనరును ఆక్రమించడానికి యత్నిస్తున్న వారికి సహకరిస్తున్నారని చెప్పారు. తంగుడిబిల్లి భూ సమస్యపై ఎమ్మెల్యే మాధవి అభ్యర్థన మేరకు హోంమంత్రి అనిత, కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. తక్షణమే సమగ్ర దర్యాప్తు చేసి రైతుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడంతో పాటు నీటి వనరును రక్షిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకూ నిరంతరం అధికారులతో సంప్రదింపులు జరుపుతానని ఎమ్మెల్యే మాధవి రైతులకు భరోసా ఇచ్చారు.

# గుంతల రహదారి

### – వాహనదారులకు తప్పని ఇబ్బంది



**పూసపాటిరేగ, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** మండలంలోని కుమిలి ఆర్ అండ్ బి రహదారి గుంతల మయంగా మారడంతో వాహనదారులు పలు ప్రమాదాలకు గురవుతూనే ఉన్నారు. ఇటీవల కాలంలో భారీ వర్షాలు కురవడం వలన వర్షపు నీరు నిల్వలు ఉండడంతో అధి కాస్త గుంతల మయంగా మారాయి. ఇదే రహదారిలో పూసపాటి రేగ హైవే నుంచి విజయనగరం వైపు అదే విధంగా మరో రహదారి మార్గంలో రామతీర్థం వైపు రహదారి కూడా గుంతల మయంగా మారడంతో వాహన చోదకులు పలు ప్రమాదాలు గురై ఆస్పత్రుల పాలవుతున్నారు అంటూ వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ఇప్పటికైనా స్పందించి పాడైన రోడ్ల స్థానంలో మరమ్మత్తులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నారు.

## బొబ్బిలిలో ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటుకు చర్యలు

### – ఏపి గురుకుల పాఠశాల అభివృద్ధికి నిధులు మంజూరుకు వినతి – విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్) :** టీడీపీ జాతీయ కార్యదర్శి మరియు గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని అమరావతిలో బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బొబ్బిలి పట్టణంలో ప్రభుత్వ జూనియర్ మరియు డిగ్రీ కళాశాలల స్థాపనకు ప్రభుత్వం నుంచి సహాయసహకారాలు అందించాలని కోరారు. అలాగే, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ అభివృద్ధి కోసం రూ4.30 కోట్ల రూపాయల పనులకు గాను గతంలో ఇచ్చిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని వీలైనంత త్వరగా నిధులు విడుదల చేయాలని కోరడం జరిగింది.గౌరవ మంత్రి నారా లోకేష్ సానుకూలంగా స్పందించి, సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే అవి కార్యరూపం దాల్చేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## కోటి సంతకాల కార్యక్రమంలో సిరమ్మ



**విజయనగరం టౌన్, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** భీమిలి నియోజకవర్గం 4వ వార్డ్ మంగమారిపేటలో గురువారం కోటి సంతకాలు కార్యక్రమం ఘనంగా జరిగింది. డి.కొండబాబు, వైసీపీ యువజన విభాగం భీమిలి నియోజకవర్గ అధ్యక్షుడు పాల్ రమణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిరమ్మ మాట్లాడుతూ "విద్య, వైద్యం ప్రజల కనీస హక్కులని అయితే కూటమి ప్రభుత్వం ఈ హక్కులను ప్రజల నుండి దూరం చేసే విధంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం అని అన్నారు. కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, పార్టీ కార్యకర్తలు, చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, సభ్యులు మరియు ప్రజలు పెను సంఖ్యలో పాల్గొన్నారు.

# డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కార్యాలయం ప్రారంభం





**చీపురుపల్లి డిసెంబర్ 3 మేజర్ న్యూస్ :** డివిజన్ అభివృద్ధికి మరో ముందడుగు వేసారు. రాష్ట్ర వ్యాప్తంగా గురువారం 77 డీడీఓ కార్యాలయాలను రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ గా ప్రారంభించారు. అందులో భాగంగా చీపురుపల్లి డివిజనల్ డెవలప్‌మెంట్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కొత్తకోట హేమసుందరరావుతో పాటు ఇతర అధికారులతో సమావేశమయ్యారు. స్థానిక ఎమ్మెల్యే కళా వెంకటరావు నాయకత్వంలో డివిజన్ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులు, ప్రజా సమస్యల పరిష్కారంపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించడంలో ఈ నూతన కార్యాలయం కీలక పాత్ర పోషించాలని, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు ఆదేశాల మేరకు డివిజన్ అభివృద్ధిలో తన వంతు పాత్ర పోషించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నట్టు చెప్పారు. ఈ కొత్త కార్యాలయం ద్వారా పౌర సేవలు వేగవంతమవుతాయని, అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేలా చూడడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన నాలుగు మండలాల ఎన్డీయే కూటమి నాయకులు కె.త్రిమూర్తులరాజు, రౌతు కాము నాయుడు, రామచంద్రుడు కార్యకర్తలు, సంబంధిత ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపిడిఓలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్‌డబ్ల్యుఎస్ మండల లెవెల్ ఆఫీసర్‌గా ఎస్.బాలదొర బాధ్యతల స్వీకరణ



**బాడంగి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** అనకాపల్లి జిల్లాలో గ్రేడ్–1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎస్. బాలదొర పదోన్నతిపై బాడంగి మండల జీఎస్‌డబ్ల్యుఎస్ మండల లెవెల్ ఆఫీసర్ (డిప్యూటీ ఎంపీడీవో)గా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మండల అభివృద్ధి, ప్రజా సేవల మెరుగుదల కోసం కృషి చేస్తానని తెలిపారు. స్థానిక అధికారులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి



**నెల్లిమర్ల, డిసెంబరు 4, మేజర్ న్యూస్ :** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని కమిషనర్ జనార్ధన రావు కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీలో గురువారం చేపడుతున్న పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రతతోనే రోగాలకు దూరంగా ఉండొచ్చని చెప్పారు. తడి పొడి చెత్తలను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి అందజేయాలని సూచించారు. నగరపంచాయతీలో తాగునీరు, పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. రోజు పారిశుధ్య కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు.

# కోటి సంతకాల సేకరణలో ధర్మాన...



**సారవకోట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న కూటమి సర్కార్ రైతులను, ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని మాజీ డిప్యూటీ సీఎం, వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ అన్నారు. సారవకోట మండల కేంద్రంలో కోటి సంతకాల కార్యక్రమంలో గురువారం పాల్గొన్న ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ కూటమి సర్కారు పాలనలో రైతులు పండించిన పంటను కూడా అమ్ముకోలేని స్థితిలో ఉన్నారని, వైసీపీ పాలనలో సకాలంలో రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి ఎకౌంట్లో డబ్బులు వేసే విధానము అమలులో ఉండేదని, ప్రస్తుతం కూటమి సర్కార్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభించలేదని అన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో మంజూరు చేసిన 17 మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేసేందుకు కూటమి సర్కార్ చేస్తున్న ప్రయత్నంపై ప్రజలందరూ వ్యతిరేకిస్తున్నారన్నారు, ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ప్రజలు కోటి సంతకాల సేకరణలో భారీ ఎత్తున పాల్గొంటున్నారని ధర్మాన అన్నారు. ఈ కార్యక్రమంలో సారవకోట మండల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజుల చెరువు... ఆక్రమణల నెలవు...

- చెరువు గర్భంలో భారీ భవంతులు
- ధికారుల సహకారంతో పెరుగుతున్న ఆక్రమణలు
- కొద్ది రోజులకు చెరువు కనుమరుగు

**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ పరిధిలోని అతిపెద్ద రాజుల చెరువు నేడు కనుమరుగవుతుంది.

నరసన్నపేట నడిబొడ్డులోని ఒకనాటి రాజుల చెరువు మురికి కూపం లా మారిపోయింది. చెరువు గర్భంలోనికి అధికారులు రాజకీయ నాయకుల సహకారంతో చేస్తున్న ఆక్రమణలతో కృషించుకుపోయింది. విలువైన చెరువు గర్భం సంపూర్ణంగా అన్యాక్రాంతమైంది. గొట్టిపల్లి సర్వేనెంబర్ 219లో సుమారు 30 ఎకరాల విస్తీర్ణంలో గల చెరువు నేడు మూడు ఎకరాలు కూడా మిగలలేదు. చుట్టూరా భారీ భవంతులు వెలిశాయి . చెరువు గర్భంలో రహదారి ఏర్పాటు అయింది. చెరువుగట్టు పై మార్కెట్ నిర్మాణం జరిగిపోయింది. ఇంకా ఆగని కొంతమంది చెరువు గర్భాన్ని కప్పేస్తూ ముందుకు సాగుతున్నారు. రోజురోజుకీ ఆక్రమణలు పెరుగుతున్నాయి. ప్రభుత్వాలు మారినా ప్రజా ప్రతినిధులు మారినా ఆ క్రమణలు మాత్రం ఆగడం లేదు. ముఖ్యమంత్రులు, మంత్రులు ప్రజాప్రతినిధులు చెరువు అభివృద్ధిపై ఇచ్చిన హామీలన్నీ నీటి మీది రాతలు గానే మిగిలాయని స్థానికులు అంటున్నారు. చెరువు అభివృద్ధి, ఆక్రమణలు తొలగింపు చేసేందుకు అధికారులు రాజకీయ నాయకులు ప్రకటనలకే పరిమితం అవుతున్నారని వ్యాఖ్యలు చేస్తున్నారు. చెరువులను రక్షించవలసిన అధికారులు ఆక్రమణదారులకు సహకరిస్తూ ముందుకు సాగడం నరసన్నపేట పట్టణ ప్రత్యేకత. చరిత్ర కలిగిన రాజుల చెరువు ఒకప్పుడు నరసన్నపేట పట్టణానికి త్రాగునీరు అందించే ప్రధాన నీటి వనరు,నేడు మురికి నీరు నిలవ ఉండే మురికి కూ పంగా మారిపోయింది. చెరువు దుస్థితిని చూసి గరీబ్ గైడ్ స్వచ్ఛంద సంస్థ 2023లో జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆశ్రయించింది. కోర్టులో కేసు ఉన్నా ఆక్రమణలు అడ్డుకోవడంలో అధికారులు మాత్రం విఫలమయ్యారు. రానున్న కొద్ది రోజుల్లో రాజుల చెరువు పూర్తిగా అదృశ్యం అవుతుందని, చెరువు ఆనవాళ్లు మిగిలే అవకాశం లేదని పట్టణ ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా ఆక్రమణలు అడ్డుకునేందుకు అధికారులు, రాజకీయ నాయకులు ఏమైనా ప్రయత్నాలు చేస్తారా వేచి చూద్దాం...



# స్పౌజ్ పెన్షన్ లపై రాజకీయ కక్ష

**సంతబొమ్మాలి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో కోటపాడు పంచాయతీ కోటపాడు గ్రామంలో స్పౌజ్ పెన్షన్లపై అధికారి పార్టీ నాయకులు రాజకీయ కక్ష సాధింపులతో అర్హులైన పేద లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళ్తే కోటపాడు గ్రామానికి చెందిన గాలి ఎల్లయ్యకు ఐడి నెంబర్ 101431634 వృద్ధాప్య పింఛన్ వస్తున్నది. అయితే లబ్ధిదారుడు ఏప్రిల్ 28వ తేదీ 2024 సంవత్సరంలో చనిపోయారు. దీంతో అతని భార్య గాలి ఎర్రమ్మ కు స్పౌజ్ పెన్షన్ కోసం దరఖాస్తు చేయగా ఏప్రిల్ 28 2025 సంవత్సరంలో ఎంపీడీవో ఆమోదించారు. అయినా పెన్షన్ అందకపోవడంతో అక్టోబర్ 3, 2025 సంవత్సరంలో జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎంక్వయిరీ చేసిన నేటి వరకు స్పౌజ్ పెన్షన్ అందకపోవడంతో లబ్ధిదారురాలు గాలి ఎర్రమ్మ ఆందోళన చెందుతున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన కొయ్యల కృష్ణమూర్తి అనే మత్స్యకారుడికి మత్స్యకార కోట కింద పింఛన్ ఐడి నెంబర్ 101964901 అందుతుంది. పింఛన్ దారుడు అక్టోబర్ 9, 2024 సంవత్సరంలో మృతి చెందడంతో అతని భార్య కొయ్యల శాంతమ్మ స్పౌజ్ పింఛన్కు కు దరఖాస్తు చేశారు. అక్టోబర్ 28 ఏప్రిల్ 28 2025లో ఎంపీడీవో ఆమోదం పొందిన పింఛన్ రాకపోవడంతో సెప్టెంబర్ 15, 2025 సంవత్సరంలో జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటివరకు స్పౌజ్ పింఛన్లు అర్హులైన లబ్ధిదారులకు అందలేదు. మిగిలిన స్పౌజ్ లబ్ధిదారులకు పింఛన్ ఇచ్చి, మా ఇద్దరికీ రాజకీయ కక్షతో అధికార పార్టీ నాయకులు ఇవ్వకుండా జాప్యం చేయడం ఎంతవరకు సమంజసమని అంటున్నారు. దీనిపై న్యాయపోరాటం చేస్తామని అన్నారు.



# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- జూనియర్ సివిల్ జడ్జ్ యు.మాధురి**



**పలాస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఈనెల 13వ తేదిన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలి అని మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జ్ యు. మాధురి కోరారు. ఈ లోక్ అదాలత్ లో రాజి పడదగ్గ సివిల్ మరియు క్రిమినల్ కేసులు రాజి చేసుకోవచ్చునని జడ్జ్ మాధురి తెలిపారు. గురువారం కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు, పోలీసులు మరియు ఎక్సైజ్ అధికారులతో ప్రత్యక్ష సమావేశం నిర్వహించి కేసులు రాజీకి ప్రయత్నం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షుడు బి.కె. ఆర్ పట్నాయక్,జాయింట్ సెక్రటరీ జిఎంఎస్ అనిల్ రాజు, న్యాయవాదులు ప్రభాకర్, పిఎల్ నారాయణ,తాండ్ర మురళి, మోహన్ రావు, తేజా, లోకేశ్వర రావు, చిట్టి బాబు, వెంకటరావు, హనుమంతు సుధారాణి, హనుమంతు దివ్య, వజ్రపు కొత్తూరు ఎస్ఐ నిహార్, ఎక్సైజెస్ ఎస్ఐ సైదా బీ. ఏఎస్ఐ గోవిందరాజు, కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు, అధికారులకు పాలనా సౌలభ్యం మరింత సులభతరం కానుంది

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**- డివిజనల్ అభివృద్ధి కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి**



**టెక్కలి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండల పరిధిలో డిడిఓ కార్యాలయాన్ని వ్యవసాయ శాఖ మంత్రి కింజప్పు అచ్చం నాయుడు ప్రారంభించారు. ముందుగా వెంకటేశ్వర స్వామిని దర్శించి ప్రత్యేక పూజ నిర్వహించిన మంత్రి, పట్టు మా దేవి కోనేరు గట్టును పరిశీలించారు. ఈ గట్టుపై అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం డిడిఓ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లైవ్‌లో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా 74 కేంద్రాలు ప్రారంభించామని, ప్రతి పల్లికి దోహదపడుతుందని తెలిపారు. వ్యవసాయ మంత్రి కూడా లైవ్‌లో జిల్లా స్థాయిలో ప్రతి కేంద్రం మారుతుందని, పల్లెలకు సహాయాలు అందుతాయని అన్నారు. కార్యక్రమంలో టెక్కలి ఆర్డీవో కృష్ణమూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ బగాది శేషగిరిరావు, తెలుగు దేశం నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారులు నిబంధనలు పాటించాలి

**: కమిషనరు పృథ్వీరాజ్ కుమార్**



**శ్రీకాకుళం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** స్వచ్ఛత, ప్రజారోగ్య భద్రత, ట్రాఫిక్ క్రమభద్దీకరణ అంశాలలో వీధి వ్యాపారులు తప్పనిసరి నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ కలెక్టర్, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనరు డి. పృథ్వీరాజ్ కుమార్ ఆదేశించారు. ఈమేరకు గురువారం మెప్మా ఆధ్వర్యంలో, నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో వీధి వ్యాపారులతో సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ముఖ్యంగా ఆహార ఉత్పత్తులు విక్రయించే వీధి వ్యాపారులు తమ కార్యకలాపాల విషయంలో ఆహార నియంత్రణ సంస్థ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. ఇటీవల కలుషిత వాతావరణంతో డయేరియా ప్రభలిన సంఘటనలు ఈ నగరపాలక సంస్థ పరిధిలో తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ట్రాఫిక్ క్రమ బద్ధీకరణలో ఎటువంటి అవాంతరం లేకుండా భాధ్యతగా ఉండాలన్నారు. ఇకపై నిరంతరం ఆకస్మిక తనిఖీలు చేపడతామని, నిభందనలు మీరిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య అధికారి పి.సుధాకర్, మెప్మా పి.డి ఎస్.వెంకటరావు, మునిసిపల్, మెప్మా సిబ్బంది కె.ప్రభాకర్, బి.రామారావు, వై.శారదావాణి తదితరులు పాల్గొన్నారు.

# "విశాఖ బీచ్ లో ఘంటసాల జయంతి ఉత్సవాలు "



**విశాఖ కల్చరల్, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం, బీచ్ రోడ్ లో కురుసుర సబ్ మెరైన్ ఎదురుగా నున్న ఘంటసాల గారి విగ్రహం వద్దకు ఘంటసాల ఆరాధకుల సభ్యులు, అభిమానులు వచ్చి 103 జయంతి సందర్భంగా నివాళులు తెలియజేసారు."ఘంటసాల కళాకారుల సమూహం " తరపున చీఫ్ అడ్మిన్ అయినటువంటి డాక్టర్ సైయద్ రహంతుల్లా, అడ్మిన్ సామినేని శివప్రసాద్ (ఛీఫ్ మేనేజర్, యస్.బి.ఐ రిటైర్డ్ ) నందగోపాల్ (ఆంధ్ర యూనివర్సిటీ, సూపరిండెంటెంట్, రిటైర్డ్ ), వెంకటేశ్వర దాస్ (డి.మేనేజర్, యస్.బి.ఐ రిటైర్డ్ ) ఇంకా అభిమానులు వచ్చి తమ నివాళులు తెలియజేసారు.డాక్టర్ రహంతుల్లా పూలదండ వేయగా, ఇతరులు పూజ కార్యక్రమాలు చేసి, చిన్న చిన్న పాటలు పాడి నివాళులు అర్పించారు.చీఫ్ అడ్మిన్ రహంతుల్లా గారు వారి సందేశం లో ఘంటసాల గారి గొప్పతనాన్ని, వారి ఉదార స్వాభావన్ని కొనియాడుతూ చక్కని సందేశాన్ని తెలియజేసారు.ముగింపుగా అందరికీ చిరు ప్రసాదాన్ని పంచిపెట్టి, కార్యక్రమాన్ని ముగింపు పలికారు.

# మహిళా భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యం..

- విశాఖ మహిళకు 'సేఫెస్ట్ సిటీ
- మహిళా పోలీసులతో కలిసి హోంమంత్రి ర్యాలీ
- మహిళల రక్షణే మా ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నాము

**-రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత**

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



మహిళా భద్రతే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని, విశాఖ 'సేఫెస్ట్ సిటీ'గా నిలవడం నిజంగా గర్వకారణమని, రాష్ట్ర ప్రగతికి జిడిపి ఒక్కటే కొలమానం కాదని, ఆ రాష్ట్రంలో మహిళలు ఎంత భద్రంగా ఉన్నారు, వారిపై క్రైమ్ రేట్ ఎంత తగ్గింది అనేదే నిజమైన ప్రగతికి అసలు కొలమానమనిరాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.భారతదేశంలో మహిళలకు అత్యంత సురక్షితమైన నగరంగా విశాఖపట్నం గుర్తింపు పొందిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖా మంత్రి వంగలపూడి అనిత, విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చి, నగర పోలీసు ఉన్నతాధికారులు, మహిళా కానిస్టేబుళ్లు, మహిళా పోలీసులతో కలిసి గురువారం ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఏ.యూ. కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో హోమ్ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ..ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రి నారా లోకేష్ మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు. హోం మంత్రిగా తాను బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి మహిళల రక్షణే మా ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు. అందమైన విశాఖపట్నం పర్యాటకంగా, పారిశ్రామికంగా, ఐటీ రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఇటువంటి వేగంగా పెరుగుతున్న నగరానికి "నారీ రిపోర్ట్" విశాఖపట్నాన్ని భారతదేశంలో మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా ప్రకటించడం మనందరికీ, ముఖ్యంగా పోలీస్ శాఖకు ఒక పెద్ద గౌరవమని అన్నారు. ఈ విషయాన్ని పెట్టుబడిదారుల సమ్మిట్‌లో కూడా ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగిందన్నారు, విశాఖ పోలీసులు కమిట్‌మెంట్, డిసిప్లిన్, మానవతా దృక్పథంతో పనిచేస్తున్నారని, దీనికి నిదర్శనమే శక్తి టీమ్స్, శక్తి యాప్ పనితీరని, మహిళలు ఎప్పుడు ఆపదలో ఉన్నా శక్తి యాప్ ద్వారా లోకేషన్ షేర్ చేస్తే, అర్బన్ ఏరియాలో 15 నిమిషాల్లో, రూరల్ ఏరియాలో 10 నిమిషాల్లో పోలీసులు అక్కడకు చేరుకుని వారిని రక్షిస్తున్నారని చెప్పారు. ఇటీవల ఆత్మహత్యకు ప్రయత్నించిన ఒక యువతిని శక్తి టీమ్ కాపాడి కౌన్సిలింగ్ ఇవ్వడం వల్ల, ఆ అమ్మాయి ఈరోజు డిఎస్సీ ఉద్యోగం సాధించి తన కుటుంబానికి అండగా నిలబడిందని తెలిపారు. ఇది పోలీస్ వ్యవస్థ ఎంత సున్నితంగా, ఎంత బాధ్యతగా పనిచేస్తుందో చూపించే ఉదాహరణగా చెప్పారు. నేరస్థుల్లో భయం కలిగేలాగా పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నామని అన్నారు. గత మూడు నెలల్లోనే అనేక కేసుల్లో నిందితులకు 25 ఏళ్ల వరకు శిక్షలు పడేలా చేశామని,తప్పు చేస్తే వెంటనే జైలుకెళ్తారనే భయం సిస్టమ్‌లో స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇది మహిళలు, చిన్నారుల భద్రతను మరింత బలపరిచే దిశగా ప్రభుత్వం తీసుకున్న కీలక చర్యల ఫలితమని చెప్పారు.గంజాయి, డ్రగ్స్ రహిత సమాజం కోసం కూటమి ప్రభుత్వం ఎంతో కఠినంగా వ్యవహరిస్తోందని, కానీ పిల్లల్లో నైతిక విలువలు పెంపొందించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు.. "అమ్మకు చెప్పలేని పని ఏదీ చేయకూడదు" అనే విషయాన్ని పిల్లలకు చిన్న వయసులోనే నేర్పించాలన్నారు.. మన పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కంటే, ఒక మంచి సమాజాన్ని ఇవ్వడం మన పెద్దల లక్ష్యం కావాలన్నారు. అది మన అందరి బాధ్యత.విశాఖ ప్రైడ్‌ను జాతీయ స్థాయిలో నిలబెట్టిన పోలీస్ సిబ్బందికి, వారితో కలిసి పనిచేస్తున్న లాయర్లకు, సహకరిస్తున్న ప్రజలకు నా హృదయపూర్వక ధన్యవాదాలు అని తెలిపారు. సీపీ మాట్లాడుతూ "సిటీ ఆఫ్ డెస్టినీ" మన విశాఖపట్నం గత ఏడాదిన్నర కాలంగా అభివృద్ధి దిశగా చాలా వేగంగా ముందుకు వెళ్తోందన్నారు. పారిశ్రామికవేత్తలు మన నగరంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నారన్నారు, పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ఒక నగర అభివృద్ధికి ఎంత అవసరం పెట్టుబడులు, టూరిజం అయితే, అదే స్థాయిలో శాంతిభద్రతలు కూడా అవసరమని చెప్పారు. అందులో ముఖ్యంగా మహిళల భద్రత అత్యంత కీలకమని, ఎందుకంటే మహిళలు క్షేమంగా ఉంటేనే మనందరం క్షేమంగా ఉంటామన్నారు. హోం మంత్రి, ముఖ్యమంత్రి , డిప్యూటీ సీఎం, డిజిపి ఆదేశాల మేరకు వైజాగ్ సిటీ పోలీసులు 24/7 పనిచేసిన కృషి ఫలితంగా "నారీ రిపోర్ట్ 2025"లో విశాఖపట్నం దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా గుర్తింపు పొందిందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఢిల్లీలోని నేషనల్ కమిషన్ ఫర్ ఉమెన్ చైర్‌పర్సన్ అధికారికంగా ప్రకటించారని వెల్లడించారు. ఈ గుర్తింపు మన నగర పోలీసుల కృషికి, రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతకు ప్రతిఫలం అన్నారు.ప్రస్తుతం నగరంలో మహిళల భద్రత కోసం శక్తి టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నాయన్నారు. శక్తి యాప్ ద్వారా పోలీసులు వెంటనే స్పందించే వ్యవస్థ అందుబాటులో ఉందని, ముఖ్యంగా డ్రోన్ల వినియోగం క్రైమ్ జోన్ ఏరియాలు, మారుమూల ప్రాంతాల్లో మహిళలకు భద్రతను బలోపేతం చేస్తుందని. నేటి పరిస్థితుల్లో ఆన్లైన్ నేరాలు పెద్ద సమస్యగా మారాయని, భౌతిక దాడులు కనిపిస్తాయని, కానీ ఆన్లైన్ వేధింపులు కనిపించవని చెప్పారు.. అనేక యువతులు ఆన్లైన్ క్లాసులు లేదా సోషల్ మీడియా ద్వారా బ్లాక్‌మెయిలింగ్, వేధింపులకు గురవుతున్నారని తెలిపారు. కొందరు తీవ్ర ఆందోళనతో ఆత్మహత్యలను కూడా ఆలోచించే స్థితికి వెళ్తున్నారని చెప్పారు. దీనిపై అవగాహన కల్పించడానికి మేము పాఠశాలలు, కళాశాలలు , కార్పొరేట్ ఆఫీసుల్లో "నవసమాజ నిర్మాణం" అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అన్నారు. మీకు ఏదైనా సమస్య ఉంటే మీరు వెంటనే దగ్గర్లోని ఏ పోలీస్ స్టేషన్‌కైనా రావచ్చు లేదా నేరుగా నా మొబైల్ నంబర్ 7995095799 కు కాల్ చేయవచ్చని, మీ వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయన్నారు. మీకు ఎటువంటి ఇబ్బంది లేకుండా న్యాయం చేస్తామన్నారు. కానీ ముఖ్యంగా, మీరు ధైర్యంగా ముందుకు రావాలి అని తెలిపారు.ఆంధ్ర యూనివర్సిటీ వి.సి ప్రొఫెసర్ జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ విమెన్ సేఫ్టీ సెక్యూరిటీ విమెన్ వెల్ఫేర్ కోసం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని,.ప్రస్తుతం ఆంధ్ర యూనివర్సిటీలో మూడు కాలేజీలకి ప్రిన్సిపల్స్ గా విమెన్ ఉండడం జరిగిందన్నారు. కాంపెన్సేటర్ అపాయింట్మెంట్స్ లో ఒక విమెన్ సెక్యూరిటీ గార్డ్ ని ప్రప్రథమంగా అపాయింట్ చేయడం జరిగిందని, గ్రీవెన్స్ సెల్, ఇంటర్నల్ కంప్లైంట్స్ కమిటీ కట్టుదిట్టంగా పనిచేస్తున్నాయన్నారు. నగర పోలీస్ శాఖ విశాఖపట్నంలో ఎంత కృషి చేస్తున్నారు అన్నది నేను స్వయంగా చూశానని, సొసైటీని ఎడ్యుకేట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డి.సి.పి-1(ఎల్ అండ్ ఓ) వి.ఎన్. మణికంఠ చందోలు, డి.సి.పి-2(ఎల్అండ్ ఓ) డి.మేరీ ప్రశాంతి, డి.సి.పి(క్రైమ్స్) లతా మాధురి, నగర ఏ.డి.సి.పి లు, ఏ.సి.పి లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# అమరవీరులకు నివాళులు




**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నావికాదళ దినోత్సవం సందర్భంగా బీచ్ రోడ్లోని విక్టరీ ఎట్ సీ వద్ద నేవీ, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరేంధిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత భాగ్చి లతో కలసి అమరవీరులకు నివాళులర్పించిన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ .

## జోన్-2 ఇన్‌ఛార్జ్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించిన ఒమ్మి.అయ్యప్ప నాయుడు




**మధురవాడ, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** మధురవాడ జీవీఎంసీ జోన్-2 ఇన్‌చార్జ్ జోనల్ కమిషనర్‌గా ఒమ్మి అయ్యప్ప నాయుడు గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ?ప్రస్తుతం ఈయన భీమిలి జోన్ 1 కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. గతంలో అనకాపల్లి, రామచంద్రపురం లో విధులు నిర్వహించి ఇటీవల జోన్1 భీమిలి బదిలీ పై వచ్చారు. జోన్2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి నవంబర్ 30 న రిటైర్ అవ్వగా జోన్2 లో కమీషనర్ ను నియమించాల్సి ఉంది. దీంతో ఆయన్ను జీవీఎంసీ ఉన్నతాధికారులు జోన్-2 ఇన్‌ఛార్జ్ కమీషనర్ గా నియమించారు. గురువారం ఆయన ఇంచార్జ్ కమీషనర్ గా భాధ్యతలు స్వీకరించి జోన్2 అధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో అన్ని శాఖాల అధికారులకు పలు సూచనలు చేసారు.

# పరిశుభ్రత, అవగాహన



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం-మహబూబ్‌నగర్ ఎక్స్‌ప్రెస్‌లో లినెన్ సరఫరా, పరిశుభ్రత, ఆన్‌బోర్డ్ హౌస్‌కీపింగ్ సిబ్బంది ప్రవర్తన,ఒ బి ఎచ్ ఎస్ సిబ్బంది కౌన్సెలింగ్‌పై ఎ డి ఆర్ ఏం ఆపరేషన్స్ కె రామా రావు తనిఖీ చేశారు. క్లీనింగ్ సిబ్బందితో సంభాషించారు, వారికి సలహాలు ఇచ్చారు. ప్రయాణికులతో మర్యాదగా మాట్లాడాలని, పరిశుభ్రతను పూర్తిగా నిర్ధారించుకోవాలని, లినెన్ సరఫరా మరియు పరిశుభ్రతకు సంబంధించిన ప్రయాణీకుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని సూచించారు.తనిఖీ తరువాత, విశాఖపట్నం రైల్వే స్టేషన్‌లో ఒ బి ఎచ్ ఎస్ సిబ్బంది, పర్యవేక్షకులు ఆరోగ్య ఇన్‌స్పెక్టర్‌ల కోసం కౌన్సెలింగ్ సెషన్ నిర్వహించబడింది. ప్రయాణికుల పట్ల సరైన ప్రవర్తన మరియు సేవా ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యూహాలపై ఈ సెషన్ దృష్టి సారించింది.

## బాబా ఆలయంలో ఘనంగా అంబలం పూజ



**ఆరిలోవ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 12వ వార్డు పరిధిలో గల శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో ఘనంగా అంబలం పూజ ను నిర్వహించారు. ఈ పూజకు అయ్యప్ప స్వామి లు పాల్గొని భక్తిశ్రద్ధలతో వేదమంత్రాలు మధ్య , అయ్యప్ప పాటలతో ఘనంగా పూజలు చేశారు . ఈ సందర్భంగా పలువురు గురు స్వాములు ను సత్కరించారు. అనంతరం స్వామివారి ప్రసాదాన్ని పరదేశి ఆనంద్ స్వామి చేతుల మీదుగా అయ్యప్పలకు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# ఏపీఐఐసీ కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో సమావేశం

- అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు త్వరగాపూర్తి చేయాలి అని ఆదేశాలు

: ఎమ్మెల్యే ఎమ్మెల్యే సుందర్పు విజయకుమార్



**అచ్చుతాపురం, డీసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా యలమంచిలి నియోజకవర్గం, అచ్యుతాపురంలో గల ఏపీఐఐసీ కార్యాలయంలో అనకాపల్లి-అచ్యుతాపురం రోడ్డు నిర్మాణంపై ఆర్ అండ్ బి సమీక్ష నిర్వహించిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ ని పెంచి త్వరితగతిన నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు.అదే విధంగా ఇంజనీరింగ్ విభాగ అధికారులతో రొడ్డుకు సంబంధించిన కల్వర్టు పనులపై ఆరా తీశారు. తదుపరి సమావేశానికి డిజిటల్ గా రోడ్డు నిర్మాణ పనులను,మొత్తం రోడ్డు ఏ విధంగా ఉండబోతోందనేది చూపించే విధంగా టెక్నాలజీని ఉపయోగించి తయారుచేయాలని సూచించారు.రోడ్డు నిర్మాణం పూర్తయ్యే వరకూ ప్రతీ రోజూ అధికారులు చేయాలనుకున్న పనులకు సంభందించిన పనులపై ముందు రోజే నివేదిక తయారు చేసుకోవాలని సూచించారు. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, ప్రతీ సర్కిల్ పరిధిలో కూడా నేర నియంత్రణ, ప్రమాదాల నివారణలపై ప్రణాళికలు రూపొందించుకోవాలని తెలిపారు.ప్రస్తుతం అచ్యుతాపురంలో అండర్ గ్రౌండ్ ఎలాక్ట్రికల్ లైన్ పనులు ఎంతవరకు పూర్తయ్యాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. డి ఆర్ ఎ విషయంలో ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరిపి, ఎంత వీలుంటే అంత వేగంగా వాటిని పూర్తి చేసి, భూములిచ్చిన వారికి అందజేయలన్నారు. అలాగే ప్రజలకు అవసరమైన రెవెన్యూ సంబంధిత పనులు త్వరితగతిన పూర్తి చేసి, ప్రభుత్వంపై నమ్మకం కలిగేలా కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో నాలుగు మండలాల ఎమ్మార్వోలు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడిఓ) కార్యాలయం ప్రారంభించిన స్పీకర్

- ప్రతి ప్రతి పంచాయతీలో ఒకరోజు క్లీన్ అండ్ గ్రీన్ అమలు చేయాలి
- అధికారులు పర్సంటేజీలు మానుకుంటే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది

**నర్సీపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** పరిపాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణకు పెద్దపీట వేస్తోందని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. గురువారం నర్సీపట్నంలో పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన 'డివిజనల్ అభివృద్ధి అధికారి' (డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ డి డి ఓ) కార్యాలయాన్ని స్పీకర్ అయ్యన్నపాత్రుడు రిబ్బన్ కట్ చేసి, శిలాఫలకాన్ని ఆవిష్కరించి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ అధికారులు నిబద్ధతతో నిజాయితీగా పని చయాలని అన్నారు. ప్రతి గ్రామంలో వారానికి ఒక్కరోజు అందరూ వర్కర్లుచే మూకుమ్మడిగా క్లీన్ అండ్ గ్రీన్ స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్తుకు వచ్చే నిధులు ఎక్కడ ఖర్చు పెడుతున్నారు ఎంత ఖర్చు పెడుతున్నారు అని అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని హెచ్చరించారు. ప్రతి పనికి అధికారులు పర్సంటేజీలు తీసుకోవడం వలన రాష్ట్రం అభివృద్ధి కుంటుపడుతుందని నిజాయితీగా పని చేసి పర్సంటేజ్ మానేస్తే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.






రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 77 డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కార్యాలయాలను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖా మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నర్సీపట్నం కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారితో మాట్లాడారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు రాష్ట్ర అభివృద్ధికి పలు సూచనలు చేశారు. గతంలో పంచాయతీలకు సంబంధించిన చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి కూడా జిల్లా కేంద్రాలకు, జెడ్పీ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇప్పుడు డివిజన్ స్థాయిలోనే కార్యాలయాలు ఏర్పాటు చేయడం వల్ల ప్రజలకు, సర్పంచులకు ఎంతో సమయం ఆదా అవుతుందని అన్నారు. ఈ మంచి నిర్ణయం తీసుకున్నందుకు డిప్యూటీ సీఎం గారికి స్పీకర్ ధన్యవాదాలు తెలిపారు. అలాగే పంచాయతీరాజ్ వ్యవస్థలో సమితులు ఉన్నప్పుడు జరిగిన ప్రమోషన్ల తర్వాత, మళ్లీ ఇప్పుడు పవన్ కళ్యాణ్ గారి చొరవతో అధికారులకు ప్రమోషన్లు రావడం శుభపరిణామం అని, దీనిపై అధికారులంతా సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ వేదికగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు డిప్యూటీ సీఎం దృష్టికి రెండు ప్రధాన అంశాలను తీసుకువచ్చారు. డివిజనల్ కార్యాలయాలకు ఒకే నమూనాతో శాశ్వత భవనాలను నిర్మించాలని కోరారు. ఉపాధి హామీ పథకం (.ఎన్ ఆర్ ఈజీఎస్ ) నిధుల ద్వారా పంట కాలువలకు సిమెంట్ లైనింగ్ చేసే అవకాశం కల్పిస్తే, నీటి వృధాను అరికట్టి చివరి ఆయకట్టు వరకు నీరందించవచ్చని, దీనిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. దీనికి డిప్యూటీ సీఎం సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జనసేన పార్టీ ఇంచార్జ్ సూర్యచంద్ర, జిల్లా పరిషత్ సీఈవో పి. నారాయణమూర్తి, ఆర్డీఓ వి.వి. రమణ, డీఎస్పీ శ్రీనివాస్ రావు, జెడ్పిటిసి రమణమ్మ, మార్కెట్ కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నర్సీపట్నం డి డి ఓ నాగలక్ష్మి . కమిషనర్ సురేంద్ర. డి ఎల్ పి ఓ మూర్తి పిఎసిఎస్ ఛైర్మన్ బోలెం రాంప్రసాద్ ఇతర అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# అచ్చుతాపురం, మోసయ్యపేట స్మశాన వాటికలో నుంచి రోడ్డు నిర్మాణం

- ఆపచేయాలి అంటూ ఎం ఆర్ ఓ కు ఫిర్యాదు



అచ్చుతాపురం డీసంబర్ 4 మేజర్ న్యూస్: మండలంలో మోసయ్యపేట, అచ్యుతాపురం గ్రామంలో ఉన్న సర్వే నెంబర్ (72 )లో గల రుద్రభూమి ప్రహరీ గోడని తొలగించి ట్రాఫిక్ కోసం డైవర్షన్ రోడ్ వేయుట కొరకు గ్రామస్తులకు కానీ గ్రామ సర్పంచ్ కి కానీ ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పనులు చేపడుతున్నారు కావున తక్షణమే పనులు నిలుపు చేయాలి అని అచ్చుతాపురం ఎం ఆర్ ఓ కె వరహాలు రావుకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ స్కూల్ కమిటీ ఛైర్మన్ దులి వెంకు నాయుడు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యను, వైద్యాన్ని వ్యాపారం చేయొద్దు

- వైసిపి నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు




**పాయకరావుపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** వైసీపీ మాజీ ఎమ్మెల్యే,పాయకరావుపేట నియోజకవర్గ ఇంచార్జ్ కంబాల జోగులు ఆధ్వర్యంలో పాయకరావుపేట వై.యస్.ఆర్ విగ్రహం వద్ద గురువారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ విద్యను, వైద్యాన్ని వ్యాపారం చేయొద్దని, సామాన్య ప్రజలకు ఉచిత వైద్యాన్ని దూరం చేయొద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు, ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావు, జడ్పీటీసీ లంక సూర్యనారాయణ, వైసీపీ మండల అధ్యక్షులుగెడ్డమూరి శ్రీనివాస్ రావు,సీనియర్ నాయకులు దనిశెట్టి బాబురావు, వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి సుందర లత, టౌన్ ప్రెసిడెంట్ ధనిశెట్టి మహేష్, సఖిలేటి రాము, వైసీపీ మండల ఉప అధ్యక్షులు యజ్జల సత్యనారాయణ, దోమాడ సుందరరావు,కేశనకుర్తి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# రాత్రికి రాత్రే దౌర్జన్యంగా షెడ్లు కూల్చిన సంఘటన భోగాపురంలో చోటుచేసుకుంది





**అచ్చుతాపురం, డీసంబర్ 4, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం, భోగాపురం గ్రామానికి చెందిన పైల వెంకటస్వామి బాబు అనే ఆసామి పోలీస్ స్టేషన్కు వచ్చి తేదీ 4/12/2025 తెల్లవారుజాము 2.30 గంటల సమయంలో తాను నివాసం ఉంటున్న సర్వేనెంబర్ 40/2లోకి కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా, అక్రమంగా ప్రవేశించి జెసిబి లతో, తాను నివాసం ఉంటున్న పాక, పశువుల షెడ్లు, గోడలతో ఉన్న గది, వాటర్ ట్యాంక్, ధ్వంసం చేసినట్లు ఇచ్చిన రిపోర్టుపై అచ్యుతాపురం పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 249/ 25 గాఎఫ్ఐఆర్ చంద్రశేఖర రావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నాము అని సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర రావు ఓ ప్రకటన ద్వారా తెలిపారు.




## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




**సీతానగరం డిసెంబర్4 (మేజర్ న్యూస్) :** సీతానగరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద జిల్లా అందత్వ నివారణ సంస్థ పార్వతిపురం మన్యం వారి సౌజన్య తో,శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది, ఈ శిబిరం లో శంకర్ ఫౌండేషన్ డాక్టర్ జాక్సన్ కంటి తనిఖీలు చేయగా 69 మంది కంటి రోగులను పరీక్షలు నిర్వహించి 36 మందికి కంటి ఆపరేషన్ ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి తరలించారు. ఈ శిబిరంలో డాక్టర్ ఉషారాణి డాక్టర్ పావని . వైద్య సిబ్బంది శంకర్ ఫౌండేషన్ క్యాంపు జూనియర్ మేనేజర్ సిహెచ్ వెంకటరమణ పాల్గొన్నారు.

## నారా లోకేష్‌కు ఘన స్వాగతం



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇంచార్జి పడాల భూదేవి ఆధ్వర్యంలో పల్ల కొండలరావు ఘన స్వాగతం పలికారు.పాలకొండ యాలం జంక్షన్ వద్ద నారా లోకేష్ కు ఘన ఉమ్మడి పార్టీల నాయకులు కార్యకర్తలు స్వాగతం పలికారు. అనంతరం భామిని మండల కేంద్రముకు మంత్రి నారా లోకేష్ బయలు దేరి వెళ్లారు.

## డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ప్రారంభించిన పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ పట్టణం నందు నూతనంగా ఏర్పాటు చేసిన డివిజనల్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయక్రిష్ణ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయక్రిష్ణ మాట్లాడుతూ, ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువ చేయడానికి మరియు డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి ఈ నూతన కార్యాలయం కేంద్రంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అభివృద్ధి అధికారి గోపాలకృష్ణ తో పాటు జాడ శ్రీధర్, నిమ్మక పాండురంగ, వాకముడి అనిల్, వెన్నపు శ్రీనివాస రావు కూటమికి చెందిన వివిధ హోదాలలో ఉన్న ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసీపీ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి



**మక్కువ, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) :** రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే ధ్యేయంగా ఇప్పటి నుంచే ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అరకు పార్లమెంటు పరిధిలోని సాలూరు, పార్వతీపురం,కురుపాం, పాలకొండ నియోజకవర్గాల వైసీపీ పరిశీలకులు శరగడం చిన్నప్పలనాయుడు అన్నారు. మక్కువలో జడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనివాసరావు, మండల వైసీపీ అధ్యక్షులు మావు డి.రంగునాయుడు స్వగృహంలో వైసిపి అభివృద్ధిపై సమీక్ష సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో వైసీపి గెలుపు తధ్యమన్నారు.కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ పార్టీ ఆధ్వర్యంలో చేపడుతున్న కోటి సంతకాల సేకరణ విజయవంతం చేయాలని కోరారు. సాలూరు నియోజకవర్గంలో వైసీపి పరిస్థితిపై ఆరా తీశారు. అందరం కలిసి కట్టు గా సమన్వయంతో కలిసి కృషి చేస్తే రానున్న ఎన్నికలలో వైసీపీ రానున్న ఎన్నికలలోవిజయం ఖాయమన్నారు. వైసీపి బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై మావుడి సోదరుల అభిప్రాయాలును అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇటీవలే స్వర్గస్తురాలు అయిన మావుడి సోదరుల మాతృమూర్తి అరుణమ్మ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరిని అధిష్టానం గుర్తిస్తుంది

**- సముచిత స్థానాలు కల్పిస్తుంది - మరిపివలస పిఎసిఎస్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించిన ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర**





**సీతానగరం నవంబర్ 4 మేజర్ న్యూస్ :** పార్టీని నమ్ముకున్న ప్రతి నాయకుడిని, కార్యకర్తను అధిష్టానం గుర్తించి వారికి సమూచిత స్థానాలు కల్పించడం జరుగుతుందని పార్వతిపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర అన్నారు. గురువారం పార్వతీపురం నియోజకవర్గం సీతానగరం మండలం మరిపివలస పిఎసిఎస్ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చైర్మన్గా జక్కు ఫకీర్ నాయుడు డైరెక్టర్లుగా మర్రాపు యోగేశ్వరరావు, శనపతి రాజుపాత్రుడుతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతి సీనియర్ నాయకునికి వివిధ రకాల పదవులు అప్పగించడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని భుజాలపై వేసుకొని అహర్నిశలు పార్టీ కోసం పనిచేసిన సీనియర్ నాయకులకు అధిక ప్రాధాన్యత కల్పించి వారికి ఇటువంటి పదవులను ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలుగుదేశం పార్టీకి సీతానగరం మండలం పట్టుకొమ్మ అని, ఈ ప్రాంతా నాయకులంతా పార్టీకి ముద్దుబిడ్డలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపునకు నిరంత సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు రౌతు వేణుగోపాల్ నాయుడు గొట్టాపూ వెంకట నాయుడు. బొంగు చిట్టి నాయుడు. పెంట సత్యం నాయుడు. పైల నాగభూషణ్. తేలు శేఖర్. బుడ్డితీ శ్రీధర్. ఇజ్జాడ రాంబాబు. టి.వెంకటప్ప నాయుడు. టి.రామారావుతో పాటు పలువురు పార్టీ నాయకులు. కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రహదారి సమస్యను ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకువెళ్లిన సత్తిబాబు

**- సమస్య పరిష్కరించేందుకు చర్యలు...ప్రభుత్వ విప్ జగదీశ్వరి**

**- రబీలో సాగునీరు విడుదలకై ఎమ్మెల్యే జగదీశ్వరి దృష్టికి తీసుకువెళ్లిన సత్తిబాబు**



**గరుగుబిల్లి, డిసెంబర్ 4,మేజర్ న్యూస్ :** పార్వతీపురం-శ్రీకాకుళం ప్రధాన రహదారి జంక్షన్ నుంచి మండల పరిధిలోని చిలకాం గ్రామంకు వెళ్లే రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులు గురైందని ఈమేరకు రహదారి సమస్యను పరిష్కరించేం దుకు చర్యలు చేపట్టాలని కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరికి అరకు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు నాగూరు ఎంపిటిసి సభ్య లు ద్వారపురెడ్డి సత్యనారాయణ (సత్తిబాబు) గురువారం తెలియ జేశారు.పార్వతిపురం-శ్రీకాకుళం ప్రధాని రహదారి జంక్షన్ నుంచి పాత చిలకాం గ్రామం వరకు దాదాపు రెండు కిలో మీటర్ల మేర రహదారి పూర్తిస్థాయిలో మరమ్మతులకు గురవడంతో రహదారి మీదుగా ప్రయాణించే వాహన చోదకులతో పాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి ఎంపీటీసీ సభ్యులు ద్వారపురెడ్డి సత్తిబాబు తీసుకు వెళ్లారు.

అదేవిధంగా రానున్న రబీ సీజన్ కు సంబంధించి తోటపల్లి కుడి,ఎడమ కాలువల ద్వారా రైతు లు పంటలు పండించుకునేందుకు సాగునీరు విడుదలకై తగు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి దృష్టికి అరుకు పార్లమెం టు తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ద్వారపురెడ్డి సత్యనారా యణ (సత్తిబాబు) తెలియజేశారు. చిలకాం రహదారి సమస్యను పరిష్కరించేందుకు తగు చర్యలు చేపట్టనున్నామని ఈసందర్భంగా శాసనసభ్యులు జగదీశ్వరి ఎంపిటిసి సభ్యులు సత్తిబాబుకు తెలియజేశారు.రబీ సీజన్ కు సంబంధించి సాగునీరు విడుదలకై ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడటం జరుగు తుందని పేర్కొన్నారు.

## గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు తీసుకోవాలి



**సీతంపేట డిసెంబర్ 4మేజర్ న్యూస్ :** సీతంపేట మన్యం ప్రాంతంలో ప్రభుత్వం పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, మారుమూల గిరిజన ప్రాంతాలకు రహదారులు,త్రాగునీరు,విద్య, వైద్యం, ఉపాధి సౌకర్యాలు పూర్తిస్థాయిలో కల్పించాలని పార్వతీపురం మన్యం జిల్లా సిపిఐ కార్యదర్శి కూరంగి.మన్మధరావు కోరారు. ఏజెన్సీలో గత 15 సంవత్సరాలుగా ఏనుగులు సమస్య వలన రైతులు పంటలను ధ్వంసం చేస్తూ ఆర్థికంగా నష్ట పరుస్తున్నాయని, వాటిని తరలించే ప్రయత్నం చేయాలని తెలిపారు, సీతంపేట మండలంలో ఉన్న రైతు భరోసా కేంద్రాల్లో పూర్తి స్తాయి సిబ్బంది నియమించి, రైతులకు సంబంధించినటువంటి విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, మరియు రైతు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అండగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా గిరిజన ప్రాంతాలలో గతంలో ఎప్పుడో నిర్మించిన చెరువులు చెక్ డాములు మరమ్మత్తులు చేపట్టి నీటి వనరులను రైతులకు పంట పొలాలకు ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు, గిరిజన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన కొండపోడు పట్టాలు ఆన్లైన్లో 1 బి, అడంగల్ భూమి విస్తరణకు తగ్గట్టుగా వచ్చే విధంగా రెవెన్యూ ఐటీడీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాల లో ఏ ఎన్ ఎం లను నియమించాలని, భామిని మండలం లివిరి గ్రామంలో దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని మన్మథ రావు కోరారు. ఈయనతో పాటు కె జగదీష్ పాల్గొన్నారు.

## నేడు బాడంగిలో ఎమ్మెల్యే బేబీ నాయన గ్రీవెన్స్ నిర్వహణ



**బాడంగి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కె.కె. రంగారావు (బేబీ నాయన) నేడు శుక్రవారం (05-12-2025) బాడంగి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకోనున్నారు. ఉదయం గం. 9.30 నుంచి 11.30 వరకు బాడంగి ఎంపీడీవో కార్యాలయంలో ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తూ గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు టిడిపి మండల అధ్యక్షులు తెంటు రవిబాబు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ రవిబాబు "ప్రజల సమస్యలు తెలుసుకుని న్యాయపరమైన సమస్యలు సత్వరమే పరిష్కారానికి చర్యలు తీసుకోవడానికి ఎమ్మెల్యే బాడంగి వస్తున్నారు" అని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన వెల్లడించారు. గ్రీవెన్స్ అనంతరం ఎమ్మెల్యే బాడంగి ప్రభుత్వ పాఠశాలలో జరుగనున్న మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో పాల్గొని విద్యార్థుల విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో చర్చించనున్నారని రవిబాబు తెలిపారు.

## నేడు అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ డే వేడుకలు



**తెర్లాం, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** నేడు వివిధ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ ఉన్నత పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాథ రావు ఒక ప్రకటన లో తెలిపారు .ఆనాటి వేడుకలలో స్కూల్ కాంప్లెక్స్ కమిటీ చైర్మన్ లు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్న 12 .30 గంటల వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించుకునేలా ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు.

## 8న అధ్యాపక పోస్టులకు వాక్-ఇన్ ఇంటర్వ్యూ




**నెల్లిమర్ల, డిసెంబరు 4, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మ్యాథమెటిక్స్, బోటనీ గెస్ట్ అధ్యాపకుల పోస్టులు భర్తీకి 8న వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కందుల రేఖ చెప్పారు. గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఏడాది మ్యాథమెటిక్స్, బోటనీ మేజర్స్ ప్రారంభించినట్లు చెప్పారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 8న మధ్యాహ్నం 2 గంటలకు వాక్- ఇన్ ఇంటర్వ్యూ కోసం నెల్లిమర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాలల(పాత డ్వామా కార్యాలయం)నకు హాజరు కావాలని కోరారు. అభ్యర్థులు సంబంధిత ధృవ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

## నేడు అన్ని పాఠశాలలో మెగా పేరెంట్స్ డే 3.0 వేడుకలు




**లక్క వరపు కోట, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) :** నేడు వివిధ ప్రైమరీ అప్పర్ ప్రైమరీ ఉన్నత పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించాలని మండల విద్యాశాఖ అధికారి 12 సి ఎచ్ కుర్మా రావు శ్రీనివాస్ లు. ఒక ప్రకటనలో తెలిపారు .ఆనాటి వేడుకలలో స్కూల్ కాంప్లెక్స్ కమిటీ చైర్మన్ లు ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్న 12 .30 గంటల వరకు అన్ని ప్రభుత్వ పాఠశాలలో జరగబోవు మెగా పేరెంట్స్ డే వేడుకలను అంగరంగ వైభవంగా జరిపించుకునేలా ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఆయన కోరారు. ఎల్ కోట మోడల్ స్కూల్‌లో జరిగే సమావేశంలో ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పాల్గొనున్నారని ప్రిన్సిపాల్ ప్రకాష్ తెలిపారు.

# పారిశుధ్ధ్య కార్మికుల ప్రవర్తనపై సర్పంచ్ ఆవేదన



**రామభద్రపురం డిసెంబర్ 4(మేజర్ న్యూస్) :** మండల కేంద్రము మేజర్ పంచాయతీ రామభద్రపురంలో పారిశుధ్ధ్య కార్మికులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,కనీసం పంచాయతీ ఈఓకు కూడా తెలియపర్చకుండా విధులకు గైర్హాజరు కావడం, పంచాయతీ పారిశుధ్ధ్య నిర్వహణపై నిర్లక్ష్య ధోరణితో ప్రవర్తిస్తూ దళిత సర్పంచ్ అయినందున నన్ను కూడా అవమాన పరిచే విధంగా మాట్లాడడం చాలా దారుణమని స్థానిక సర్పంచ్ రవ్వా ఈశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.బుధవారం ఉదయం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈఓ పి.సూర్యారావుతో కలిసి విలేఖర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2021లో మా పాలకవర్గం ఏర్పడిన తర్వాత అప్పటి వరకూ ఉన్న 4వేల రూపాయల వేతనాన్ని దపదపాలుగా పెంచుతూ ప్రస్తుతం 9,800రూపాయిలు వేతనం చెల్లిస్తున్నామని,వారిపై పనిభారం పడకుండా పారిశుధ్ధ్య కార్మికులను కూడా మరో ముగ్గురిని నియమించామని తెలిపారు.

ఇద్దరు రెగ్యులర్ కార్మికులు,15మంది కాంటాక్ట్ కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు.పారిశుధ్ధ్య నిర్వహణకు సంబంధించి తగిన వనరులు,సామాగ్రి ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి అందిస్తున్నామని తెలిపారు.వారు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ,ప్రజల దగ్గర కూడా చాలా నిర్లక్ష్య ధోరణితో వ్యవహరిస్తున్నప్పటికీ ప్రజల ఆరోగ్యం,పారిశుధ్ధ్య నిర్వహణ కోసం పాలకవర్గం వారిని కొనసాగిస్తుందని అన్నారు.ప్రతీ నెల రమారమీ ప్రతీ ఒక్కరూ నెలకి ఎనిమిది నుండి పది రోజుల పాటు ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతూ పూర్తి వేతనాలను డిమాండ్ చేస్తున్నారని తెలిపారు.పంచాయితీ పన్నులు సక్రమంగా వసూలు కాకపోయినా,జనరల్ ఫండ్స్ నుండి వారి వేతనాలను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని అన్నారు.ప్రభుత్వ నిబంధనలు మేరకు ప్రతీ నెలా 16వవతేదీ నుండి 25వ తేదీ లోపు సియఫ్‌యమ్ ఖాతాలో వేతనాలను చెల్లించాలని,మూడు నెలల బకాయిలకు గానూ రెండు నెలల వేతనాలను తక్షణమే చెల్లించి, మిగతా ఒకనెలది డిసెంబర్ 16తర్వాత రావాల్సిన మరో నెలది 16వ తేదీ నాటికి చెల్లిస్తామని ఈఓ,నేను తెలియపరచినప్పటికీ దళితుడునైన నన్ను దుర్భాషలాడుతూ వేతనాలను నిరాకరించి వెళ్ళిపోయారని తెలిపారు. ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరయ్యారని, నాలుగు నెలల వేతనాలను బకాయిలని ధర్నాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాంటాక్ట్ లేబర్ అయిన వీరు వెంటనే విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.ప్రజల ఆరోగ్యం, పారిశుధ్ధ్య నిర్వహణ కోసం జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.సరిగా విధులను నిర్వహించే వారిని పంచాయితీకి నియమించాలని కాంట్రాక్టర్ కు , ఎటువంటి అనుమతులు లేకుండా విధులకు గైర్హాజరవుతున్న 15మందికి నోటీసులు ఇవ్వనున్నట్లు తెలిపారు.

## నందిగాం పాఠశాలలో క్రీడా పరికరాలు పంపిణీ



**తెర్లాం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నందిగాం ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి జె త్రినాధ రావు గురువారం పరిశీలించారు. స్కూల్ పరిసరాలు రికార్డులు హాజర పట్టిక అన్ని పరిశీలించే సంతృప్తి వ్యక్తం చేశారు . అనంతరం ప్రభుత్వం విద్యార్థులకు అందించిన క్రీడా పరికరాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సరఫరా చేసిన స్పోర్ట్స్ అండ్ గేమ్స్ కిడ్స్ ను ఉపాధ్యాయులు విద్యార్థులకు తద్వారా శిక్షణ ఇస్తూ క్యారం బోర్డ్స్ క్రికెట్ కిట్టు వాలీబాల్ కిట్టు బరువులు చూసే యంత్రం చెస్కెట్టు నెట్ సాఫ్ట్ టెన్నిస్ బాల్స్ యోగ మార్ఫ్ కబడ్డీ పాయింట్స్ మొదలగు క్రీడా పరికరాలను ఆయా పాఠశాలలకు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ క్రీడా పరికరాలను వ్యాయామ ఉపాధ్యాయులు మరియు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివిధ క్రీడలను నేర్చుకునేలా అవకాశం కల్పించాలని కోరారు .వివిధ ఆటలలో క్రీడ నైపుణ్యాలు పెంపొందేలా వ్యాయామ ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు . క్రీడల ద్వారా పిల్లలకు శారీరక దారుఢ్యం మానసిక ఉల్లాసం పెంపొంది జ్ఞాపకశక్తి కూడా పెరిగీ ఆరోగ్యంగా ఉండడానికి అవకాశం ఉంటుందన్నారు. అందుకు ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలో ఈ క్రీడా పరికరాలను ఉపయోగించి వ్యాయామ విద్యను మరింత పటిష్టంగా పాఠశాలలో అమలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట శ్రీధర్ రావు ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి త్రినాధ సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## పెదమానాపురంలో పంట కోత ప్రయోగం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురంలో సాగు చేసిన వరి పంటను ఉత్పత్తి దిగుబడి అంచనాను రూపొందించేందుకు అధికారులు పంట కోత ప్రయోగం చేపట్టారు. మండల ఏఎస్ఓ జగన్నాథం నాయుడు ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ సిబ్బంది దత్తి, ఇంగిలాపల్లి, పెదమానాపురం గ్రామాల్లో, గురువారం పంట కోత ప్రయోగం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్ఓ మాట్లాడుతూ 2025 ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద మండలంలో 18 యూనిట్లలో 72 పంట కోత ప్రయోగాలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇంతవరకు 26 ప్రయోగాలు చేపట్టడం జరిగిందన్నారు. మండలంలో సరాసరి 24 క్వింటాలు దిగుబడి ఉందని అంచనా వేయడం జరిగిందన్నారు. మండల వ్యవసాయ అధికారిణి అనురాధ, ఆయా గ్రామాల విఎఎలు, ఇన్సూరెన్స్ ఏజెంట్ సమక్షంలో పంట కోత ప్రయోగాలు నిర్వహించి ప్రభుత్వానికి నివేదిక అందజేయడం జరుగుతుందన్నారు.

## ప్రమాదాలు నివారణకు లోకేష్ కుమార్ ఎస్సై చర్యలు



**మెరకముడిదాం డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు, నివారణ చర్యలో భాగంగా గురువారం బుధరాయవలస ఎస్సై జె. లోకేష్ కుమార్ రోడ్డు కు ఇరువైపుల జంగిల్ క్లియరెన్స్ చేయించారు. సిబ్బందితో కలిసి గర్భాం జంక్షన్ వద్ద రోడ్డుకు ఇరువైపులా స్టాపర్స్ అరేంజ్ చేసి రోడ్డు కిరువైపులా ఉన్న తుప్పలను క్లియర్ చేయించడం జరిగింది. అలాగే ప్రతి ఒక్కరు కూడా ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ కచ్చితంగా వాడాలని ఎస్సై లోకేష్ కుమార్ తెలియజేశారు. అనంతరం మైనర్లు డ్రైవింగ్ డ్రైవింగ్ చేయకూడదని, అతివేగంగా బైకులపై వెళ్లడం, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటివి కనుక చేస్తే వారిపై కేసులు పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# బొత్స అనూష రాకతో వేడెక్కిన రాజకీయాలు.!

## – పొలిటికల్ సర్కిల్లో హాట్ టాపిక్‌గా మారిన అనూష రాక.! – మారనున్న మండల రాజకీయ సమీకరణాలు.!

**మెరకముడిదాం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** కోటి సంతకాలు సేకరణ లో భాగంగా మాజీ మంత్రివర్యులు బొత్స. సత్యనారాయణ కుమార్తె డాక్టరు బొత్స.అనూష బుధవారం మెరకముడిదాం వచ్చిన సందర్భంగా వైసీపీ శ్రేణులు అపూర్వ స్వాగతం పలికాయి. బుధవారం మెరకముడిదాం మండలానికి బొత్స. అనూష పర్యటనకు రావడం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది .ఈమె మాజీ మంత్రివర్యులు బొత్స. సత్యనారాయణ కుమార్తె కావడం ఒక ఎత్తైతే, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు రాజకీయ చతురత ఇంకో ఎత్తు. కొన్నాళ్లుగా ఆమె మెరకముడిదాం మండలం నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లో దిగుతారని సోషల్ మీడియాలో హల్,చల్ కావడం ఈ పర్యటన రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఏ కోణంలో చూసినా అనూష పర్యటన రాజకీయ కోణంలోనే జరిగిందని, మండల వాసులుతో పాటు రాజకీయ విశ్లేషకులు సైతం భావిస్తున్నారు. ప్రైవేట్ మెడికల్ కాలేజీలుకు వ్యతిరేకంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కోటి సంతకాల సేకరణ లో భాగంగా బొత్స. అనూషను మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆహ్వానించినప్పటికీ, ఆమె రాక “అర్థం – పరమార్థం” వేరే ఉందని పొలిటికల్ సర్కిల్లో టాక్ వినిపిస్తుంది. ఏది ఏమైనా ఆమె రాక తో మండల రాజకీయాలు మాత్రం ఒక్కసారిగా వేడెక్కాయి. ఈ అనూహ్య పరిణామంతో మెరకముడిదాం మండలంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల ముందు మొదలయ్యే రాజకీయ వేడి ఇప్పటినుండే రాజుకుంది. డాక్టర్ బొత్స. అనూష రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెరకముడిదాం మండల జడ్పిటిసి సభ్యులు గా పోటీ చేస్తారంటూ కొన్నాళ్లగా వస్తున్న ఊహాగానాలకు ఈ పర్యటన మరింత బలంను చేకూర్చింది.. గత కొంతకాలంగా మాజీ మంత్రి



బొత్స. సత్యనారాయణ వారసరాలుగా మెరకముడిదాం మండలం నుంచి జడ్పిటిసి గా బొత్స. అనూష పోటీ చేస్తారని సోషల్ మీడియాలో వస్తున్న వార్తల నేపథ్యంలో, మెరకముడిదాం కు ఆమె రావడం, అనేకనేక చర్చోప, చర్చలకు దారితీస్తుంది. మెరకముడిదాం మండలం వైయస్సార్ పార్టీకి కంచుకోటని అక్కడ ఇదివరలో జరిగిన ఎన్నికల గణాంకాలే చెబుతున్నాయి. మండల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి రెండు,మూడు మార్లు తప్ప నేటి వరకూ అన్ని మండల ఎన్నికలలో అప్పటి కాంగ్రెస్ పార్టీ, ఇప్పటి వైయస్సార్ ఈ పార్టీకే మెజార్టీ వస్తున్న విషయం అందరికీ తెలిసిన విషయమే. మొదట నుండీ బొత్స కుటుంబానికి ఇక్కడ బలమైన కేడర్ ఉంది. బందుగణం ఉంది. దానికి తోడు జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్పర్సన్ మజ్జి .శ్రీనివాసరావు రాజకీయ చాణక్యం తోడైంది. బొత్స రాష్ట్ర రాజకీయాల్లో ఉన్నప్పటికీ ప్రస్తుత జిల్లా పరిషత్ చైర్ పర్సన్, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మజ్జి. శ్రీనివాసరావు “ అపర చాణిక్యుడు” గా తనదైన శైలిలో మండల రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకొని క్రియాశీలకంగా వ్యవహరిస్తూ పార్టీకి వెన్నుదన్నుగా ఉంటున్నారు. ఈ కోణం లో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమె రాజకీయ అరంగేట్రం మెరకముడిదాం నుంచే జరిపించాలని ఆలోచిస్తున్నట్లు గుస గుసలు వినిపిస్తున్నాయి. ఇదే కనక నిజమైతే మండలంలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. వీటన్నిటినీ బేరీజు వేసుకున్న మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం బొత్స. అనూషను మండల జడ్పిటిసిగా పోటీకి దింపే యోచనలోనే నేడు జరిగే కోటి సంతకాల సేకరణకు ఆమెను ఆహ్వానించినట్లు, పేరు తెలుపుటకు ఇష్టపడని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుడు ఒకరు”మేజర్ న్యూస్” వద్ద వ్యాఖ్యానించడం కొసమెరుపుగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా, ఇటీవల వైఎస్ఆర్ పార్టీ నుండి పార్టీ మారిన వారి గురించి” మేజర్ న్యూస్” ఒక ప్రముఖ నాయుకుని వద్ద ప్రస్తావించగా ఆయన తీవ్రంగా స్పందించారు. ఆ మండల వైఎస్ఆర్ పార్టీ నాయకుడు వలసలను టేకెట్ ఈ జీ గా తీసుకొన్నారు. వలసలతో మా పార్టీలో ఇంత వరకూ ఉన్న తలనొప్పి పోయిందని వ్యాఖ్యానించారు. ఆ తలనొప్పి ఎదుటి వారికి రాకుండా చూసుకోవాలని చలోక్తి విసిరారు. స్థానిక ఎన్నికలు ఎప్పుడు వచ్చినా,మండల వైయస్సార్ పార్టీ సిద్ధంగా ఉందని, మరలా వైయస్సార్ జెండా మండలంలో ఎగరవేస్తామన్న ధీమాను వ్యక్తం చేశారు.

## చీపురుపల్లి సేవా కమిటీ ఆధ్వర్యంలో రోగుల ఆశ్రితులకు అన్నప్రసాద వితరణ



**విజయనగరం/చీపురుపల్లి, టౌన్ డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఉభయ ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైయస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, భీమిలి నియోజకవర్గ సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చీపురుపల్లిలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను దంపతుల కుమార్తె, చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ సౌజన్యంతో ప్రజాహిత కార్యక్రమం చేపట్టడం విశేషంగా మారింది. చీపురుపల్లి సేవా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగుల ఆశ్రితులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భోజన శిబిరంలో పెద్ద సంఖ్యలో ఆశ్రితులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వివాహ వార్షికోత్సవాన్ని కుటుంబ వేడుకకు పరిమితం చేయకుండా సేవా కార్యక్రమంగా చేపట్టిన చిన్న శ్రీను దంపతుల నిర్ణయాన్ని స్థానికులు ప్రశంసించారు. పేద, అవసరమైన వారిని ఆదుకునే ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో మానవ విలువలను నిలబెడతాయని చీపురుపల్లి సేవా కమిటీ నాయకులు అభిప్రాయపడ్డారు.

## చిననడిపల్లిలో వైసీపీ కోటి సంతకాల సేకరణ



**చీపురుపల్లి డిసెంబర్ 3 (మేజర్ న్యూస్) :** వైద్య కళాశాలలు ప్రైవేటు పరం కాకుండా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిపించాలని ప్రజల మద్దత్తు కోరుతూ వైస్సార్ పార్టీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమం మండలంలోని చిననడిపల్లి గ్రామంలో గురువారం నిర్వహించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయానికి ప్రజల నుండి సేకరిస్తున్న కోటి సంతకాలతో కూటమి నాయకులు కళ్లు తెరిపించాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఇప్పిలి అనంతం, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు మీసాల వరహాలనాయుడులు కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. చిన్నానడిపల్లి గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజలనుంచి విశేష స్పందన లభించింది. కార్యక్రమంలో బెల్లాన త్రినాధరావు, సర్పంచ్ గడి సత్యవతి, సీనియర్ నాయకులు గడి రాము నాయుడు, మురళీ, కృష్ణ, నాగరాజు, రాంబాబు, వెంకీ, రాంకీ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి కారుణ్య చేయూత



**బొబ్బిలి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్) :** పట్టణం లోని దావాల వీధికి చెందిన, పక్షవాతం బారిన పడి, తీవ్ర పేదరికంతో కుటుంభం పోషణ కష్టంగా ఉన్న కుటుంబానికి పట్టణానికి చెందిన సామాజిక సేవా సంస్థ కారుణ్య సంస్థ చేయూత నిచ్చింది. దావాలవీధికి చెందిన ఈశ్వరమ్మ గత 6 నెలలుగా పక్షవాతం తో పనిచేయలేని నిస్సహాయ స్థితిలో మంచానికే పరిమితమైంది .భర్త సంజీవ రావు వృద్ధాప్యంలో ఉంటూ కుట్టు మిషనుతో వచ్చే ఆదాయంతో అతి కష్టం మీద కుటుంబాన్ని పోషణ చేస్తూ పక్షావాతం తో ఉన్న భార్య మందులను కొనలేని స్థితిలో ఉన్నారు. భర్తకు దూరమై వీరితో ఉన్న కుమార్తె రేవతి సపర్యలు చేస్తూ జీవనాన్ని సాగిస్తున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు, కారుణ్య జాయింట్ సెక్రటరీ కె.రామకృష్ణ 5వేల రూపాయలతో కుటుంబానికి అవసరమైన బియ్యంతో పాటునెలకు సరిపోయే నిత్యావసర సరకులు, మందుల కొనుగోలుకు మరో 5 వేల రూపాయలు గురువారం వారి ఇంటికి వెళ్లి అందించారు.ప్రతిరోజు డియాపర్స్‌కు 300 రూపాయలు అవుతుందనివాటిని కొనటానికి ఇబ్బందిగా ఉన్నదని తెలియచేసారు.రోటరీ సంస్థ వాటిని సమకూరుస్తుందని తెలియచేసారు. వీరితో పాటు కారుణ్య కార్యదర్శి ప్రవీణ్ కుమార్, సభ్యులు జిసిహెచ్ జి.శర్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్క్రబ్ టైఫస్ జ్వరాలపై ఆందోళన పడవద్దు : వైద్యాధికారి డా. గోపాలకృష్ణ



**కొత్తవలస, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) :** స్క్రబ్ టైఫస్ జ్వరాలుపై ఆందోళన పడవద్దు అని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపాల కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైఫస్ ఓరియాంటియా సుట్సుగముషి అనే బాక్టీరియా వల్ల చిగ్గర్ మైట్ అనే కీటకం కుట్టడం వల్ల వస్తుందని తెలిపారు. కుట్టిన ప్రదేశం లో నల్లగా మచ్చలాగా ఏర్పడి దద్దుర్లు, పుండు లాగ ఏర్పడుతుందని తెలిపారు. జ్వరము రావడం, తలనొప్పి, కండరాలు నొప్పి వంటి లక్షణాలు కనబడతాయనీ తెలిపారు. ఏదైనా కీటకం కుట్టిన వెంటనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు. సకాలంలో చికిత్స చేయించుకోవాలనీ తెలిపారు. ఇది అంటువ్యాధి కాదని, ఒకరి నుండి మరొకరికి రాదని తెలిపారు. పొలం పనులు, వృత్తి పరమైన పనులు కి వెళ్ళేటప్పుడు శరీరం కవర్ అయ్యేటట్టు దుస్తులు ధరించాలని, ఇంటి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఏవైనా కీటకాలు కుట్టిన వెంటనే గ్రామాలలో అందుబాటులో ఉన్న ఎమ్.ఎల్.హెచ్.పి.లకు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్స్‌కి తెలియజేయాలని తెలిపారు.

## మెగా పీటీఎంను పండగ వాతావరణంలో జరిపించాలి

### – ఎంఈవో తిరుమలప్రసాద్



**రామభద్రపురం, డిసెంబరు 4 (మేజర్ న్యూస్) :** మండలంలో శుక్రవారం నిర్వహించనున్న మెగా పీటీఎంను పండగ వాతావరణంలో నిర్వహించాలని మండల విద్యాశాఖాధికారి అమిటి తిర ఎమలప్రసాద్ కోరారు. ప్రతీ పాఠశాలలో ప్రజాప్రతినిదులు, ఎస్ఎంసీ చైర్మన్లు, సభ్యులను ఆహ్వానించి ఉదయం 9 నుంచి 12:45 గంటల వరకు కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రోగ్రెస్ కార్డులు ఇచ్చి తల్లిదండ్రులతో పిల్లల ప్రగతిని చర్చించాలని తెలిపారు. పాఠశాల ప్రగతి తదితర అంశాలపై విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చించాలని, దీనిపై పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

## ఘనంగా పెంట అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం



**బొబ్బిలి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్)** : బొబ్బిలి మండలంలో పి పెంట అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ మేరకు అంగన్వాడీ టీచర్ ఎ. ఉమా కుమారి ఆధ్వర్యంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని చిన్నారులను సెంటర్‌కు తీసుకొని వచ్చి అన్నప్రాసన కార్యక్రమంను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్.భవానీ, ఎం.స్వాతి, సిహెచ్. లక్ష్మి, డి.రాణి, పి.స్వర్ణతో పాటు ఆయా తల్లులు పాల్గొన్నారు.

## మెగా పీటీఎమ్‌పై 5వ తరగతి విద్యార్థిని ఉపన్యాసానికి నీటిజెన్ల నుండి విశేష స్పందన



**పాలకొండ, మేజర్ న్యూస్** : నేడు జరగబోవు మెగా పేరెంట్స్ మీటింగ్‌పై పివిఆర్ పురం ప్రాథమి కోన్నత పాఠశాల విద్యార్థిని మామిడి హిమశ్రీ ప్రభుత్వ పాఠశాలలు అమలవుతున్న వివిధ కార్యక్రమాలు మరియు ప్రభుత్వ బడులలో చదువులపై తన మాట్లాడిన తీరు నెట్టిజనులను విశేష ఆకర్షణగా నిలిచింది.రెండు నిమిషాలు నిడువు గల వీడియోను విద్యా సంబంధ అంశాలను పొందుపరిచే సరదా చదువులు యూట్యూబ్ ఛానల్ లో అప్లోడ్ చేసిన 24 గంటల్లో నీటిజెన్ల నుండి విశేష స్పందన వచ్చింది దాదాపు 65 గంటలు పైబడి వీక్షించారు చిన్నారిని నెటిజన్లు ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందనలతో ముంచెత్తారు విద్యార్థి ప్రతిభపై మండల విద్యాశాఖ అధికారులు గౌరీనాయుడు ఆనందరావు ప్రధానోపాధ్యాయుల సంపత్ కుమార్ అభినందించారు భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలలో తన ప్రతిభ చాటాలని ఈ సందర్భంగా కోరారు.

## ట్రాఫిక్ ఉల్లంఘించి నా వాహనదారులపై కొరడా ఝులిపించిన పోలీసులు




**బొబ్బిలి, డిసెంబర్ 04, మేజర్ న్యూస్** : ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడిన మోటార్ సైకిల్ వాహనదారులు చలానాలు చెల్లించి పోలీస్ శాఖ సిబ్బందికి సహకరించాలని పట్టణ ఎస్సై ఆర్ రమేష్ పిలుపునిచ్చారు. గతంలో కొంతమంది వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘనకు పాల్పడిన సంఘటన లోనై జరిమానా చలానా రూపంలో చెల్లించాలని తెలియజేశారు. కొంతమంది వాహనదారులు చలానాల కట్టకుండా తప్పించుకు తిరుగుతున్నారని అటువంటి వాహనదారులు తక్షణమే చలానా రుసుం చెల్లించాలని లేనియెడల వాహనాలు సీజ్ చేస్తామని తెలిపారు. అందులో భాగంగా పట్టణం చర్చి జంక్షన్ లో గురువారం రాత్రి పట్టణ ఎస్సై ఆర్ రమేష్ ఆధ్వర్యంలో సిబ్బంది పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. పెండింగ్లో ఉన్న చలానాలను కొంతమంది వాహనదారుల నుండి ఈ చలానాలు రికవరీ చేశారు. మోటార్ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీస్ శాఖ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - ఎంపీడీవో కార్యాలయం ముందు ఆందోళన




**రామభద్రపురం, డిసెంబరు 4 (మేజర్ న్యూస్)** : పారిశుధ్య కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు నాయకుడు బలసా శ్రీను కోరారు. మండల అభివృద్ధి కార్యాలయం ఎదుట గ రువారం పారిశుధ్య కార్మికులతో కలిసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పరిశుభ్రత కోసం తమ ప్రాణాలను పణంగా పెట్టి సేవ చేస్తున్న వారి శ్రమను గుర్తించకపోవడం అన్యాయమని అన్నారు. 1999లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు పారిశుధ్య కార్మికులకు ఉద్యోగ భద్రతతోపాటు కనీస వేతనం కింద నెలకు రూ. 26వేలు ఇవ్వాలని, ప్రమాదబీమా రూ.10 లక్షలు ఇవ్వాలని కోరారు. అలాగే పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని కోరారు. మండల కేంద్రంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు 4 నెలల నుంచి జీతాలు లేక పోవడంతో ఇబ్బందులు పడుతున్నారని, ఈ సమస్యను కూడా పరిశీలించాలని కోరారు. అలాగే 2019 ఫిబ్రవరిలో ప్రభుత్వం జారీ చేసిన జీవో ఎంఎస్ నెంబరు 132 ప్రకారం ప్రతీనెలా 5వ తేదీలోపు సిఎంఎఫ్ఎస్ అకౌంట్ ద్వారా జీతాలు చెల్లించాలని కోరారు. అంతే కాకుండా పంచాయతీలకు వచ్చే ఆదాయంతో ముడిపెట్టకుండా నేరుగా ప్రభుత్వమే ఈ జీతాలు చెల్లించాలని కోరారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈవోపీఆర్డీ మరడ వెంకటరమణకు అందించారు. ఈ సమావేశంలో పలువురు పారిశుధ్య కార్మకులు పాల్గొన్నారు.

## జగన్నాధపురం గ్రామ పంచాయతీలో నూతనంగా డివిజనల్ డెవలప్‌మెంట్ ప్రారంభం



**బొబ్బిలి, డిసెంబర్ 04 (మేజర్ న్యూస్)** : మండలం లోని జగన్నాధపురం గ్రామంలో గురువారం పంచాయతీ డివిజనల్ కార్యాలయం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ కొనేదెల పవన్ కళ్యాణ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి గ్రామాభివృద్ధి, పారదర్శక పరిపాలన, ప్రజలకు చేరువైన సేవలు అందించడంలో డివిజనల్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో పరిపాలనా సేవలు వేగంగా, సమర్ధవంతంగా అందించడంలో ఈ కార్యాలయం మైలురాయిగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ విభాగానికి చెందిన అధికారులు, బొబ్బిలి మండలంలోని ప్రజాప్రతినిధులు, స్థానిక పెద్దలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు. పంచాయతీ కార్యాలయాన్ని పూలతో, అలంకరణలతో అందంగా తీర్చిదిద్దిన నేపథ్యంలో కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. గ్రామ అభివృద్ధికి అవసరమైన సేవలు, సదుపాయాలు విస్తృతంగా అందించే దిశగా ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శంభంగి లక్ష్మి, డిఎల్ పిఓ కిరణ్ కుమార్, ఎంపిడిఓ పి. రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కరరావు, సర్పంచ్ బొద్దల పద్మ, టిడిపి నాయకులు అల్లాడ భాస్కరరావు, రౌతు రామమూర్తి నాయుడు, వాసిరెడ్డి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు బొద్దల సత్యనారాయణ, పంచాయతీ రాజ్ డిఇ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 6 నుంచి పిఎసిఎస్ ఉద్యోగుల నిరసనలు




**విజయనగరం కార్పొరేషన్ డిసెంబర్ 4: మేజర్ న్యూస్** : జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఎసి ఎస్ ) ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల ఆరో తేదీ నుంచి జనవరి 5వ తేదీ వరకు నిరసన కార్యక్రమాలుచేపడతామని ఏపీ పిఎ సిఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు పి. కామేశ్వరరావు అన్నారు. అమర్ భవనంలో ప్రాథమిక సహకార సంఘాల ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. జీవో నెంబర్ 36 వెంటనే అమలుపరిచి ఉద్యోగులకు ప్రొసీడింగ్స్ ఇచ్చి డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈనెల ఆరో తేదీన నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేసి విధులకు హాజరవుతామని తెలిపారు. ఎనిమిదో తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిసిసిబి బ్రాంచ్ ఆఫీసుల వద్ద బ్రాంచ్ పరిధిలో గల సహకార సంఘాల ఉద్యోగులతో ధర్నా నిర్వహిస్తామని చెప్పారు. జనవరి 5వ తేదీన విజయవాడ ధర్నా చౌక్ వద్ద రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. అప్పటికీ సమస్యలు పరిష్కారం కాకపోతే నిరవధిక నిరహార దీక్షలు చేపడతామని యూనియన్ అధ్యక్షుడు ఆర్. సత్యారావు చెప్పారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రటరీ బి రాము నాయుడు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ డి నారాయణరావు, కోశాధికారి ఎ.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్.కోట మండలంలోని పలు గ్రామాలలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**లక్క వరపు కోట డిసెంబర్ 4 (మేజర్ న్యూస్)** : మండలం లోని పలు గ్రామాలలో గురువారం ప్రభుత్వ వైద్య కళా శాలల ప్రవేటికరణ కి వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ లో భాగంగా మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడి సత్యన్నారాయణ ఆధ్వర్యంలో ఆర్జి పేట ఎల్ కోట సీతారాంపురం తామరాపల్లి కళ్లెంపూడి గ్రామాలలో ప్రజల నుంచి సంత కాల సేకరణ చేపట్టారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా ఎల్ కొట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పేదలకు ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో, అలాగే పేద విద్యార్థులకు ఉచిత వైద్యవి ద్యా అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం గా వున్నప్పుడు ప్రారంభించిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరించే ప్రయత్నాలను వైయస్ఆర్ సీపీ బలంగా వ్యతిరేకిస్తోంది. అని అందుకే మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాస రావు ఆదేశాలు మేరకు నియోజకవర్గం లోని అన్ని మండలాల పరిది లోని గ్రామాలలోఈ సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది అని ఎంపీపీ తెలిపారు మాజీ ముఖ్యమంత్రివైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుతో, ప్రజల ఆరోగ్యం–విద్యను కాపాడే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో ఈ కార్యక్రమములో సీనియర్ నాయకులు పినిశెట్టి లికిష్టప్పదొర నియోజకవర్ నియోజకవర్గ వర్తక సంఘం అధ్యక్షులు కొట్యాడ శ్రీనివాసరావులివెంకటరమణ రంధి ప్రసాద్, బైలుపూడి అప్పలపాత్రుడు సీతారాంపురం సర్పంచ్ తూర్పాటిసోంబాబు వైస్ సర్పంచ్ ద్వారపూడిసత్యరావు, వాకాడరమణమాస్టారు, రామకృష్ణ ఈశ్వరావు మరియు వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా దత్తజయంతి.. శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**- శ్రీఅనగాదేవి సహిత జైగురుదత్త హెూమాలు - ఘనంగా స్వామివారి తిరువీధి మహెూత్సవం**







**గరుగుబిల్లి, డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని శ్రీషిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం దత్తజయంతి కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉదయం సుప్రభాతసేవ, కాకడ హారతి, పాలాభిషేకం, తదితర పూజాకార్యక్రమాలను నిర్వహించా రు.దత్త జయంతి సందర్భంగా గరుగుబిల్లితో పాటు ఆయా గ్రామాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అదే విధంగా దత్త జయంతి సందర్భంగా శ్రీఅనగా దేవి సహిత జైగురుదత్త హెూమములు కార్యక్రమంను నిర్వ హించారు. దత్త జయంతి సందర్భంగా నిర్వహిం చిన హెూమములు కార్యక్రమంను వీరఘట్టంకు చెందిన ప్రముఖ యజ్ఞ యాగ కర్త మరియు అసంఖ్యాక దేవాలయాల ప్రతిష్ఠా పకులు ఎస్‌విఎల్‌ఎన్ శర్మయాజి సంపూర్ణ సహాయ సహకారాలతో కొమరాడ, రాజాం తదితర ప్రాంతా లకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్న ప్రసాద విత్తరణ కార్యక్రమం జరిగింది. సాయంకాలం మేళతాళాలతో గ్రామంలోని ఆయా వీధులలో స్వామివారి తిరువీధి మహెూత్సవం కార్యక్రమంను ఘనంగా నిర్వహిం చారు.తిరువీధి మహెూత్సవం సందర్భంగా భక్తులకు ఉచిత ప్రసాదాలను అందజేశారు.

# ఎన్‌సిఎస్ చక్కెర కర్మాగారం ఎదుట పదవి విరమణ చేసిన కార్మికులు ఆందోళన

**- పిఎఫ్, పెన్షన్ తదితర బకాయలు చెల్లించాలని డిమాండ్**



**సీతానగరం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** మండలంలోని లచ్చయ్యపేటలోని ఎన్ సి ఎస్ చక్కెర కర్మాగారంలో గతంలో పనిచేసిన సమ యంలో తమకు రావలసిన పిఎఫ్,పెన్షన్, ఇతరబకాయలు చెల్లింపు చేయా లని కోరుతూ కార్మిక కుటుంబాలంతా కర్మాగార ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. కర్మాగారం మూతపడిన తర్వాత తమకు రావలసిన బకాయిలు చెల్లించకపోవడంతో ఎంతోమంది ఆవేదనతో మృతి చెందిన సంగతి కూడా యాజమాన్యానికి తెలిసిన పట్టించుకోకపోవడం చాలా దారుణమన్నారు. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉంటున్న సూర్యనారాయణ పై వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం తమ పిఎఫ్, ఎల్ ఐ సి, పెన్షన్ తదితర డబ్బులను పూర్తిగా వాడుకొందని, తమకు చెల్లింపు చేయా ల్సిన వాటిని చేయకపోవడం చాలా దారుణమన్నారు. ఎన్నో కుటుంబాల ఆవేదన వర్ణనాతీతమని వారుతెలిపారు. ఫ్యాక్టరీ మూసివేసి రోడ్డున పడడంతో పాటు తమకుచెల్లింపు చేయాల్సిన బకాయిలు చెల్లించకపోవడంతో వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి తమకున్యాయంచేసి తమ బకాయిలు చెల్లించకపోతే పూర్తిస్థాయిలో ఆందోళన చేపడుతామని పదవి విరమణ చెందిన కార్మికులు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో శ్రీరామ షుగర్స్ లేబర్ యూనియన్ సంఘ నాయకులు కూడా పాల్గొన్నారు.



# ముగిసిన జాతీయ సేవా పథకం




**గరుగుబిల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల ఆధ్వర్యంలో మండల పరిధిలోని సుంకి గ్రామంలో వారం రోజులు పాటు నిర్వహించిన జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమం గురువారంతో ముగిసింది. వారం రోజులు పాటు నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావే శంకు ముఖ్య అతిథిగా హాజరైన ఉద్యాన విశ్వ విద్యాలయం ఉద్యాన కళాశాల అసోసియేట్ డీన్ ఆర్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందజేస్తున్న పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుంకి పంచా యతీ సర్పంచ్ కరణ రవీంద్ర మాట్లా డుతూ జాతీయ సేవా పథకంలో ఉద్యాన కళాశాల విద్యార్థులు గ్రామంలో పలు కార్యక్రమాలు నిర్వహించడం పట్ల విద్యార్థులను సర్పంచ్ రవీంద్ర అభినందించారు. సుంకి గ్రామంతో పాటు సంతోష పురం గ్రామంలో ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందని ప్రోగ్రాం అధికారి డాక్టర్ వావిలపల్లి దీప్తి వెల్లడించారు. సుంకి గ్రామంలో తోటకూర, పాలకూర, బచ్చలకూర ,మెంతికూర,కొత్తిమీర అలాగే తీగజాతి కూరగాయలు బీర,కాకర,ఆనప, పొట్ల, టమోటో , చిల్లీ, వంగ, బెండ, క్యారెట్, ముల్లం గి, తదితర రకాల కూరగాయలను వేయడం జరిగిందని ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ వావిలపల్లి దీప్తి తెలిపారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ముగింపు సందర్భంగా సర్పంచ్ కరణం రవీంద్ర,మాజీ సర్పంచ్ వాకాడ కురిమినాయుడు, అచ్చమ్మ లను కళాశాల అసోసియేట్ డీన్ ఆర్ రాజ్యలక్ష్మి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ వాగులపల్లి దీప్తిలు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.ఈకార్యక్ర మంలో ఉద్యాన కళాశాల సిబ్బంది డాక్టర్ పి ప్రదీప్ కుమార్, డా.బి.వి.జి. ప్రసాద్ ,డా. క్రాంతి కుమార్, డా.అరుణకుమారి,డా.ఝాన్సీరాణి, జి.లక్ష్మణరావు,బండి హరిరామ్ కుమార్, మరియు సహాయక సిబ్బం ది ఎం.మారుతి తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్లు సక్రమంగా వినియోగించుకోండి : హెచ్ఎం వసంత లక్ష్మి

**సీతంపేట డిసెంబర్ 4మేజర్ న్యూస్ :** రాష్ట్ర కూటమి ప్రభుత్వం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు,విద్యార్థినిలాలకు చలికాలం నుండి రక్షణ కొరకు దుప్పట్లు (జంబుకాణాలు) సరఫరా చేసింది. ఈ మేరకు ఆశ్రమాల పిల్లలు కు తగ్గట్టు ప్రభుత్వం నుండి పార్సెల్స్ వచ్చాయి. గురువారం స్థానిక బాలికల ఆశ్రమ పాఠశాల బాలికల హెచ్ఎం టి.వసంత లక్ష్మి, హెచ్‌డబ్ల్యూఓ పి.అమల ఆధ్వర్యంలో పిల్లలు కు దుప్పట్లు పంపిణీ చేశారు. పిల్లలు దుప్పట్లు ఇంటికి పంపించరాద నీ, సక్రమంగా వియోగించు కోవాలని హెచ్ ఎం వసంతలక్ష్మి హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మశ్రీ, ఉష, ముద్దు, తదితర ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



## బలిజిపేట ఎంపీపీ భర్త జగన్‌కు మాతృవియోగం

**- విజయనగరం మెడికవర్ ఆస్పత్రిలో ఎంపీపీ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు**




**విజయనగరం డిసెంబర్ 4 (మేజర్ న్యూస్) :** పార్వతీపురం నియోజక వర్గం బలిజిపేట మండలం ఎంపీపీ సభ్యులు గుడివాడ నాగమణి అత్త గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయనగరం మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉన్న ఆమె తుది శ్వాస విడిచిన విషయాన్ని వారి కుటుంబ సభ్యులు ద్వారా తెలుసుకున్న పార్వతీపురం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు ఆసుపత్రికి చేరుకొని మాతృమూర్తి పార్థివ దేహానికి నివాళ్లు అర్పించి, ఎంపీపీ భర్త గుడివాడ జగన్ కుటుంబ సభ్యులను పరామర్శించి జరిగిన విషయానికి చింతిస్తూ వారికి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహణ

**- వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్**



**గరుగుబిల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల పరిధి లో ఎటువంటి వ్యాధులు ప్రబల కుండా ఉండేలా ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలను నిర్వ హించడం జరుగుతుందని గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు. మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురు వారం స్థానిక విలేకరులతో మాట్లా డారు.గరుగుబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాల లోని ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండడం జరుగుతుందన్నారు.104 వాహనం ద్వారా ఆయా గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించ డంతోపాటు మందులను అందజే యడం జరుగుతుందని వైద్యాధికారి డాక్టర్ ఎన్ ఎం కె.తిరుమలప్రసాద్ తెలిపారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఎప్పటికప్పుడు తగు సూచనలు, సలహాలను అందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, వృద్ధులకు అవసరమైన మందుల ను104 ద్వారా అందజేయడంతో పాటు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరుగుతోందని పేర్కొన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయా గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా వైద్య సిబ్బంది అప్రమత్తం గా ఉండాలని తెలియజేయడంతో పాటు ఆయా గ్రామాల్లో వ్యాధులు ప్రబలి నట్లయితే స్థానికంగా ఉన్న వైద్య సిబ్బంది వైద్య సహాయం అందించినప్పటికీ తగ్గుముఖం పట్టని యెడల తక్షణమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు తీసుకు రావాలని తెలియజేయడం జరిగిందన్నారు. గ్రామ పంచాయతీల పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ లలో పూర్తి స్థాయిలో మందులు కొరత లేకుండా ఉండేలా అవసరమైన చర్యలు చేపడుతున్నామని వైద్యాధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ స్పష్టం చేశారు.అదే విధంగా 104 వాహనాల్లో దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన తనిఖీలు నెలవారీ నిర్వహించడంతోపాటు బిపి, మధుమేహం తదితర మందులను పూర్తి స్థాయిలో అందజేస్తున్నారని వైద్యా ధికారి డాక్టర్ ఎన్ఎంకె తిరుమలప్రసాద్ వెల్లడించారు.

# నేడు ఐటీడీఏ గ్రీవెన్స్ రద్దు

**సీతంపేట డిసెంబర్ 4 మేజర్ న్యూస్ :** భామిని మండలంలోని ఏపీ మోడల్ స్కూల్ వద్ద నిర్వహించనున్న మెగా పిటిఎం సమావేశానికి గౌరవ ముఖ్యమంత్రివర్యులు హాజరవుతున్న కారణంగా ప్రతీ శుక్రవారం సీతంపేట ఐటిడిఎలో నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు ఐటిడిఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఈ విషయాన్ని గిరిజన ప్రజలు గమనించి వినతులు ఇవ్వడానికి ఐటిడిఏకు రావద్దని పీఓ కోరారు.

# మహిళా సాధికారతే లక్ష్యంగా పలు పథకాలు అమలు

**– సంస్థాగత నిర్మాణంపై వెలుగు అధికారులకు 4 రోజులు శిక్షణ – డ్వాక్రా మహిళలను వ్యాపార వేత్తలుగా తీర్చిదిద్దేందుకు చర్యలు**






**గరుగుబిల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** మహిళా సాధికారతే లక్ష్యం గా ప్రభుత్వం పలు పథకాలు అమ లు చేయడం జరుగుతోంది...ఈ నేపథ్యంలో డ్వాక్రా మహిళలు మరిం త ఆర్థికంగా అభివృద్ధి చెందితే తద్వారా కుటుంబ పరంగానే కాకుండా, గ్రామము అభివృద్ధి చెందుతుందన్న ఉద్దేశంతో సంస్థాగత నిర్మాణంపై జిల్లా గ్రామీణాభివృద్ధి(డి ఆర్ డి ఏ) వెలుగు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈమేరకు మక్కువ, గరుగుబిల్లి, కొమరాడ, వీరఘట్టం మండలాలకు సంబంధించిన వెలుగు అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్‌లు, క్లస్టర్ కోఆర్డి నేటర్లు, వీరఘట్టంకు సంబంధించిన వివోఏలు మరియు డ్వాక్రా మహిళల కు సంస్థాగత నిర్మాణముపై వీర ఘట్టంలో నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమమును నిర్వహిస్తు న్నారు.సంస్థాగత నిర్మాణముకు సంబంధించి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంకు పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి నోడల్ అధి కారిగా వ్యవహరిస్తున్నారు.ఈశిక్షణ కార్యక్రమంను జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఐ బి చింతాడ రామ్మోహన రావు పర్యవేక్షిస్తున్నారు. రాబోయే ఐదు సంవత్సరాలలో వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, గ్రామం పరంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సంస్థాగత నిర్మాణముపై తొలత వెలుగు అధికారులకు శిక్షణ కార్యక్రమము నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.దీంతో మొదటి విడతగా సమస్తాగత నిర్మాణంపై వెలుగు అధికారులకు శిక్షణ కార్యక్రమమును నిర్వహిస్తున్నారు ప్రస్తుతం వీర ఘట్టంలో రెండవ రోజు శిక్షణకు కార్యక్రమమును అధికారులు పూర్తి చేసుకున్నారు. డ్వాక్రా మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతోంది జీవనోపాధి యూనిట్లు ఏర్పాటుకు బ్యాంకు లింకేజీతో జిల్లా అధికారులు సూచనలు సలహాలు మేరక వెలుగు అధికారులు రుణాలు మంజూరి అయ్యేలా అవసరమైన చర్యలు చేపడుతున్నారు.డ్వాక్రా మహిళలను కేవలం పొదుపు సంఘాల సభ్యులుగానే పరిమితం చేయకుండా వారిని విజయవంతమైన వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది.ప్రస్తుతం సంస్థాగత నిర్మాణముపై గరుగుబిల్లి మండల వెలుగు ఏటీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు కొమరాడ ఏపిఎం పి సురేష్ కుమార్ తో పాటు వీరఘట్ట ఏపిఎం కె రాము క్లస్టర్ కోఆర్డినేటర్లు అదేవిధంగా క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతిరావు అనిల్ వెంకటరమణ శ్రీను హరిత ఎల్ సి రాజు, ఆనంద్ తదితరులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.శిక్షణ కార్యక్రమం అనంతరం పైమండలాల వెలుగు ఏపిఎంలు సంస్థా గత నిర్మాణం కార్యక్రమమును విజయవంతం అయ్యేలా తగు చర్యలు చేపట్టాల్సి ఉందని ఉన్నతాధికారులు శిక్షణ కార్యక్రమంలో తెలియజేశారు.

# ఘనంగా అభ్యుదయం సైకిల్ యాత్ర

**గంజాయి మరియు మాదకద్రవ్యాల నిర్మూలనపై బొబ్బిలిలో పోలీసుల విస్తృత స్థాయిలో ర్యాలీ : ప్రారంభించిన డిఎస్పీ భావ్యా రెడ్డి**



**బొబ్బిలి, (మేజర్ న్యూస్) :** "అభ్యుదయం సైకిల్ యాత్రను విజయనగరం జిల్లా ఎస్పీ శ్రీ ఎ.ఆర్.దామోదర్, ఐపిఎస్ ఉత్తర్వులతో గురువారం విజయనగరం జిల్లా బొబ్బిలి లో విశేష స్పందనతో కొనసాగింది. మొదటగా అభ్యుదయం సైకిల్ యాత్రను బొబ్బిలి రాజా కాలేజీ వద్ద బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి మరియు స్థానిక మండల నాయకులు జండా ఊపి ఘనంగా ప్రారభించారు. ఈ అభ్యుదయం సైకిల్ ర్యాలి సుమారు 500 మంది విద్యార్ధులు, ప్రజలతో కోలాటాలు, వాయిద్యాలు, తీన్మార్, డిజెల నడుమ జన సందోహంతో కలిసి మార్గ మధ్యలో కరపత్రాలు పంచుతూ, ప్లకార్డులు చూపిస్తూ, డ్రగ్స్ పై నినాదాలు చేస్తూ అంబేడ్కర్ బొమ్మ, స్వేతాచాలపతి స్కూలు, ఎన్టీఆర్ బొమ్మ జంక్షన్ మీదుగా వేణుగోపాలస్వామీ ఆలయం దగ్గరకు చేరుకుంది. అక్కడ సుమారు 1000 మంది విద్యార్ధులు మరియు యువతకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో మత్తు పదార్ధాల వలన కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి యాంటి డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా బొబ్బిలి డిఎస్పీ జి.భవ్య రెడ్డి మాట్లాడుతూ – గంజా మరియు ఇతర మత్తు పదార్ధాలు యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని, అవి ఆరోగ్యం, విద్య, కుటుంబం, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. మత్తుకు దూరంగా ఉండటం మాత్రమే కాదు, ఇతరులను కూడా దాని నుండి దూరంగా ఉండేలా చేయాలని పిలుపునిచ్చారు. గంజా వాడకం, కొనుగోలు, అమ్మకం నార్కోటిక్ డ్రగ్స్&సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ప్రకారం తీవ్ర నేరమని వివరించారు. మత్తు పదార్ధాలకు సంబంధించిన కార్యకలాపాల్లో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజ పెద్దలు కలిసి యువతను గంజా వంటి ప్రమాదకర అలవాట్ల నుంచి దూరంగా ఉంచాలన్నారు. వారి ప్రవర్తనలో మార్పులు, కొత్త స్నేహిత వర్గాలు, ఒత్తిడిని అర్థం చేసుకుని మార్గనిర్దేశం చేయాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవితానికి, మంచి భవిష్యత్తుకు మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం సైకిల్ ర్యాలి గొల్లవీధి, అప్పయ్యపేట, జె.రంగరాయపురం మీదుగా కోలాటాలు, వాయిద్యాలు, తీన్మార్, డిజెల నడుమ




జన సందోహంతో బాడంగి మండలం భీమవరం గ్రామం చేరుకుంది. బొబ్బిలి రూరల్ సిఐ కె.నారాయణరావు, బడంగి ఎస్ఐ జె.తారకేస్వర రావు, సిబ్బంది మరియు గ్రామ ప్రజలు, ప్రజానాయకులు, యువత, విద్యార్థులు ర్యాలీ గా వస్తున్న బృందానికి ఘనస్వాగతం పలికారు. అనంతరం "అభ్యుదయం సైకిల్ యాత్ర" బృందం సైకిల్ ర్యాలీ సుమారు 700 మంది విద్యార్ధులు, ప్రజలు, యువతతో వాయిద్యాలు, డిజె, కోలాటం నడుమ సాగింది.ఈ కార్యక్రమంలో అభ్యుదయ పాఠశాల ప్రిన్సిపాల్ శారద, సిఐ సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాడంగిలో అభ్యుదయ సైకిల్ యాత్ర



**బాడంగి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** బాడంగిలో పోలీసు శాఖ బొబ్బిలి డిఎస్పి భవ్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అభ్యుదయ సైకిల్ యాత్రకు బాడంగిలో మంచి స్పందన లభించింది. గురువారం మెయిన్ రోడ్డులో భారీ ర్యాలీతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ నియమాలు, సైబర్ నేరాల నివారణ, డ్రగ్స్ ప్రభావం, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. అనంతరం బాడంగి హైస్కూల్‌లో జరిగిన సభలో బొబ్బిలి డీఎస్పీ భవ్యరెడ్డి యువతలో శారీరక దృఢత్వం, సేవాభావం పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. డ్రగ్స్, గంజాయి వినియోగం, సరఫరా నేరమని, ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలని, మహిళా భద్రత, డయల్-100, మహిళా యాప్, ఫోక్స్ చట్టాలపై ఆమె అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు లోనుకాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నేరాల నిర్మూలనకు గ్రామస్థాయిలో ప్రజలు పోలీసులతో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు, బాడంగి ఎస్సై జె తారకేశ్వరరావు పలువురు ప్రజాప్రతినిధులు, టిడిపి మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, పెద్దలు నాయకులు ప్రజలు విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



**కొత్తవలస: నవంబర్ 3 మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆంజనేయ పేటలో ఉన్న చైతన్య మానసిక వికలాంగుల ఆశ్రమం లో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక జూనియర్ సివిల్ జడ్జి డా..విజయచంద్ర పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ ఇటువంటి పిల్లలకు తగిన సహాయ సహకారాన్ని అందిచాలని, గ్రామీణ ప్రాంతాల్లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు... మానసిక వికలాంగులకు సంస్థ చేస్తున్న సేవలను కొనియాడారు.ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు న్యాయమూర్తి డా..విజయచంద్ర స్వీట్స్, ఫ్రూట్స్ పంపిణీ చేసారు.... కార్యక్రమంలో వ్యవస్థాపకులు బొజంకి సన్యాసిరావు, సీనియర్ న్యాయవాదులు జి మహేష్, సిహెచ్. ఆర్.సి.పి.ప్రసాద్, వై.జి.నాయుడు, డి.శ్రీనివాస్, ఎన్.శ్రీరామ మూర్తి, సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాగవంశం కార్పొరేషన్ సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్న విక్రమ్



**విజయనగరం టౌన్, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాగవంశం కార్పొరేషన్ చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకార మహోత్సవం గురువారం విజయవాడలోని గొల్లపూడి బిసి భవన్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొండా ఉమా ముఖ్య అతిథిగా హాజరై చైర్మన్, సభ్యులకు ప్రమాణ స్వీకారం నిర్వహించారు. కార్యక్రమంలో భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తనయుడు గంటా రవితేజ, విజయనగరం జిల్లా జనసేన నాయకుడు అవనాపు విక్రమ్ అతిథులుగా పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల నుంచి వచ్చిన నాగవంశ పెద్దలు, నాయకులు, సోదరులు, సోదరీమణుల సమక్షంలో ఈ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. నాగవంశం కార్పొరేషన్ చైర్మన్, సభ్యులుగా బాధ్యతలు స్వీకరించిన వారికి అవనాపు విక్రమ్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో జనసేన అధ్యక్షుని రాజకీయ కార్యదర్శి& ఎమ్మెల్సీ పి.హరిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి మాట్లాడారు.

# ఆపదలో ఆదుకోవటమే "మాధవసేవ"

## - ఔషధ నియంత్రణధికారి అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్



**శ్రీకాకుళం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆపదలో ఉండేవారిని ఆదుకోవటమే "మాధవసేవ" అని, శ్రీకాకుళం ఔషధ నియంత్రణ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం వేకువన స్థానిక నిరస్రాయుల భవనంలో నివాసకులకు, వలస వచ్చి ఇక్కడ తలదాచుకుంటున్న కుటుంబాలకు, ఔషధ నియంత్రణ అధికారి అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ దుప్పట్లను, ఆహార పొట్లాలను అందించారు. అనంతరం మాట్లాడుతూ మా అన్నయ్య ఎం.విజయభాస్కర్ జ్ఞాపకార్థం, ఆయన జన్మదినం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని, జనవారధి సర్వీస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా. తొత్తడి. మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించామన్నారు. పేదల నైట్ షెల్టర్ కథనాలను పలు పత్రికలలో చూస్తున్నానని, అందులో భాగముగా కొంతమంది వీరికి సహాయం చేయాలనే దృక్పథంతో, జన్మదిన వేడుకలు, పెళ్లిరోజు వేడుకలు, వర్ధంతి వేడుకలు, ఇతరాత్ర వేడుకలను ఇక్కడ కుటుంబసభ్యులతో జరుపుకోవటం ఆనందదాయకమని, ఆ రూపంలో నైనా, వీరికి ఆహారంతోపాటుగా, వైద్యసేవలు, ఉచితమందులు, ఓతరయాత్ర అవసరాలు తీరుతున్నాయని, ప్రతీఒక్కరూ వేడుకలకు ఒక వేదికగా నిరాశ్రయుల భవనంలో జరుపుకొని, వారి సంతోషానికి కారకులవుదామని పిలుపునిచ్చారు. డా. తొత్తడి. మణికంఠ మాట్లాడుతూ చలితీవ్రత ఎక్కువగా ఉన్నందున నగరంలో పలుచోట్ల దుప్పట్లను పంపిణీ చేశామని, జనవారధి సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో సేవలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనవారిది సర్వీస్ సొసైటీ, జిల్లా అధ్యక్షులు కిల్లారి. వెంకటరమణ, ఉపాధ్యక్షులు జాడ. సాయి, కార్యదర్శి కొమ్మన. శివప్రసాద్, వెల్కమ్ ఫౌండేషన్ దాలిబాబు, లయన్స్ క్లబ్ సెంట్రల్ ఉపాధ్యక్షులు ఉర్లాం. శివతేజ, అవయవ దాన మోటివేషన్ పర్సన్ తిర్లంగి.రమేష్, షెల్టర్ నిస్సహాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రులతో గులోనా..



**శ్రీకాకుళం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** కేంద్ర సాంస్కృతిక పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తో కూడి కలుసుకున్న కళింగాంధ్ర సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు, స్వామి వివేకానంద జాతీయ అవార్డు గ్రహీత గురుగుబెల్లి లోకనాథం, సీనియర్ ఐఏఎస్ అధికారి శ్రీకేష్ లత్కర్, పార్లమెంటరీ కార్యదర్శి నౌపడ సత్యనారాయణ, కిల్లంశెట్టి శ్రీనివాస్, చిత్రంలో ఉన్నారు.

# క్రీడామైదానం అభివృద్ధి చేస్తా

## : ఎమ్మెల్యే ఎంజిఆర్



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టిలో క్రీడా మైదానం అభివృద్ధికి సహకరిస్తారని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు హామీ ఇచ్చారు. గురువారం మెళియాపుట్టి యువకులు, నాయకులు కలిసి ఎమ్మెల్యేకు గ్రామ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. క్రీడా మైదానం అభివృద్ధికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుతో మాట్లాడి ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయించి క్రీడా మైదానం అభివృద్ధి చేయిస్తామన్నారు.. అలాగే పొందర కులస్థులకు అష్ట ప్రహరి(హరే రామ హరే కృష్ణ) నామ సంకీర్తన నిర్వహణకు స్థలం భవనము మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అనపాన రాజశేఖర్ రెడ్డి, గాలి నాగేశు, గాలి శంకర్, సర్పంచ్ ప్రతినిధి రేఖానవాసు, మాలతి శ్రీధర్, సలాన శరత్ కుమార్, బృందావన్ ,మనీ, గాలి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వాలీబాల్ శిక్షణ ప్రారంభం..



**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గవర్నమెంట్ హై స్కూల్ లో స్కూల్ గేమ్స్ అండర్ 14 వాలీబాల్ గర్ల్స్ జట్టు కి కోచింగ్ క్యాంపు నిర్వహించడం జరుగుతుంది. ఈ జట్టు రాష్ట్ర స్థాయి అండర్ 14 స్కూల్ గేమ్స్ నెల్లూరు జిల్లా లోని బుచ్చిరెడ్డి పాలెం లో 11 వ తేదీ నుండి 13 వరకు జరుగు బోవు టోర్నమెంట్ లో పాల్గొంటారు. వాలీబాల్ శిక్షణ శిభిరం పర్యవేక్షణ కి జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్ అడ్వైసర్ పి సుందరరావు, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ ఎం సాంబమూర్తి జిల్లా pets &SAPE అసోసియేషన్ సెక్రటరీ ఎం వి రమణ గవర్నమెంట్ హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయలు పి. వెంకట్రావు వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ వై. పోలీనాయుడు వాలీబాల్ అసోసియేషన్ సెక్రటరీ పి రామచంద్రుడు ఆర్గనైజయింగ్ సెక్రటరీ ఎన్. వి రమణ, సతీష్, రవి ఉపాధ్యాయలు సాయి శ్రీనివాస్, రూపావతి రాజేంద్ర గా పాలుగోన్నారు

# పేదలకు అన్నదానం

**సరుబుజ్జిలి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణానికి చెందిన కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆమదాలవలస మండలం శ్రీహరిపురం గ్రామానికి చెందిన చింతాడ రవికుమార్, నీరజ దంపతుల కుమార్తె మాన్విత పుట్టినరోజు సందర్భంగా గురువారం పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమదాలవలలో 40 మంది అనాధలకు, వృద్ధులకు, వికలాంగులకు అన్న ప్రసాదం వితరణ చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చిన రవికుమార్ దంపతులకు కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి చిన్ను ధన్యవాదములు తెలియజేశారు. సమాజ సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బైరి రాము, లింగిబేరి ఆనంద్, బొడ్డేపల్లి చంద్రశేఖర్ పాల్గొన్నారు.



# రెట్టింపు పెరిగిన ట్రాక్టర్ గ్రావెల్ ధర

## - భవన నిర్మాణ యజమానులు గగ్గోలు

రావికమతం డిసెంబర్4 మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇసుక ఉచితమని ప్రకటించడంతో సంబర పడ్డామని అయితే ఈ ఆనందం ఎంతోకాలం నిలవలేదని భవన నిర్మాణ యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భవన నిర్మాణ సమయంలో పునాదులు నిర్మాణానికి ఉపయోగించే రాయి, గ్రావెల్ కు ఒక ట్రాక్టర్ లోడుకు 410 రూపాయలు సీనరేజ్ చెల్లించి పట్టుకెల్లాలని ఏ ఎం ఆర్ ఇండియా లిమిటెడ్ షరతు విధిస్తుందని దీంతో ఒక ట్రాక్టర్ లోడ్ గ్రావెల్ 900 రూపాయలకు పెరిగింది అని పలువురు భవన నిర్మాణ యజమానులు తెలిపారు. ఇంటి నిర్మాణానికి ఇసుకకు సరి సమానంగా పునాదులు కప్పడానికి గ్రావెల్ అవసరమవుతుందన్నారు. ఇసుక కొనుగోలు లో మిగిలిన డబ్బులు గ్రావెల్ రూపంలో ఖర్చు అవుతుందని ఇళ్ల నిర్మాణ యజమానులు వాపోయారు. ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి గ్రావెల్ ధరలు తగ్గేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జవహర్ నవోదయ నమూనా పరీక్ష



**శ్రీకాకుళం, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** కేంద్ర పౌర విమానయన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు చేపట్టిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ఎర్రన్న విద్యా సంకల్పంలో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశాలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు నమూన పరీక్షను ఈ నెల 7వ తేదీన నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్ ను గురువారం నాడు నిర్వాహకులు విడుదల చేశారు. నవోదయ పాఠశాల ప్రవేశం కొరకు ప్రధాన పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించేందుకు, చిన్న వయస్సులో పోటీ పరీక్షలపై భయాన్ని తొలగించేందుకు ఈ నమూనా పరీక్ష దోహదం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నెల 7వ తేదీన శ్రీకాకుళం పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు సమీప ప్రాంతాల్లో ప్రధాన పరీక్షకు తీసిపోని స్థాయిలో అదే సమయ పాలన, ప్రశ్నాపత్ర సరళితో ఈ నమూనా పరీక్ష జరగనుందని తెలిపారు. ఇందుకోసం https://www.yvssrikakulam.live/navodaya-registration వెబ్ సైట్ లో ముందుగా విద్యార్థులు వారి వివరాలు నమోదు చేసి రిజిస్టర్ అవ్వాలని అన్నారు. రిజిస్టర్ అయిన విద్యార్థులు వెబ్ సైట్ నుండి హాల్ టికెట్ పొంది కేటాయించిన పరీక్షా కేంద్రాల్లో 7వ తేదీ ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు హాజరవ్వాలని, 11:30కు పరీక్ష ప్రారంభం అవుతుందని స్పష్టం చేశారు. ఇందుకోసం శ్రీకాకుళం గొంటి వీధిలో గల విద్యాధరి కళాశాల, పాతపట్నం కోర్టు దగ్గర గల మహేంద్ర జూనియర్ కళాశాల, పలాస ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక శివాజీ నగర్ మధర్ థెరిసా విద్యాలయం, టెక్కలిలో శ్రీ విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల, సోంపేట పాత ఎస్బిఐ వీధిలో వి.వి.కే శిశు మందిర్ హై స్కూల్ లలో పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మరి కొద్ది రోజుల్లో జరగనున్న నవోదయ పాఠశాలల ప్రవేశ పరీక్షకు ఎక్కువ మంది విద్యార్థులు ప్రయత్నిస్తున్న నేపథ్యంలో వారి సన్నద్ధతకు మరింత తోడ్పాటు అందించే విధంగా ఈ నమూనా పరీక్షను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. శ్రీకాకుళం జిల్లాకు చెందిన విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకుని భవిష్యత్ పరీక్షలో మంచి ఫలితాలు సాధించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు.

## మహాసభల జయప్రదం చేయండి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు పిలుపు




అచ్చుతాపురం డీసంబర్ 4 మేజర్ న్యూస్..సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు డిసెంబర్ 31 నుంచి విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా అనకాపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ప్రచార జాత అచ్చుతాపురం ఎస్సీ జడ్డు ప్రాంతాల్లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రం విశాఖపట్నంలో సిఐటియు ఏర్పడిన తర్వాత జరుగుతున్న మొట్టమొదటి చారిత్రాత్మక అఖిలభారత మహాసభలను యావన్మంది కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలో కార్మికుల సమస్యలపై అకుంఠిత దీక్షతో పోరాడుతున్న సిఐటియు మహాసభలు ఈ ప్రాంతంలో జరగటం ఈ ప్రాంత పోరాటాలకే వెన్నుదన్నుగా నిలుస్తాయని అన్నారు. అనకాపల్లి జిల్లాలో పారిశ్రామిక వాడల్లో కార్మిక హక్కులకై , ఉద్యోగ భద్రతకై సిఐటియు పోరాడుతుందన్నారు. స్కీం వర్కర్ల సమస్యలపై కనీస వేతనాల అమలకై అసంఘటితరంగ కార్మికులకు సిఐటియు ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు. 2026 జనవరి 4న విశాఖపట్నంలో లక్షలాది మందితోజరుగు కార్మిక ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ బహిరంగ సభలో దేశంలోనే ఆదర్శంగా ఉన్న కేరళ రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ తో పాటు అఖిలభారత నాయకత్వం పాల్గొంటున్నారన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రీ అప్పారావు, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కె సోము నాయుడు, ఆటో యూనియన్ ముఠావర్కర్స్ యూనియన్ నాయకులు గుంటూరు శీను, అప్పారావు, దర్గా ,సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం రైతు పక్షాన నిలబడి రైతుబజారు ఏర్పాటు చేయాలి

### - ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్




**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** కూటమి ప్రభుత్వంలో నాయకులు, పాలకులు రైతుల పక్షాన నిలబడి రైతుబజారు ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ కొణతాల హరినాథ్ బాబు డిమాండ్ చేశారు. స్థానిక నెహ్రూ చౌక్ సెంటర్లో ఆమ్ ఆద్మీ పార్టీ రైతు బజారు అనకాపల్లిలో ఏర్పాటు చేయాలని నిరాహార దీక్ష నేటికీ ఆరవ రోజుకు చేరుకుంది. కొంతమంది దళారులు రైతు బజారు పెట్టనివ్వకుండా అడ్డుకుంటున్నారని, రైతుల వద్ద తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అమ్ముకోవడం అలవాటు పడిపోయిన దళారులు రైతు బజారు పెట్టనివ్వకుండా గత 20 ఏళ్లుగా అడ్డుకుంటూ ఉన్నారన్నారు. రైతు బజార్ ఏర్పాటు జరిగిపోతే నేరుగా ప్రజలు రైతుల వద్దకు వెళ్లి కూరగాయలు కొంటారని అప్పుడు రైతుని మోసం చేయడం జరగదని ముందే రైతు బజారు పెట్టకుండా ఆపేస్తే బాగుంటదని కొంతమంది దళారులు చాలా ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కూటమి నాయకులు ఆ దళారుల మాట వినకుండా రైతు పక్షాన నిలబడి రైతుబజారు ఏర్పాటు చేయాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తూ కోరుతుందన్నారు. రైతు బజారు కోసం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేయమని ముఖ్యమంత్రిని కోరాలని, ఐదు కోట్లలో రెండు కోట్లతో రైతు బజారు మూడు కోట్లతో రైతు అమ్మగా మిగిలినటువంటి కూరగాయలు కోల్డ్ స్టోరేజ్ లో దాచుకోవడానికి వీలుగా కోల్డ్ స్టోరేజ్ నిర్మించాలని, రైతును మనం కాపాడితే రైతు మన దేశాన్ని కాపాడుతాడు కాబట్టి స్థానిక నాయకులు తక్షణమే ప్రభుత్వాన్ని ఐదు కోట్లకి డిమాండ్ చేయాలని కోరారు. రైతు బజార్ ఏర్పాటు చేయాలని ఆరవ రోజు నిరాహార దీక్ష శిబిరంలో అబ్దుల్ కలాం సేవా సంఘం వ్యవస్థాపక చైర్మన్ ఆళ్ల ప్రవీణ్ కుమార్, ఆమ్ ఆద్మీ కార్యకర్త అడ్లబోయిన నారాయణరావు, గొర్లి వెంకటేశ్వర, ఎం విజయ శంకర్ తదితరులు ఈ ఆరవ రోజు దీక్షలో పాల్గొన్నారు.

## సిమెంట్ రోడ్డుకు జడ్పీటిసి పి. స్వామి సత్యనారాయణ శంకుస్థాపన



**మునగపాక, నవంబర్ 4, మేజర్న్యూస్:** మండలంలో మునగపాక నుండి అరబుపాలెం వెళ్లే దారిలో సిమెంట్ రోడ్డునకు జడ్పీటిసి పెంటకోట స్వామి సత్యనారాయణ గురువారం పూజా పనులతో ప్రారంభించారు, జడ్పీటిసి నిధులు నుండి నాలుగు లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి ప్రారంభించారు, ఆడారి దానయ్య కల్లాల దగ్గర ఈ ప్రాంత ప్రజలకు,రైతులకు, రవాణాకు ఇబ్బందులు పడడంతో సమస్యను జడ్పీటిసి కి తెలియజేయగా వచ్చిన నిధుల నుండి సిమెంట్ రోడ్ వెయిటకు హామీ ఇచ్చి, గురువారం రోడ్డు వెయ్యటానికి పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో ఓరుగంటి భాస్కరరావు,ఆడారి సూరిబాబు, రమణబాబు, ఉగ్ర శ్రీను, సూరప్పారావు, బుద్ధ గోవిందా అప్పారావు, వేగి రమణ, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## చల్లా కృష్ణవేణికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సత్కరించారు



**వి మాడుగుల, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** ఇటీవలే కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్గా దేవరపల్లి మండలం రైవాడ గ్రామానికి చెందిన చల్లా నానాజీ కృష్ణవేణి కి అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం నాయకులు యాదవ సంఘం సోదరులు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో చల్లా నానాజీ అనకాపల్లి జిల్లా యాదవ సంఘం అధ్యక్షులు బర్నికాన బాబురావు ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు గౌరవ అధ్యక్షులు బర్నికాన నరసింహమూర్తి నియోజకవర్గ అధ్యక్షులు మొల్లి సన్నిబాబు ఉపాధ్యక్షులు ఎలమంచిలి ధర్మారావు మాడుగుల మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ప్రధాన కార్యదర్శి కోన నాగేశ్వరరావు నియోజవర్గ నాలుగు మండలాల యాదవ సంఘం నాయకులు జిల్లా నాయకులు తదితరులు ఘనంగా సత్కరించారు.

## హెరిటేజ్ డైరీలో పాడి రైతు అప్పు తీసుకుంటే ఆ పాడి రైతే మరణిస్తే అప్పు చెల్లించవసరం లేదు



**అచ్చుతాపురం, డీసంబర్ 4, మేజర్న్యూస్:** అచ్యుతాపురం మండలం ఏం జగన్నాథపురం గ్రామంలో హెరిటేజ్ డైరీ కి పాలు సరఫరా చేస్తున్న పాడి రైతు లోను తీసుకోవడం జరిగింది ఆ రైతు పేరు పోలినాటి ఎర్రి నాయుడు లోను తీసుకున్న నెల తర్వాత ఆయన మరణించారు ఆ రైతు రెండు వాయిదాలు మాత్రమే చెల్లించడం జరిగింది పూర్తిగా ఆ లోనును( అప్పు) హెరిటేజ్ డైరీ పూర్తిగా ఆ లోను భరించడం జరిగింది ఆ రైతు కుటుంబానికి వెంటనే హెరిటేజ్ డైరీ (అప్పు )చెల్లించవసరం లేదని తెలివిపరిచింది హెరిటేజ్ డైరీ పాడి రైతులకు ఎప్పుడు కూడా అండగా ఉంటుందని హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు తెలిపారు ఈ కార్యక్రమంలో బి నాగేశ్వరరావు బి బాబురావు పి నూక రత్నం పి రాంబాబు కె సత్య రావు జి చిన్న రమణ జి రామకృష్ణ మొదలైన రైతులు పాల్గొన్నారు.

## సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి




**నక్కపల్లి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** సిఐటియు అఖిలభారత 18వ మహాసభలు 2025 డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరుగుతున్నాయి. ఈ మహాసభలకు సంబంధించిన గోడ పత్రికను నక్కపల్లి సిఐటియు కార్యాలయం వద్ద గురువారము ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్ మాట్లాడుతూ సిఐటియు ఏర్పడిన తర్వాత మొట్టమొదటిసారి ఆంధ్ర రాష్ట్రంలో అది మన విశాఖపట్నంలో ఈ మహాసభలు చారిత్రాత్మకంగా జరుగుతున్నాయని, ఈ మహాసభలకు పెద్ద ఎత్తున కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. దేశంలో కార్మిక సమస్యల పైన నిత్యం అలుపెరుగని పోరాటాలు చేస్తున్నదని,కార్మిక సమస్యలపై కఠోర దీక్షతో పోరాడుతున్న కార్మికులకు అండదండగా సిఐటియు నిలుస్తుంది అని అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ కార్మిక చట్టాలను రద్దుచేస్తూ లేబర్ కోడ్స్ ని తీసుకొచ్చి కార్మికుల్ని ,వారి యొక్క శ్రమను నిలువు దోపిడీ చేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నటువంటి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలు కు వ్యతిరేకంగా పోరాడుతున్న ఈ తరుణంలో మన ప్రాంతంలో జరుగుతున్న ఈ మహాసభలకు చాలా ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇసరపు నాగేశ్వరరావు, బర్నికాన రాము, గునుపల్లి సింహాద్రి, చొప్పా శ్రీనుదుర్గ, కొర్ర సంతోష్, రాజు ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# తెలికిపెంట రామాలయానికి నిధులు మంజూరు

### - ఫలించిన ఎమ్మెల్యే కూన రవికుమార్ కృషి

**సరుబుజ్జి, డిసెంబర్ 4, మేజర్న్యూస్:** సరుబుజ్జిలి మండలం తెలికిపెంట గ్రామంలో గ్రామస్తులు రామాలయాన్ని నిర్మిస్తున్నారు. ఈ రామాలయ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి తగిన సహకారం కావాలని టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నందివాడ గోవిందరావు, గ్రామస్తులంతా కలిసి ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ని కలిసి రామాలయం విన్నవించారు. గ్రామస్తుల కోరిక మేరకు రామాలయం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి సహకారం రావాలని ఎమ్మెల్యే రవికుమార్ సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో దేవాలయం నిర్మాణానికి ప్రభుత్వం నుంచి 40 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే కార్యాలయం నుంచి గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ నిధుల మంజూరుకు సహకరించిన సీఎం చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్యే కూన రవికుమార్ కు తెలికిపెంట గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## విలు విద్యా లో రజిత పథకం సాధించిన విద్యార్థులకు అభినందించిన : జిల్లా కలెక్టర్



**పాడేరు, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ కార్యాలయంలో ఈరోజు ఉదయం అల్లూరి జిల్లాకు సంబంధించినవిలు విద్యా 42వ ఎన్ టి పి సి సబ్ జూనియర్ జాతీయ విలువిద్యా పోటీలలో రజిత పథకం సాధించిన విద్యార్థులు ప్రిన్సిపల్, వారి కోచ్ లతో, కలిసి తో కలిసి మర్యాదపూర్వకంగా జిల్లా కలెక్టర్ ఏఎస్. దినేష్ కుమార్‌ను కలిసి మన జిల్లాకు సంబంధించిన అవార్డ్స్ వివరాలను తెలియజేశారు. అనంతరం 42వ NTPC సబ్ జూనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని టీమ్ విభాగంలో రజత పతకాలు సాధించిన గిరిజన విలువిద్య క్రీడాకారులు మొదమాంబ స్కూల్ లో 10వ తరగతి చదువుతున్న సిహెచ్. మోహిత్ సాయి, అరకు స్పోర్ట్స్ స్కూల్ లో 7వ తరగతి చదువుతున్న వి.లలిత్ సాయి తేజ, DSDO జగన్మోహన్ కోచ్ లు అడపా సుధాకర్ నాయుడు, లకే సూరిబాబు, మరియు మొదమాంబ స్కూల్ ప్రిన్సిపల్ నాగమణి కలెక్టర్‌ని కలసి ఈ నెల 10వ తారీకు నుంచి 18వ తారీకు వరకు హైదరాబాద్ లో జరగబోయే 32వ సీనియర్ జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే గిరిజన క్రీడాకారులు అల్లూరి ఆర్చరీ అకాడమీ పాడేరు లో శిక్షణ పొందుతున్న సొలగం సాంబ శివ, సి హిచ్ మోహిత్ సాయి, సోడే దేశయ్య మరియు అల్లూరి ఆర్చరీ అకాడమీ ఫౌండర్ & కోచ్ అడపా సుధాకర్ నాయుడు కలెక్టర్ వారిని కలిసి ఆర్థిక సహాయం కోసం విన్నవించడం జరిగిందన్నారు. అందుకు జిల్లా కలెక్టర్ వారు సానుకూలంగా స్పందించి మన రాష్ట్రానికి, మన జిల్లా కు, మీరు చదివే స్కూలుకు, మీ తల్లిదండ్రులకు, మరియు మీ గురువులకు మంచి పేరు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో DSDO జగన్మోహన్, కోచ్ లు అడపా సుధాకర్ నాయుడు, లకే సూరిబాబు, మరియు మొదమాంబ స్కూల్ ప్రిన్సిపల్ నాగమణి కలెక్టర్‌ని కలిశారు.

## అయ్యప్ప స్వామి దర్శించుకుని తిరుపతి వెళుతున్న అయ్యప్ప స్వాములు



సరుబుజ్జిలి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ ఆమదాలవలస నుండి శబరిమల ఒకటో తేదీన బయలుదేరిన అయ్యప్ప స్వాములు పంబా నదిలో స్నానం చేసి శబరిమలలో వెలసిన అయ్యప్ప స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని గురువారం ఎర్నాకులంలో బయలుదేరి తిరుపతిలో వెలసిన వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి వెళుతున్నారు. శుక్రవారం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పలు పుణ్యక్షేత్రాలు దర్శించుకుని వస్తారని ఆమదాలవలస అయ్యప్ప స్వామి దేవాలయం నిర్మాణ కర్త తమ్మినేని విద్యాసాగర్ (తంబి) తెలిపారు. ఈ దర్శన కార్యక్రమంలో సిల్లా మల్లికార్జునరావు స్వామి, అన్నెపు సురేష్ స్వామి, నాగరాజు స్వామి, ముద్దాడ గోవిందరావు స్వామి, కె.వి.రమణమూర్తి స్వామి, రేగాన సత్యనారాయణ స్వామి, వెంకన్న స్వామి, గోండు రమణమూర్తి స్వామి, వెంకటరమణ స్వామి ఉన్నారు.

## జేఏసీ సత్యా గ్రహ యాత్ర ప్రారంభం..



**దుంబ్రిగుడ, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** మండలంలోని కొర్రాయి పంచాయితీ తోట వలస గ్రామంలో సత్యా గ్రహ యాత్ర జేఏసీ కన్వీనర్ సమర్ధి గోపాల్ ఆధ్వర్యంలో సత్యా గ్రహ యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు యాత్రలో భాగంగా గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమాజంలో జరుగుతున్నటువంటి అన్యాయాలను, సమస్యలను గురించి గ్రామస్తులకు తెలియపరిచారు. ప్రధానంగా మన్య ప్రాంతంలో జరుగుతున్న హైడ్రోప్రోవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని, మన ఉద్యోగాలు మనకు రావడానికి ఉద్యోగ నియామకాలు చట్టం చేయాలని, అక్రమంగా సొరబాటు చేసిన గిరిజన నేతరులు ఉపాధ్యాయులను వెనక్కి పంపించి స్థానిక ఆదివాసి ఉపాధ్యాయులతో భర్తీ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని జేఏసీ అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టెక్నాలజీకి 20 వసంతాల వేడుక

**- ఆమదాలవలస ఇమ్మాన్యుయేల్ కంప్యూటర్స్ వార్షికోత్సవం సందడి**




**ఆమదాలవలస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస పట్టణంలోని పోలీస్‌స్టేషన్ ఎదురుగా ఉన్న కంప్యూటర్ విద్యా సంస్థ ఇమ్మానుయేల్ కంప్యూటర్స్ 20వ వార్షికోత్సవ వేడుకలు గురువారం పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థలో గత ఇరవై ఏళ్లుగా కంప్యూటర్ విద్య అభ్యసించిన పూర్వ విద్యార్థులు, ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు, పేరెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీవీఈఓ సురేష్ కుమార్, ఆమదాలవలస గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్యాంసుందర్, ఎస్‌వీఎస్ స్కూల్ ప్రిన్సిపాల్ పి. ప్రతాప్, సామాజిక సేవకులు రాంప్రసాద్ హాజరయ్యారు. అదేవిధంగా ఇన్‌స్టాగ్రామ్ సెలెబ్రిటీలు ప్రియాంక, శంకర్ పాల్గొని విద్యార్థులను అభినందించారు. విశేషంగా, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ముఖ్య అతిథులు ముందుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు భవిష్యత్తు దిశలో కంప్యూటర్ విద్య ప్రాముఖ్యతపై ఉపన్యాసాలు అందించారు. అనంతరం అతిథులందరికీ సన్మానం నిర్వహించగా, ఇమ్మానుయేల్ కంప్యూటర్స్ మేనేజ్మెంట్ తరపున పొన్నాడ విజయ్, అఖిల దుశాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు విశేష ఆకర్షణగా నిలిచాయి. పెద్దలు-పిల్లలు తేడా లేకుండా అందరూ పాల్గొని డాన్స్, వినోద కార్యక్రమాలతో ఎంజాయ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, పేరెంట్స్, అతిథులందరికీ ఇమ్మానుయేల్ కంప్యూటర్స్ మేనేజ్‌మెంట్ ధన్యవాదాలు తెలిపారు.

## అరకులోయ శిబిరంలో 25 యూనిట్ల రక్తం దానం



**అరకులోయ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ఏఎస్.దినేష్ కుమార్ ఆదేశాల మేరకు అరకులోయలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు.స్థానిక మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రత్యేక రక్తదాన శిబిరంలో ప్రభుత్వ ఉద్యోగులు,విద్యార్థులు, గిరిజనులు రక్తాన్ని దానం చేశారు.ఎటువంటి హంగు ఆర్భాటాలు లేకుండా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో దాతలు 25 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.ఈ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాన్ని వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల సమక్షంలో స్థానిక తహసీల్దార్ కె.కుమారస్వామి రిబ్బన్ కట్ చేసి లాంచనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్.గంగరాజు మాట్లాడుతూ అల్లూరి జిల్లాలో రక్తపు నిల్వలు పెంచేందుకు రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా అనేకమంది గర్భిణీలు,బాలింతలు, సికిల్ సెల్ ఎనీమియా రోగులు రక్తహీనతతో బాధపడుతున్న దృష్ట్యా భారీగా రక్తాన్ని సేకరించే పనిలో పడ్డట్టు ఆయన తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో తాము సేకరించిన రక్తం బాధితులకు ఉపయోగపడుతుందని భావించి రక్తదానంపై ఓ పక్క విస్తృతంగా ప్రచారం చేస్తూ, మరోపక్క ప్రజలందరికీ అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని పిలుపునిస్తున్నామన్నారు. అపోహలను విడనాడి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని ఆయన సూచించారు. జిల్లాలోని అన్ని మండలాల అధికారులు రక్తదాన శిబిరాన్ని ప్రోత్సహించి శిబిరాలు నిర్వహించాలని, రక్తదాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఆయన కోరారు.జిల్లాలో జిజిహెచ్ పాడేరు ఆసుపత్రిలో రోగులకు ఉచితంగా అత్యవసర సమయంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా రక్తం అందించబడుతుందని రెడ్ క్రాస్ సొసైటీ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలంతా రెడ్ క్రాస్ సొసైటీ కి సహకారం అందించాలని, అధికారులు ప్రోత్సహించాలని ఎస్.గంగరాజు కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి,మండల విద్యాశాఖ అధికారి వంతల.త్రినాధరావు, ఈ వో పి ఆర్ డి, సత్యనారాయణ,మండల గిరిజన సంక్షేమశాఖ సహాయ అధికారి వెంకటరమణ, డిప్యూటీ తహసీల్దార్ గోవింద్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకరరావు,కళాశాల హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ వైకుంఠ రావు, డాక్టర్ రాఘవేంద్ర,రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి సూర్యారావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాట్రన్ మెంబర్ బోర్రా. నాగరాజు,జిల్లా సభ్యులు టి. ప్రసాద్ నాయుడు,పలు ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెంబూరు లో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం

**నందిగామ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలం కాపు తెంబూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆత్మ నిర్భర్ భారత్ కార్యక్రమం బీజేపీ నందిగాం మండల అధ్యక్షులు కామరాజు, యువ నాయకులు చింతాడ శ్రీనివాస్, మహిళా నాయకురాలు పోలకి కృష్ణవేణి ఆధ్వర్యంలో స్వదేశీ వస్తువుల వాడకం పై పిల్లలకు అవగాహన కల్పించడం జరిగింది.ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజస్వరావు హాజరయ్యారు. వారితోపాటు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పూడి తిరుపతిరావు, అట్టాడ రవిబాబ్జి, అన్నెపు ఉమా మహేష్, టెక్కలి మండలం అధ్యక్షులు మరియు కోటబొమ్మాళి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జర్జాన రాంజీ, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బ్యాంకు ఖాతాదారులకు జీవిత భీమా చెక్కు పంపిణీ



**దేవరాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** తమ బ్యాంకులో ఖాతా కలిగిన ప్రతి ఒక్కరు జీవిత భీమా పథకం వర్తింప జేస్తామని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎం అలమండ బ్రాంచి మేనేజరు రవి కిరణ్ పేర్కొన్నారు. ఏడాదికి పీఎం ఎస్బీవై పథకం కింద కేవలం రూ.20 చెల్లించినా, అదే విధంగా పీఎంజెజెబీవై పథకం కింద ఏడాదికి రూ. 436లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఇలా చెల్లించిన వ్యక్తి సహజంగా మరణిస్తే రూ.2 లక్షలు భీమా నగదుని వారి కుటుంబానికి అందజేస్తామన్నారు. రూపేయ్, ఏటీఎం కార్డు వినియోగించే బ్యాంకు ఖాతాదారుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 2 లక్షల ప్రమాద భీమా వస్తుందన్నారు. మండలంలోని ముషిడిపల్లికి చెందిన గురే రాము అనే బ్యాంకు ఖాతాదారురాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆమెకు భీమా పథకం వర్తించడంతో రూ. 2 లక్షల భీమా చెక్కుని ఆమె భర్తకు బ్యాంకులో అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంటు మేనేజరు బి. కిషోర్రెడ్డి, ఎస్ఎస్ ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లు గణేష్, అప్పారావుతో పాటు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇటుకల బట్టీ యజమానులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**: తాసిల్దార్ అంబేద్కర్**

రావికమతం డిసెంబర్ 4 మేజర్ న్యూస్ : మండలంలో కొనసాగుతున్న 8 ఇటుక బట్టీ యజమానులు ఏడు రోజుల్లోగా విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తాసిల్దార్ అంబేద్కర్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇటికల బట్టీ యజమానులు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వద్ద రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు దీని నకలు



కార్యాలయానికి సమర్పించాలని చెప్పారు. నివాస ప్రాంతాలకు ఒక కిలోమీటర్, వ్యవసాయ క్షేత్రాలుకు 100 మీటర్లు, నదులు, గెడ్డలకు 100 మీటర్లు , జాతీయ రహదారికి 200 మీటర్లు, గ్రామ పరిధిలో రోడ్లకు 25 మీటర్లు దూరం గా ఉండే విధంగా ఇటుక బట్టీని ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇటుకుల తయారీకి ఉపయోగించే మట్టికి విధిగా భూగర్భ గనుల శాఖకు సీనరేజ్ చెల్లించాలని వివరించారు దీనికోసం ముందుగా సంబంధిత శాఖ నుంచి అనుమతి తీసుకోవాలన్నారు. ఈ నిబంధనలు అతిక్రమించిన యెడల కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీ



దేవరాపల్లి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్ : బాల్య వివాహ రహిత ముక్తి భారత్ 100 డేస్ స్పెషల్ కాంపియన్ దేవరాపల్లి హై స్కూల్ లో గురువారం ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఉమా, దేవరాపల్లి- 1 మహిళా పోలీస్ సంధ్యారాణి ఆధ్వర్యంలో జరిగింది. స్కూల్ సిబ్బంది తో బాల్య వివాహరహిత భారతదేశంగా ఉండాలని అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. అలాగే ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో సిబ్బంది, మండల సిబ్బందితో కలిసి అంగన్వాడి సూపర్వైజర్స్, టీచర్స్ తో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కళ్యాణ్ వర ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం పరిపాలన అధికారి జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలి



**- శాంతి భద్రతలపై పోలీసులకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆదేశంలి**

**నర్సీపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణపై గురువారం స్థానిక స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో గౌరవ ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ శ్రీ చింతకాయల అయ్యన్నపాత్రుడు పోలీస్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ, పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు మరియు వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ సమయంలో సామాన్యులకు అసౌకర్యం కలగకుండా చూడాలని, అలాగే పట్టణంలో శాంతి భద్రతల విషయంలో కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో నర్సీపట్నం డిఎస్పీ శ్రీనివాస్, టౌన్ సిఐ గఫూర్, రూరల్ సిఐ రేవతమ్మ, 25 వ వార్డు కౌన్సిలర్ చింతకాయల రాజేష్, ఎస్సైలు రాజారావు, దామోదర్ పాల్గొన్నారు.

# జూన్ నెలలో బదిలీయైన ఉపాధ్యాయులను రిలీవ్ చేయాలి

**: యూటీఎఫ్**



**అనకాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** జిల్లా ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) నాయకులు, అనకాపల్లి జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడుని గురువారం కలిసి పలు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు మెమోరాండం ఇచ్చారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయ్ మాట్లాడుతూ ఈ సంవత్సరం జూన్ నెలలో బదిలీ అయ్యి, ఇంకా పాత పాఠశాలలోనే పనిచేస్తూన్న 51 మంది హిందీ టీచర్లను రిలీవ్ చేయుటకు తగు ప్రపోజల్స్ రాష్ట్ర విద్యాశాఖ అధికారులకు పంపాలని కోరారు. ప్రభుత్వం నియమించే అకడమిక్ ఇన్స్ట్రక్టర్లను రిలీవ్ కాకుండా ఉన్న హిందీ టీచర్ల స్థానంలో నియమించి సదరు హిందీ టీచర్లను ట్రాన్స్ఫర్ పొందిన కొత్త ప్రదేశాలకు పంపాలని కోరారు. పదవ తరగతి వందరోజుల ప్రణాళికలో భాగంగా సెలవు దినాల్లో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని చెప్పడం సరికాదని, ఆ తరగతులను నిలుపుదల చేసి, వాటిని పనిదినాల్లో సర్దుబాటు చేయాలని కోరారు. ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులు సెలవులు తీసుకునే విషయంలో ఇబ్బందులు పడుతున్నారని, అలాగే పలు హైస్కూల్లో రోల్ పెరిగినందున సరిపడని సబ్జెక్ట్ టీచర్ల కొరత ఉందని వీటన్నింటినీ పరిష్కరించవలసిందిగా కోరగా ఈ సమస్యలపై డీఈవో స్పందిస్తూ, సదరు సమస్యలను రాష్ట్ర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా యుటిఎఫ్ అధ్యక్షులు ఉత్సవాయి శ్రీలక్ష్మి, సహాధ్యక్షులు రొంగలి అక్కు నాయుడు, అనకాపల్లి మండల యూటీఎఫ్ నాయకులు మామిడి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవ సంక్షేమ సంఘ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావు

**- ప్రధాన కార్యదర్శిగా కోన నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నిక**




**వి మాడుగుల, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో జిల్లా యాదవ సంక్షేమ సంఘ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బర్నికాన బాబురావు అనకాపల్లి జిల్లాప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు నియోజవర్గ అధ్యక్షులు మొల్లి సన్నిబాబు జిల్లా నాయకుల ఆధ్వర్యంలో మాడుగుల మండలానికి యాదవుల సంక్షేమ సంఘ అధ్యక్షులుగా పల్లా శ్రీనివాసరావును ప్రధాన కార్యదర్శిగా కోన నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు వీరు ను పలువురు సంఘ నాయకులు సంఘ పెద్దలు మండలంలో పలు పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘ నాయకులు వారిని అభినందించారు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ నాకు ఈ అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా అధ్యక్షులు బర్నికాన బాబురావు కు ప్రధాన కార్యదర్శి సబ్బి శ్రీనివాసరావు నియోజవర్గ అధ్యక్షులు మొల్లి సన్ని బాబుకు జిల్లా నాయకులకు నియోజకవర్గ నాయకులకు అందరకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలో యాదవ లు కు ఎటువంటి ఇబ్బందున్న తను ముందుండి న్యాయం జరిగే వరకూ పోరాడుతానని అదేవిధంగా జిల్లా నాయకులు సూచనలు సలహాలతో సంఘాన్ని నడిపిస్తా న ని శక్తివంతు లేకుండా నా జాతికి న్యాయం చేస్తానని జిల్లా నాయకులు ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో కమిటీలు వేసి అధ్యక్షులు కార్యదర్శులు నియమిస్తానని తన ద్వారా అందరికీ న్యాయం జరిగేలాగా చూసుకుంటానని ఆయన అన్నారు

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ధ్యేయం

**: ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్**



**మునగపాక, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో కాకరపల్లి గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గురువారం శంకుస్థాపన నిర్వహించారు, 32 లక్షల నిధులతో నిర్మిస్తున్న మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా 7 లక్షలు, రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ నిధులు 25 లక్షలు తో గ్రామాల అభివృద్ధి జేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని అన్నారు, ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొల్లి ముసలయ్య, కూటమి నాయకులు టెక్కలి పరుశురాం, దొడ్డి శ్రీనివాసరావు, ఏవి సత్యనారాయణ, కొయిలాడ దశావతారం, కాళ్ళ చంద్రమోహన్, ఎంపీటీసీ పి శ్రీనివాసరావు, ఆవకాలవ సంఘం చైర్మన్ ఆడారి ఆనంద సన్యాసినాయుడు, ఆడారి ట్రాక్టర్ గణేష్, మల్ల కాళేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మాణంలో ఉన్న డిగ్రీ కాలేజ్ అన్న క్యాంటీన్ పనులు పరిశీలించిన అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి

**వి మాడుగుల, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలం లో నిర్మాణంలో ఉన్న డిగ్రీ కాలేజ్ అన్న క్యాంటీన్ ను టిడిపి మండల పార్టీ అధ్యక్షులు నందారపు సన్యాసిరావు ప్రధాన కార్యదర్శి పుప్పాల రమేష్ మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఆదేశాల మేరకు పనులను పరిశీలించారు వీటిని త్వరగా పనులు పూర్తి చేయాలని వారు అన్నారు.



## నేడు గోవిందపురం లో మెగా వైద్య శిబిరం



**పలాస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేడు శుక్రవారం జాతీయ సేవ శిబిరం ఆధ్వర్యంలో జిల్లా జెమ్స్ ఆసుపత్రి వైద్యులచే మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ అన్నారు. గురువారం ఎన్ఎస్ఎస్ వాలంటరీలు స్థానిక గోవిందపురం హైస్కూల్ ఆవరణలో స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాలంటరీ లు పిచ్చి మొక్కలు,ముసురు నీరు తొలగించి ఆవరణ అంత శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లారు.అదేవిధంగా 9,10 తరగతి విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ మెగా వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ పీవో ఎస్ రూప్ సుందర్, అధ్యాపకులు ఝాన్సి, రాంబాబు, భాగ్యలక్ష్మి, శోభారాణి, ఆలేఖ్య, సౌజన్య, వాణి, రమణ, పున్నయ్య తదితరులు ఉన్నారు.

## మెలియాపుట్టి విద్యార్థులు జోనలు ఎంపిక



**మెలియాపుట్టి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పారా ఒలింపిక్స్ పోటీలలో మెలియాపుట్టి మండలానికి చెందిన ఇద్దరు విద్యార్థులు సత్తాచాటారు. వి.జ్ఞాన సాయి, సిహెచ్.పావనిలు 100 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్ పోటీలలో విజేతలుగా నిలిచి జోనల్ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యారని ఎంఈఓ - ఎస్.దేవేందరరావు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎంపీడీవో పి. నరసింహ ప్రసాద్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎం .పద్మనాభరావు, ప్రధానోపాధ్యాయురాలు మహాలక్ష్మి, చైర్మన్ బురగాన చిన్నబాబు, బైరసింగి ధరణి తదితరులు పాల్గొన్నారు.

## రోలర్ బాస్కెట్బాల్ పోటీలలో క్లారెట్ విద్యార్థి ప్రతిభ...




**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని సెయింట్ క్లారెట్ పాఠశాలలో నాలుగువ తరగతి చదువుతున్న జామి లవిత్ రోలర్ బాస్కెట్ బాల్ పోటీలలో తన సత్తా చాటాడు. ఎన్టీఆర్ జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ 2025 పోటీలలో లవిత్ పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభను ప్రదర్శించాడు . అండర్ 11 కేటగిరిలో శ్రీకాకుళం జిల్లా నుండి పాల్గొన్న లవిత్ ఆంధ్రప్రదేశ్ లో శ్రీకాకుళం జిల్లా కు మూడో స్థానాన్ని సాధించి పెట్టాడు. రాష్ట్రస్థాయిలో శ్రీకాకుళం జిల్లా పేరు ప్రతిష్టను ఇనుమడింపజేసిన లవిత్ ను పాఠశాల ప్రిన్సిపల్ బాలా కుమార్, అభినందించారు.

## ఆమదాలవలసలో నారా లోకేష్‌కి ఘన స్వాగతం



**ఆమదాలవలస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ఆమదాలవలసలో గురువారం ఘన స్వాగతం పలికారు. మన్యం జిల్లా భామిని మండలానికి ఆమదాలవలస నియోజకవర్గం మీద నుండి వెళుతున్న సందర్భంగా ఆమదాలవలస బ్రిడ్జి జంక్షన్ లో ఆమదాలవలస ఎమ్మెల్యే, రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి, పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల, కూటమి ముఖ్య నాయకులు, కార్యకర్తలు అశేష జనవాహిని కలిసి ఘన స్వాగతం పలికారు.మంత్రి రాక సందర్భంగా పట్టణమంతా ఉత్సాహ భరిత వాతావరణం నెలకొంది. నాయకులు, కార్యకర్తలు భారీగా హాజరై ఘన స్వాగతం పలికారు.

## పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ పురపాలక సంఘ అభివృద్ధే ధ్యేయం గా తాము పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గౌతు శిరీష స్పష్టం చేసారు.పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ,2 వ వార్డు పరిధిలో గల దత్తాత్రేయ ఆశ్రమం దగ్గర 15 వ ఫైనాన్స్ నిధులతో ఎమ్మెల్యే గౌతు శిరీష గురువారం సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు.సుమారు 15 లక్షలు



వ్యయంతో దత్తాత్రేయ ఆశ్రమం నుండి నెమలి నారాయణపురం గ్రామం వరకు 120 మీటర్ల పొడవు గల సిసి రోడ్డు కు శంకుస్థాపన చేశారు.అనంతరం దత్తాత్రేయ ఆశ్రమానికి చేరుకొని,స్వామిని దర్శించుకుని,అన్నప్రసాద వితరణలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బళ్ళ గిరిబాబు,మల్లా శ్రీనివాసరావు,పీరికట్ల విఠల్ రావు,బడ్డ నాగరాజు,గురిటి.సూర్య నారాయణ,గాలి. కృష్ణా రావు,దువ్వాడ శ్రీకాంత్,టంకాల.రవి శంకర గుప్తా,మలిపెద్ది నరేంద్ర కుమార్ వార్డు ఇంచార్జి వజ్జ గంగాభవాని,వార్డు అధ్యక్షుడు కోళ కళ్యాణ్ మున్సిపాలిటీ మరియు మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత జగన్ రెడ్డికి లేదు

**- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

**టెక్కలి, డిసెంబలర్ 4, మేజర్‌న్యూస్:** బెంగళూరు ప్యాలెస్ లో ఉండి వారానికి ఒకసారి రాష్ట్రానికి వచ్చే వాళ్ళకి ఏం తెలుసు రైతుల గురించి ధరల స్థిరీకరణ అంటూ 7,700 కోట్లు ఎక్కడ ఖర్చు చేశారు చెప్పాలి అసెంబ్లీకి వస్తే అన్ని చర్చిద్దాం రా అంటూ సవాల్ విసిరిన మంత్రి వైకాపా ప్రభుత్వం రైతులకు చెల్లించని 1,674 కోట్లు కూటమి ప్రభుత్వం చెల్లించింది.రైతులు పండించిన



ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 4 గంటల్లోనే వారి ఖాతాల్లో జమ చేస్తున్నాం. ఐదేళ్లలో రైతులకు దగా చేసిన వైకాపా ప్రభుత్వం రైతులు పండించిన పంటకి కనీసం భీమా కట్టలేని చేతకాని వైకాపా ప్రభుత్వం రైతు పండగ వాతావరణాన్ని కల్పిస్తుంది కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలో రైతుల సంక్షేమం కోసం, పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించింది కూటమి ప్రభుత్వం అని తెలిపారు.

## ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితుల అరెస్ట్

**- సుమారు 1.71 లక్షల విలువైన కేసు ప్రాపర్టీ స్వాధీనం**

**- చోరీ అయిన వెండి, ఇత్తడి,రాగి, కంచు సామాన్లతో పాటు నగదు రికవరీ**

**శ్రీకాకుళం, డిసెంబరు 04 మేజర్‌న్యూస్:** జిల్లాలో పలు ఆలయాల్లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను శ్రీకాకుళం రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుండి సుమారు 1 లక్ష 71 వేల 200 రూపాయలు విలువైన చోరీ అయిన వెండి, ఇత్తడి, రాగి, కంచు సామాన్లతో పాటు నగదు రికవరీ చేసినట్లు గురువారం శ్రీకాకుళం డీఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసు వివరాలను డిఎస్పీ వివేకానంద వెల్లడించారు. ఫిర్యాది వివరాలు చింతపల్లి గోపాల కృష్ణమూర్తి, S/o లేట్ జంగయ్య, వయస్సు 53 సంవత్సరాలు, వాడబలిజ కులం, పెద్ద గానగల్లవాని పేట గ్రామం, శ్రీకాకుళం మండలం & జిల్లా వారు 26.07.2025 ఉదయం శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్లో రిపోర్ట్ ఇచ్చారు.25/26.07.2025 రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తమ గ్రామంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో తాళాలు పగలగొట్టి వెండి కిరీటాలు, వెండి అడుగులు,వెండి దీపపు కుద్దు,వెండి గంటా, నగదు దొంగిలించారని రిపోర్ట్ అందించారు.

**- అరెస్టు కాబడిన ముద్దాయి వివరాలు**

A-1: ఎరుపల్లి అశోక్, S/o తాతారావు, వయస్సు 20, వాడబలిజ, జాలారిపేట గ్రామం, కల్లేపల్లి పంచాయతీ, శ్రీకాకుళం మండలం.

A-2: చోడిపల్లి వంశి, S/o అప్పారావు, వయస్సు 20, వాడబలిజ, బలరాంపురం గ్రామం, గార మండలం.

A-3: బెండి శివ ప్రకాష్, S/o చంద్రరావు, వయస్సు 22, కాళింగ, తోటాడ గ్రామం, ఆముదాలవలస మండలం.

**నేరస్థుల నేర ప్రవృత్తి:** ముగ్గురు ముద్దాయిలు గతంలో ఆముదాలవలస పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్‌సైకిల్ దొంగతనం కేసులో అరెస్ట్ అయ్యి, 45 రోజులు జైలు శిక్ష అనుభవించారు.అనంతరం చెడు వ్యసనాలకు లోనై, రాత్రి సమయంలో దేవాలయాలు & ద్విచక్ర వాహనాల దొంగతనాలు చేయడం ప్రారంభించారు.



**నేరస్థులు చేసిన దొంగతనాలు నమోదు కాబడిన ప్రాంతాలు:** శ్రీకాకుళం రూరల్: సింగుపురం,పెద్ద గహనగలవాని పేట, కనుగులవానిపేట గారలో కె. సవిరగం, కళింగపట్నం,అచ్చెనపాలెం శ్రీకాకుళం 1 టౌన్, సందిగాంలో నరేంద్రపురం మొత్తం సుమారు 15 కేసులలో వీరిపై ఆలయల్లో దొంగతనలు, ద్విచక్ర వాహనాలు దొంగతనలు కేసులు నమోదయ్యాయి.

**అరెస్ట్ & రికవరీ వివరాలు:** తేదీ 03.12.2025 మధ్యాహ్నం 15:00 గంటలకు, శ్రీకాకుళం రూరల్ ఎస్సై గారికి వచ్చిన ఖచ్చితమైన సమాచారంపై HC-1417, PCs-357, 1246, 2161, 2191 సిబ్బంది సహాయంతో అంపోలు ఫ్లై ఓవర్ బ్రిడ్జి (NH-16) వద్ద ముగ్గురు ముద్దాయిలను అరెస్ట్ చేశారు. విచారణలో:08 కేసుల్లో (శ్రీకాకుళం రూరల్-03, గార-03, 1టౌన్-01, సందిగాం-01) వీరే నిందితులని అంగీకరించారు. రాత్రిపూట తాళాలు పగులగొట్టి దేవాలయాలలోని వెండి, ఇత్తడి, రాగి, కంచు సామాన్లు & నగదు దొంగిలించినట్లు వెల్లడించారు. మొత్తం దొంగతన సొమ్ము శ్రీకాకుళం రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసు ప్రతిభకు అభినందనలు: కేసులను చేదించడంలో చాకచక్యంగా వ్యవహరించి, ప్రతిభ కనబరిచిన అదనపు ఎస్పీ పి. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎస్‌డిపిఒ సిహెచ్. వివేకానంద మార్గదర్శకత్వంలో రూరల్ సర్కిల్ సిఐ కె. పైడపునాయుడు రూరల్ ఎస్సై కే. రాము సిబ్బంది జగదీశ్, రవి, బాబురావు ను జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి, ప్రత్యేకంగా అభినందించారు.

## మడ కపాలెం గ్రామంలో విద్యుత్ భద్రతపై అవగాహన



**మునగపాక, నవంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని మడకపాలెం గ్రామంలో విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్కో విజిలెన్స్ విశాఖపట్నం బృందం మరియు అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ జగదీష్,మునగపాక వారి సమక్షంలో గ్రామ ప్రజలకు విద్యుత్ భద్రత చర్యలు మరియు జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. గ్రామంలో ట్రాన్స్ఫార్మర్లు, సర్వీస్ వైర్లు, మీటర్లు, హెూం వైరింగ్ మరియు ప్రమాద పరిస్థితుల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై విశదీకరించడంతో పాటు, విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఏ ఈ ఎస్ జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్ రవి, లైన్మెన్లు, సచివాలయ సిబ్బంది, సహా గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొన్నారుఈ కార్యక్రమం ద్వారా విద్యుత్ వినియోగంలో జాగ్రత్తలు పాటించడం ఎంత ముఖ్యమో ప్రజల్లో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా ఉందని అధికారులు తెలిపారు.

## రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ని విమనాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కాండ్రేగుల రమణ

**అచ్చుతాపురం, డీసంబర్ 4, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రివర్యులు మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని మండల సీనియర్ నాయకులు కాండ్రేగుల రమణ మర్యాదపూర్వకంగా కలిసి అనకాపల్లి నుండి అచ్యుతాపురం రహదారి విస్తరణ లో భాగంగా చిరు వ్యాపారస్తులు మరియు రహదారి పక్కన ఉన్న కుల వృత్తుల వారికి నష్టపోతున్నారని విషయాన్ని నారా లోకేష్ కి వివరించి, వీరికి న్యాయం చేయాలని కోరడం జరిగింది.



## అట్టహాసంగా డిడిఓ కార్యాలయం ప్రారంభం



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ సంబంధిత సుమారు 40 డిడిఓ ఆఫీసులు ప్రారంభోత్సవానికి సంసిద్ధం కాగా, ఈరోజు అనకాపల్లి నియోజకవర్గ కొత్తూరు లో నూతన డివిజనల్ అభివృద్ధి అధికారి (డిడిఓ )నూతన కార్యాలయం ప్రారంభోత్సవం నకు ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ముందుగా అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహమునకు పూల దండలు వేసి నమస్కరించిన అనంతరం డిడిఓ కార్యాలయంను ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ తో వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, మాజీ మంత్రివర్యులు మాడుగుల శాసనసభ్యులు బండారు సత్యనారాయణ మూర్తి , పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు , ఎలమంచిలి నియోజకవర్గ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ , గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన



**దేవరాపల్లి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలోని రైవాడ, దేవరాపల్లి లో గురువారం భూసార సంరక్షణ పథకం మీద మట్టి నమూనాల సేకరణ పరీక్ష పై రైతులకు అనకాపల్లి భూసార కేంద్రం నుండి వచ్చిన మాధురి శరణ్య, స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ కలిసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవరాపల్లి మండలంలో 2025-2026 సంవత్సరం నకు గాను 20 రైతు సేవ కేంద్రాల పరిధిలో 1100 మట్టి నమూనాలు, 1100 రైతుల పొలాల్లో ఏప్రిల్ మే నెలలో మట్టిని సేకరించి అనకాపల్లి భూసార పరీక్ష కేంద్రానికి మట్టి పరీక్షల నిమిత్తం పంపడం జరిగిందన్నారు. ప్రతి రైతు బాధ్యతగా ఎరువుల వాడకం తగ్గించి భూమి సారమును పెంచుకునేలా ఆలోచన చేయాలని రైతులకు తెలిపారు. అంతకుముందు మట్టి నమూనా కార్డులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, సర్పంచ్ చల్లా లక్ష్మీనాయుడు, ఏఈఓ ఎస్ కిరణ్ కుమార్ ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## "యోగా"తో మానసిక ప్రశాంతత



**అరకులోయ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** యోగాసనాలతో మానసిక ప్రశాంతత పొందవచ్చని శృంగవరపుకోట సెంటర్ ఫర్ యోగా అండ్ మెడిటేషన్ (సిమ్) వ్యవస్థాపకులు డాక్టర్ బొబ్బిలి రామకృష్ణ అన్నారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం వాలంటీర్లకు ఆయన యోగాసనాలపై గురువారం అవగాహన కల్పించారు. మండలంలోని పెదలబుడు మేజర్ పంచాయతీకి చెందిన రవ్వలగుడ,ఆర్.డుంబ్రిగుడ గిరిజన గ్రామాల్లో ప్రత్యేక సేవా శిబిరాలు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మూడో రోజు ఆయన యోగపై అవగాహన కల్పించడంతోపాటు యోగాసనాలు చేయించారు.ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ సేవా శిబిరాల్లో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ యోగా ద్వారా శారీరకద్రత్వాన్ని పొందవచ్చు అన్నారు.యోగ,ధ్యానం, ప్రాణాయామం పై అవగాహన కల్పించిన సిమ్ వ్యవస్థాపకులు డాక్టర్ బొబ్బిలి రామకృష్ణ వాలంటీర్లతో ధ్యానం ఆసనాలు ప్రాణాయామం చేయించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి. కొండబాబు,ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పి. నాగబాబు, వై. విజయలక్ష్మి , ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలిసి సిమ్ వ్యవస్థాపకులు డాక్టర్ బొబ్బిలి రామకృష్ణకు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా వాలంటీర్లు ప్రభుత్వ గిరిజన సంక్షేమ శాఖ ప్రాథమిక పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. ఆవరణను పరిశుభ్రం చేశారు.

## నేడు పాటపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల



**మునగపాక, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలం లో 33/11 KV పాటిపల్లిసబ్ స్టేషన్ లో మరమ్మత్తులు (మెయిన్ టైనేన్స్) చేయు కారణముగా5 తేదీ శుక్రవారం న ఉదయం 10 గంటల నుండి మధ్యాన్న 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయ బడును. వెంకటాపురం, టి.సిరసపల్లి, నారాయుడుపాలెం, గవర్ల అనకాపల్లి, మూలపేట, చిన్నివానిపాలెం, రామరాయుడుపేట మరియు కాకరాపల్లి గ్రామాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడును. మరియు మునగపాక మండల లో ఉన్న 33/11 కె. వి. సబ్ స్టేషన్ లో లో 11కె. వి మునగపాక మండల్ హెడ్ క్వార్టర్ ఫీడర్ (మెయిన్ టైనేన్స్) లైన్ కి దగ్గరగా ఉన్న చెట్ల కొమ్మలు కత్తిరించుటకు మరియు లైన్ లో మరమ్మతులు చేయు నిమిత్తము తే. 0దీ న ఉదయం 10 గంటల నుండి మధ్యాన్న 2 గంటల వరకు 11%ఖ౦% మునగపాక మండల్ హెడ్ క్వార్టర్ ఫీడర్ లో మునగపాక మరియు పాటిపల్లి విలేజ్ లకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున గ్రామ ప్రజలు గమనించి, సహకరిస్తారని ఎస్. రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కశింకోట, మునగపాక ఏఈ ఎస్. జగదీష్, లైన్ ఇన్స్పెక్టర్. రవి, తెలియజేశారు

## మత్స్యకారుల ఉద్యోగాలకై ఈనెల 6వ తేదీన జరగాల్సిన సమావేశం వాయిదా



**పరవాడ, డిసెంలబర్ 4, మేజర్‌న్యూస్:** ఈనెల 6 తేదీన మత్స్యకారులకు ఫార్మా పరిశ్రమల్లో ఉద్యోగాల కొరకు ఫార్మా పరిశ్రమల ప్రతినిధులు మరియు ప్రజాప్రతినిధులతో జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈ మేరకు మండల కూటమి నాయకులు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరవాడ మండలంలో గల ఫార్మా పరిశ్రమలు వెదజల్లుతున్న కాలుష్యం వలన నష్టపోతున్న స్థానిక ప్రజల సమస్యలు మరియు నిర్వాసిత నిరుద్యోగుల సమస్యల పైన మరియు ఫార్మా కంపెనీల వ్యర్థాల వలన జీవనోపాధి కోల్పోయిన మత్స్య కార్మికుల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించుట కొరకు మరియు స్థానికలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయుటకై డిసెంబర్ 6న జరగవలసిన ఫార్మ కంపెనీల ప్రతినిధులతో ఎమ్మెల్యే, ఎంపీ , కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు మరియు మిగతా జిల్లా అధికారులతో ఫార్మా సిటీలో జరగవలసిన సమావేశం అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ అందుబాటులో లేకపోవడం వల్ల వాయిదా వేయడం జరిగిందని తదుపరి సమావేశం ఈ నెలలోనే ఎంపీ సీఎం రమేష్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ఫార్మా పరిశ్రమల ప్రతినిధులతో మీటింగ్ తొందరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుంది వాటి వివరాలు తెలియపరుస్తాము అని ప్రకటించారు. ఈ సమావేశంలో అనకాపల్లి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు చింతకాయల సుజాత ముత్యాలు, పరవాడ మండల తెలుగుదేశం అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ, పరవాడ సర్పంచ్ సిరపురపు అప్పలనాయుడు, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు,ఉమ్మడి విశాఖ రూరల్ జనసేన కార్యదర్శి బుగిడి రామగోవిందరావు, మండల ప్రధానకార్యదర్శి కరణం నరసింగరావు, మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు, నాయకులు పెదిశెట్టి సత్యారావు, రెడ్డి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఉపాధి అవకాశాలకు దారి చూపే శిక్షణ ఐతంలో రాంప్ పథకం కార్యశాల ప్రారంభ

**టెక్కలి, డిసెంబరు 04 మేజర్‌న్యూస్:** సమీపంలోని ఐతం మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల ఉద్యమిత సామర్థ్యాల పెంపుకోసం నెలరోజుల కార్యశాల ప్రారంభమైంది. విభాగాధిపతి డా. పి. శ్రీహరి సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక




అతిథిగా ప్రిన్సిపాల్ డైరెక్టర్ డా. విజయ కృష్ణ కాంత్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజెక్షన్ మోల్డింగ్ తయారీ రంగంలో కీలక స్థానాన్ని సంపాదించుకున్న సాంకేతికత అని పేర్కొన్నారు. ఈ విభాగంలో నైపుణ్యం సాధించడం ద్వారా విద్యార్థులకు దేశీయ, అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రాయోగిక శిక్షణలు విద్యార్థుల కెరీర్‌కు దృఢమైన పునాది వేస్తాయని అన్నారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పనితీరును మెరుగుపరచేందుకు రూపొందించిన రాంప్ పథకంలో భాగంగా ప్రపంచ బ్యాంకు సహకారంతో ఈ శిక్షణా కార్యక్రమం చేపట్టినట్లు డైరెక్టర్ వివరించారు. ఇంజెక్షన్ మోల్డింగ్ టూల్ రూపకల్పన మరియు విశ్లేషణ పై నెలరోజులపాటు సమగ్ర శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఏపీ ఎంఎస్ఎంఈ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మంగళగిరి నోడల్ ఏజెన్సీగా, సీఐటీడీ హైదరాబాద్ అమలు సంస్థగా, సీఐటీడీ విజయవాడ ఉపకేంద్రంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ.ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ,పరిశ్రమల్లో అత్యధిక డిమాండ్ ఉన్న టూల్ రూపకల్పన, తయారీ సాంకేతికతలపై ఇంత విస్తృతమైన శిక్షణ లభించడం విద్యార్థులకు మంచి అవకాశం అని పేర్కొన్నారు. డీన్ ఆర్ అండ్ డి డా. శ్రీరాములు మాట్లాడుతూ ఇంజెక్షన్ మోల్డింగ్ రంగంలో పరిశోధన, నవీన సాంకేతిక అభివృద్ధికి విశాల అవకాశాలు ఉన్నాయని అన్నారు. ఈ శిక్షణ విద్యార్థుల్లో సృజనాత్మకత, పారిశ్రామిక ఆలోచన పెంపొందిస్తుందని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో కన్వీనర్ డా. డి. ఆజాద్, సహ-కన్వీనర్ ఎం.వి. రమణ,సమన్వయకర్తలు ఎ సతీష్ కుమార్, వై. సాగర్, ఎం. వెంకటేష్, ఆర్. పావన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాలలో ఘనంగా దివ్యాంగుల వార్షికోత్సవాలు



**అచ్చుతాపురం, డీసంబర్ 4, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం దివ్యాంగుల ఇంటిగ్రేటెడ్ ఆశ్రమ పాఠశాల నందు పాఠశాల వ్యవస్థాపకులు పట్నాయక్ ఆధ్వర్యంలో ఈనెల 3 తేదీ నుండి 10 తేదీ వరకు దివ్యాంగుల వారోత్సవాలు జరుగుచున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పప్పల చలపతి రావు మాట్లాడుతూ దివ్యాంగులకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబునాయుడు ఇంద్ర ధనస్సు పేరుతో 7 వరాలు ప్రకటించారని, దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించారని, కూటమి ప్రభుత్వం మరల రాయితీ రుణ పథకాన్ని పునరుద్ధరించిందని, దివ్యాంగులకు ప్రత్యేకంగా బాపట్లలో ప్రత్యేక డిగ్రీ కళాశాల ను ఏర్పాటు చేయనున్నట్లు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ప్రకటించారని, రాజధాని నగరంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా దివ్యాంగ భవనం నిర్మిస్తామని తెలియజేశారని, దివ్యాంగులలో క్రీడా ప్రతిభను చాటే ఎందుకు ప్రత్యేకంగా శాప్ ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారని, దివ్యాంగులకు ఇచ్చే పెన్షన్ ను చంద్రబాబు నాయుడు 12 రెట్లు పెంచారని గతంలో 500 నుంచి 6 వేల వరకు విడతలవారీగా పెంచి, పూర్తిగా మంచానికే పరిమితమైన వారికి 15వేల రూపాయలు అందిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచే పెన్షన్ పెంపు అమల్లోకి వచ్చిందని, ఈ మధ్యకాలంలో అంధ క్రికెటర్లు ప్రపంచ కప్ నెగ్గడంతో మనకెంతో స్ఫూర్తిదాయకమైన విషయమని, వారిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని, దివ్యాంగుల అభివృద్ధికి మరియు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, మండల అధ్యక్షులు పీల తులసీరామ్, కాంద్రేగుల అప్పారావు, పిఏసిఎస్ చైర్మన్ దేశం శెట్టి వెంకటరమణ, పుర్రె శ్రీనివాసరావు, నియోజవర్గ ఐటీడీపీ ఇంచార్జ్ పతివాడ చిన్నయ్య నాయుడు, లాలం నాగేశ్వరరావు, రాజాన రామనాయుడు, దేశం శెట్టి కాసుబాబు, చొప్ప తాతారావు, దేశం శెట్టి తాతీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ సర్వేను వేగవంతం చేయాలి

**- మండల విద్య శాఖ అధికారి రాంబాబు**



**హిరమండలం/ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో, విద్యార్థుల స్టాండర్డ్స్ ను తెలుసుకునేందుకు, నిర్వహిస్తున్న ఎఫ్ ఎల్ ఎన్ సర్వే హిరమండలం మండలంలో మరింత వేగవంతంగా నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి కె. రాంబాబు తెలిపారు. గురువారం సాయంత్రం ఎం.పీ.పీ.ఎస్ హిరమండలం పాఠశాలలో చేపడుతున్న ఎఫ్ఎల్ ఎన్ సర్వే కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇప్పటివరకు సుమారు 85% ఈ సర్వేను పూర్తి చేశామని ఎంఈఓ ప్రకటించారు. ఈ సర్వే ద్వారా, విద్యార్థుల స్థాయి స్పష్టంగా తెలుస్తుందని, ఆయన పేర్కొన్నారు, ఈ సర్వే తరగతి గదిలో ప్రతి విద్యార్థికి, నిర్వహిస్తూ, ఆన్లైన్ ద్వారా, వచ్చిన ప్రశ్నావళి, విద్యార్థులచే, చేయిస్తూ, గణితం. ఇంగ్లీషు. తెలుగు. వంటి సబ్జెక్టుల స్టాండర్డ్స్ ను, తెలుసుకోవడం అవుతుందని, ఎంఈఓ అన్నారు. ఈ నెల 5న. మెగాపేరెంట్స్ డే సందర్భంగా, ఎఫ్ఎల్ ఎన్. సర్వే సైట్ను, ప్రభుత్వం తాత్కాలికంగా నిలుపుదల చేసిందని, ఆయన పేర్కొన్నారు .మరికొద్ది సమయం తర్వాత, ఈ సైట్ ప్రారంభం అయిన వెంటనే ,శత శాతం ఈ సర్వేను, పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు. ఈ సర్వే నిర్వహించేందుకే, ఎంఈఓ 2. ఎస్. దాలయ్య ,మరియు తమ సిబ్బంది సహకారంతో ,ఈ సర్వే మరింత వేగవంతంగా సాగుతుందని, ఎంఈఓ కె. రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ లు పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దిబ్బపాలెం అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**- అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ రాంకీ**



**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ కూటమి నేతల సహకారంతో దిబ్బపాలెం అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ భీమరశెట్టి రామ్కీ అన్నారు. అనకాపల్లి మండలం దిబ్బపాలెం గ్రామంలో కూటమి నాయకులు, గ్రామ ప్రజలు, కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్కీ మాట్లాడుతూ గ్రామంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు మరియు గ్రామంలో ఉన్నటువంటి సమస్యలు, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో ఎన్నడూ లేని విధంగా అనకాపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్నటువంటి అన్ని కార్యక్రమాలలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాలు నిర్వహించాలని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. అలాగే గ్రామాలలో ఏ సమస్యలున్నా నా దృష్టికి తీసుకురావాలని వెంటనే సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. వైద్యం చేయించుకోలేని పేదవారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వైద్య సేవలు అందించడానికి కూటమి ప్రభుత్వం మరియు మన కొణతాల రామకృష్ణ సిద్ధంగా ఉన్నారని వీటిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు, అలాగే ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మరియు స్థలం ఉండి ఇల్లు నిర్మించుకోలేని వారికి ఇండ్ల రుణాలు ఈనెల 14వ తారీకు వరకు మంజూరు చేస్తారని, వీటిని కూడా గ్రామ ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.

## ఏపీ నాన్ గెజిటెడ్, గజిటెడ్ అధికారుల సంఘ ఎన్నికలు ఏకగ్రీవం

**- నరసన్నపేట అధ్యక్షులుగా డాక్టర్ నల్లి రవికుమార్**



**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ట్రెజరీ కార్యాలయం నందు ఏపీ నాన్ గెజిటెడ్ మరియు గజిటెడ్ అధికారుల సంఘ ఎన్నికలు ఈరోజు ప్రజాస్వామ్య బద్ధంగా ఏకగ్రీవంగా నిర్వహించారు. ఎలక్షన్ అధికారిగా బి శ్రీనివాసరావు అధ్యక్షులు శ్రీకాకుళం టౌన్ బ్రాంచ్ అసిస్టెంట్ ఎలక్షన్ అధికారిగా బి నవీన్ కుమార్ కార్యదర్శి శ్రీకాకుళం టౌన్ బ్రాంచ్ వారు వ్యవహరించారు. ప్రతిష్టాత్మకమైన ఈ ఎన్నికలను ప్రక్రియ మొత్తం హనుమంతు సాయిరాం జిల్లా అధ్యక్షులు, జేఏసీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా నిర్వహించబడ్డాయి నరసన్నపేట యూనిట్ అధ్యక్షులుగా డాక్టర్ నల్లి రవికుమార్ కార్యదర్శిగా ఎం ఎం ఎస్ భరద్వాజ్,అసోసియేట్ ప్రెసిడెంట్ గా ఎల్ మురళీకృష్ణ, ట్రెజరర్ గా విజయ భాస్కర్, వైస్ ప్రెసిడెంట్ గా టీ గణపతి, శ్రీ కె కృష్ణమూర్తి, ఎస్ ప్రసాదరావు జాయింట్ సెక్రటరీగా కిరణ్ కుమార్,ఎస్ సౌజన్య దేవి,పి సింహాచలం. ఏ చందన లు ఎంపికయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఉద్దేశించి ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జేఏసీ చైర్మన్ హనుమంతు సాయిరాం మాట్లాడుతూ ఉద్యోగులు తమ ఎదుర్కొంటున్న సమస్యలు సాధించుకోవలసిన హక్కులు సంఘటితముగా ఉండి సాధించుకోవాలని తెలియజేశారు. ఉద్యమంలో స్త్రీల పాత్ర చాలా కీలకమైనదని మహిళఉద్యోగులు కూడాను చాలా చురుకుగా పాల్గొంటున్నారని తెలియజేశారు. రోజుకు దాదాపు 16 గంటలు అవిరామంగా పనిచేస్తూ తనకు తన కుటుంబ, సమాజ అభివృద్ధికి ఎంతగానో కృషి చేసే మహిళా ఉద్యోగులకు అభినందనలు తెలియజేశారు. జిల్లా కార్యదర్శి చల్లా శ్రీనివాస్, వేణు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉద్యోగుల ఐక్యంగా ఉంటూ సంఘ ప్రతిష్టను ఇనుమడించేలా వ్యవహరించాలని దాదాపు 75 ఏళ్ల చరిత్ర గల సంఘాన్ని మరింత ముందుకు తీసుకుపోయేలా ప్రతి సభ్యులు కృషి చేయాలని ఇందుమూలంగా తెలియజేశారు. నూతనంగా ఎంపికైన అధ్యక్షులు డాక్టర్ నల్లి రవికుమార్ మాట్లాడుతూ సుదీర్ఘ చరిత్ర గల ఏపీ నాన్ గజిటెడ్ గజిటెడ్ ఉద్యోగుల సంఘానికి అధ్యక్షునిగా నియమించటం ఆనందకరమని ఈ పదవి నాపై మరింత బాధ్యతను పెంచిందని అంతఃకరణ శుద్ధితో, అంకితభావంతో వ్యవహరిస్తానని ఇందుమూలంగా తెలియపరిచారు. కార్యదర్శి భరద్వాజ్ అసోసియేట్ ప్రెసిడెంట్ మురళి మరియు ఇతర కార్యవర్గ సభ్యులు అంకితభావంతో పనిచేస్తామని సంఘప్రతిష్టమైన పెంపొందింప చేస్తామని ఇందుమూలంగా తెలియజేశారు. ఎన్నికైన కార్యవర్గానికి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పూల మాలలతో సత్కరిస్తూ నియామక పత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జయరావు, జానకిరామ్, రాధాకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశంలో వ్యక్తులు శాశ్వతం కాదు... పార్టీ శాశ్వతం..!

**- చట్టబద్ధమైన పనుల కోసం కేడర్ వెళితే అధికారులు స్పందించాలి - అధికారంలోకి రావడం వెనుక కార్యకర్తల కష్టం దాగి ఉంది - హుండీలో రూ.50 కోట్లు కొట్టేస్తే సైకో దృష్టిలో చిన్న దొంగతనమా ? - పాలకొండ టిడిపి కార్యకర్తల సమావేశంలో యువనేతలోకేష్**



**పాలకొండ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** తెలుగుదేశంలో వ్యక్తులు శాశ్వతం కాదు, పార్టీ శాశ్వతమని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. పాలకొండ నియోజకవర్గం భామిని కార్యకర్తలను ఉద్దేశించి యువనేత లోకేష్ ప్రసంగించారు. తొలుత పార్టీ వ్యవస్థాపకుడు అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం యువనేత లోకేష్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు నాయుడు గారు, నేను ఎక్కడికి వెళ్లినా కార్యకర్తలను కలిశాకే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాలని నిర్ణయించుకున్నాం. అధికారంలోకి రావడానికి దశాబ్దాలుగా ఎత్తిన పసుపుజెండా దించకుండా కష్టపడిన ప్రతి కార్యకర్త శ్రమ దాగిఉంది. 2019-24 నడుమ సైకో పాలన చూశాం, బయటకు రావాలంటే గేట్లకు తాళ్లుకట్టారు, నాపై ఎస్సీ,ఎస్టీ కేసులు, హత్యాయత్నం కేసులు పెట్టారు. యువగళం పాదయాత్ర చేస్తుంటే జీఓ 1 తెచ్చారు. అయినా నేను తగ్గలేదు.

## - కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి

ప్రతిపక్షంలో ఉండగా అంజిరెడ్డితాత నామినేషన్ పత్రాలు లాక్కునేందుకు ప్రయత్నిస్తే తొడగొట్టి మరీ నామినేషన్ వేశారు. పల్నాడులో మంజుల గారి పై ప్రత్యర్థులు దాడి చేసినా పోలింగ్ బూత్ వద్ద వైసిపి రిగ్గింగ్ అడ్డుకున్నారు. అటువంటి కరుడుగట్టిన కార్యకర్తలే నాకు స్ఫూర్తి. పల్నాడులో తోట చంద్రయ్య అనే కార్యకర్తను మెడపై కత్తిపెట్టి వారి నాయకుడికి జై కొట్టమంటే జైటిడిపి, జై చంద్రబాబు అని ప్రాణాలు వదిలారు. చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా 94శాతం సీట్లు సాధించడం వెనుక మీ అందరి కష్టం, చెమట దాగి ఉన్నాయి. వేదికపై ఉన్న నాయకులందరం అదృష్టవంతులం. అయిదేళ్లు మీరు మా వెంట నిలిచారు. నాయకులు వెళ్లిపోయినా కార్యకర్తలే అండగా నిలిచారు. చంద్రబాబు గారిని 53రోజుల్లో జైల్లో పెడితే అండగా నిలబడి బయటకొచ్చి పోరాడింది కార్యకర్తలే, అందుకే పార్టీ మీకు రుణపడి ఉంటుంది. ఇంత అద్భుతమైన కార్యకర్తలు టిడిపికి మాత్రమే సొంతం. ఒక్క పిలుపు ఇస్తే సైన్యంలా తరలివచ్చే కేడర్ మనకే సొంతం.

## - ఇప్పుడు ఉత్తరాంధ్ర ఎపికి బ్యాక్ బోన్

ఎన్నికల సమయంలో చంద్రబాబుగారు సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారు. మొదటి హామీ నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు. అధికారంలోకి వచ్చి 18నెలలే అయింది. ఇప్పుడు ఉత్తరాంధ్ర బ్యాక్ వర్డ్ ప్రాంతం కాదు, ఎపికి బ్యాక్ బోన్. 18నెలల్లోనే భోగాపురం ఎయిర్ పోర్టు, గూగుల్, ఆర్సెలర్ మిట్టల్.. వంటి ఎన్నో భారీ ప్రాజెక్టులు తెచ్చాం. ఎన్ని ఇబ్బందులున్నా మాట నిలుపుకుంటున్నాం. దీపం పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, మహిళలకు ఉచిత బస్సు కల్పించిన ఘనత కూటమిదే. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇచ్చి మాట నిలుపుకున్నాం. అన్నదాత సుఖీభవ కింద నిధులు విడుదల చేశాం.

## - ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

గతంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇచ్చేవారు కాదు. ఇప్పుడు దేశంలో ఎక్కడా లేనివిధంగా 4వేల పెన్షన్ ఇస్తున్నాం. ఇంత పెద్దమొత్తంలో పెన్షన్ ధనిక రాష్టాలు కూడా ఇవ్వడం లేదు. వికలాంగులకు 6వేలు, బెడ్ కు పరిమితమైన వారికి 15వేలు ఇస్తున్నాం. అధికారంలో వచ్చిన తొలి ఏడాదే మెగా డిఎస్సి ప్రకటిస్తానని చెప్పి 150రోజుల్లో పూర్తిచేశాం. వైసిపి నాయకులు 150 కేసులు వేసినా అనుకున్నది చేసి చూపించాం. ప్రజాదర్బార్ ద్వారా కార్యకర్తలు, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాం. 2004 తర్వాత గిరిజన ప్రాంతాల్లో ఇంత పెద్దఎత్తున ఎప్పుడూ గెలవలేదు. మనపై బాధ్యత పెరిగింది. ఆశతో ప్రజలు మనవైపు చూస్తున్నారు. వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గిరిజన ప్రాంతాల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టాం.

## - ప్రజలు శాంతియుత పాలన కోరుతున్నారు

గతం ప్రభుత్వంలో మాదిరి అరాచకాలు కూటమిపాలనలో ఉండకూడదన్నది ప్రజల ఆకాంక్ష. ప్రజలు శాంతియుత పాలన కోరుకుంటున్నారు. సైకోపాలనలో మన కార్యకర్తలను వెంటాడారు, కేసులు పెట్టారు. ప్రజలను కూడా వదల్లేదు. దళిత డాక్టర్ సుధాకర్ ను పిచ్చోడని ముద్ర వేసి చంపారు, రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ అనే తమ్ముడ్ని చితకబాది కాగితాలు నోట్లో కుక్కి పెట్రోల్ పోసి చంపారు. ట్రైబల్ సోదరుల కోసం అనేక కార్యక్రమాలు ప్రారంభించాం. అయితే చేయాల్సింది చాలా ఉంది. పట్టుదల, సంకల్పంతో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునేందుకు కృషిచేస్తున్నాం.

## - చేసిన మంచిని ప్రజలకు చెప్పాలి

చంద్రబాబు గారు 75ఏళ్ల వయసులోనూ 25ఏళ్ల యువకుడిలా పరుగెడుతున్నారు. ప్రజాసేవలో ఆయన కమిట్ మెంట్ వేరు. పార్టీపట్ల, కార్యకర్తకర్తలపై ఆయనకున్న ప్రేమను అందరూ గమనించాలి. తరతరాలుగా కొన్ని సమస్యలు మనల్ని వెంటాడుతున్నాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు పేరుతో ఆనాడు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని సాధించుకున్నాం. వివిధ కారణాల వల్ల మూతపడే పరిస్థితి వస్తే కేంద్రం, రాష్ట్రం కలిసి 14వేల కోట్లు ఇచ్చి కాపాడుకున్నాం. విశాఖ రైల్వేజోన్ అయిదేళ్లలో సాధించలేనిది మొదటి సంవత్సరమే సాధించాం. ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు 18నెలల్లో చేశాం. చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది.

## - అలిగి ఇంట్లో పడుకోవద్దు

అలిగి ఇంట్లో పడుకుంటే నష్టపోయేది మనమే. పార్టీలో సంస్కరణల కోసం జగన్ తో కంటే మూడు,నాలుగురెట్లు పోరాడాను. బాబు గారిని ఒప్పించడం అంత తేలిక కాదు. అనుకున్నది సాధించేవరకు నేను వదలిపెట్టను. ఇది మన పార్టీ, మనం మాట్లాడుకొని చర్చించి సాధించుకోవాలి. గ్రామ, మండల, నియోజకవర్గం, పార్లమెంటు, జోనల్ స్థాయిలో సమస్యలు పరిష్కరించుకోవాలి. మనపార్టీని ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉంది. కలసికట్టుగా అందరం ముందుకెళ్లాలి. ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కారు వల్లే రాష్ట్రానికి కావాల్సినవి సాధించుకుంటున్నాం. పవనన్న చెప్పినట్లుగా రాబోయే 15ఏళ్లు మనం కలసి ఉండాలి. చిన్నచిన్న సమస్యలుంటే కూర్చుని మాట్లాడుకొని పరిష్కరించుకోవాలి.

## - రూ.50కోట్లు చిన్నదొంగతనమా?

ఈరోజు జగన్ విలేకరులతో మాట్లాడుతూ... పరకామణిలో ఒకడు 50కోట్లు డబ్బు దొంగిలిస్తే, అది చిన్నది అంటున్నాడు. అది చిన్న దొంగతనమా? జగన్ కు చెబుతున్నా... దేవుడే మిమ్మల్ని చూసుకుంటాడు . ఆయన దేవుడ్ని పట్టించుకోడు, ప్రజలను పట్టించుకోడు. గుంటూరు జిల్లాలో పరామర్శకు వెళ్లి మరో ఇద్దరినీ చంపారు. కారు మెడపై నుంచి వెళ్లినా ఆగలేదు. వైసిపిలో కార్యకర్తలంటే గౌరవం ఉండదు. తల్లి, చెల్లి మెడబట్టి బయటకు నెట్టిన సైకో పార్టీ మనది కాదు. అందరినీ గౌరవించే పార్టీ మనది. ఈ మధ్య రప్పారప్పా అంటున్నారు. అందుకే మనం కుర్చీ మడతపెట్టాం. అధికారంలో ఉన్నపుడే ఏం చేయలేకపోయారు, ఇప్పుడు భయపడతామా?

## - కార్యకర్తలను గౌరవించి తీరాల్సిందే

టిడిపి కార్యకర్తలు ఆఫీసులకు వెళితే గౌరవంగా చూడాల్సిందే. ప్రతి పనికి లోకేష్, ఎమ్మెల్యే ఫోన్ చేయాలంటే కుదరదు. చట్టప్రకారం చేయాల్సిన పనులు చేయాల్సిన బాధ్యత వారిపై ఉంది.ఈ విషయంలో ఇన్ చార్జి మంత్రి అచ్చెన్న కలెక్టర్, ఎస్పీలకు ఆదేశాలివ్వాలి. గ్రూపు రాజకీయాలు ఉండకూడదు, అటువంటి వాటికి ఫుల్ స్టాప్ పెట్టండి. అందరం కలసి పార్టీని నిలబెట్టుకోవాలి. ఎవరు చేయాల్సిన పనులు వారు చేయాలి. మనందరి నాయకుడు చంద్రబాబు గారు ఒక్కరే. చంద్రబాబు మన సేనాధిపతి, అందరం సైనికులం. ఆయన ఆదేశిస్తే ఎంతదూరమైనా పరిగెడతాం. అబ్జర్వర్, జోనల్ కోఆర్డినేటర్ అందుబాటులో ఉంటారు. పనిచేసిన నాయకులను ఎలా ప్రోత్సహించాలో పార్టీకి వదిలేయండి. కలసికట్టుగా పనిచేద్దాం, ముందుకెళదాం. మై టిడిపి యాప్ ద్వారా కేడర్ కు బాధ్యతలు ఇస్తాం, మీరు సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలి. పార్టీ కేడర్ ను గుర్తించేందుకు టెక్నాలజీతో అనుసంధానిస్తున్నాం. మనది నాయకులపై నడిచే పార్టీ కాదు, కార్యకర్తలపైన, వ్యవస్థపైన నడిచే పార్టీ. ఇందులో అందరూ అనుసంధానం కావాలి. పార్టీ కార్యకర్తలను నాయకులు గౌరవించాలి. తప్పులుంటే సరిదిద్దుకోవాల్సిన బాధ్యత మాది. మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలి. కలసికట్టుగా పనిచేద్దాం, చిత్తశుద్ధి, పట్టుదలతో ముందుకు సాగుదామని యువనేత లోకేష్ పేర్కొన్నారు.

## - పార్టీ బాగుంటేనే కార్యకర్తలు బాగుంటారు!

జోనల్ ఇన్ ఛార్జి దామచర్ల సత్య మాట్లాడుతూ... కార్యకర్తల కష్టాన్ని గుర్తించే పార్టీ తెలుగుదేశం. పార్టీ బాగుంటే కార్యకర్తలు బాగుంటారు, కార్యకర్తలు బాగుంటే పార్టీ బాగుంటుంది, కోటిమంది సభ్యులు చేర్చిన సత్తాగల నాయకుడు లోకేష్ అని అన్నారు. పార్లమెంటు అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజల భవిష్యత్తు కోసం 3,132 కి.మీ. పాదయాత్ర చేసిన యోధుడు నారా లోకేష్. కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకొని అండగా నిలుస్తున్నారు. కార్యకర్తలకు నేనున్నానని భరోసా ఇస్తున్నారని అన్నారు. పాలకొండ ఇన్ ఛార్జి పడాల భూదేవి మాట్లాడుతూ... కార్యకర్తల మనసులో మాట వినడానికే లోకేష్ వచ్చారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. 2029లో కూటమి ప్రభుత్వం మళ్లీ రావడానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మంత్రి గుమ్మడి సంధ్యారాణి, జిల్లా ఇన్ ఛార్జి మంత్రి కింజరపు అచ్చెన్నాయుడు, ఉత్తరాంధ్ర టిడిపి సమన్వయకర్త దామచర్ల సత్య, అరకు పార్లమెంటు టిడిపి అధ్యక్షుడు కిడారి శ్రావణ్ కుమార్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పాలకొండ ఇన్ ఛార్జి పడాల భూదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారులతో సమీక్ష జరిపిన ఎమ్మెల్యే కొణతాల

**- పిజిఆర్ఎస్ పై చర్చ ఇకపై పిజిఆర్ఎస్ లో నేను పాల్గొంటా ఎమ్మెల్యే కొణతాల**

**అనకాపల్లి ప్రతినిధి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** స్థానిక గుండాల జంక్షన్ లో గల జీవీఎంసీ ఎస్ఆర్ శంకరన్ మీటింగ్ హాల్ లో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ. ఈ కార్యక్రమంలో హౌసింగ్ అగ్రికల్చర్ రెవెన్యూ పంచాయతీరాజ్, , జీవీఎంసీ, హెల్త్ సంబంధించిన అధికారులతో అనకాపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన విషయాలపై చర్చించి అధికారులతో సమీక్ష చేసి సూచనలు చేసారు. ముఖ్యంగా 11 గ్రామాలకు కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులకు మందులు పంపిణీ విషయంపై హెల్త్ ఆఫీసర్లతో సమీక్ష చేసి మందులు కొరత లేకుండా అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఆయుష్మాన్ మందిర్ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి స్థల పరిశీలన త్వరితగా పూర్తి చేసి సంబంధిత డిపార్ట్మెంట్ కి స్వాధీనం చేయాలని తాసిల్దార్ కి ఆదేశాలు ఇచ్చారు.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రతి సోమవారం జరుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ , ప్రజా దర్బార్ పై సమీక్ష చేసి, ఇప్పటి నుండి , పిజిఆర్ఎస్ ప్రజా దర్బార్ లో అనకాపల్లి మండలం, కసింకోట మండలం, జీవీఎంసీకి సంబంధించి ఒక్కొక్కవారం చొప్పున పాల్గొంటానని అధికారులతో చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆయేషా ,జీవీఎంసీ జెడ్ సి చక్రవర్తి , డిప్యూటీ ఎంపీడీవో టీవీ తోటరావు , డి ఎస్ డబ్ల్యూ ఎస్ సుబ్బలక్ష్మి , సిడిపిఓ ప్రభావతి , ఎంఈఓ సురేష్ , అగ్రికల్చర్, ఏ ఈ ఆర్డబ్ల్యూఎస్ కే శ్రీనివాస్ , హౌసింగ్ శ్రీనివాస్ , మెడికల్ & వెటర్నరీ ఆఫీసర్స్, ఏపీవో ఎం శ్రీనివాస్ అధికారులు, ఇంచార్జ్ అధికారులు, విజన్ యాక్షన్ అధికారులు పాల్గొన్నారు.



# స్టీల్ ప్లాంట్ కార్మిక సంఘాలతో సునీల్ అహిరా భేటీ



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆదేశాలతో నగర పర్యటనలో ఉన్న ఏఐసీసీ అధికార ప్రతినిధి సునీల్ అహిరా స్టీల్ ప్లాంట్ లో ఏఐటియుసి కార్యాలయంలో ఉక్కు పోరాట కమిటీ నాయకులతో భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధికార ప్రతినిధి జె్రిపోతుల ముత్యాలు అధ్యక్షత వహించారు. సమావేశంలో పోరాట కమిటీ చైర్మన్ ఆదినారాయణ మాట్లాడుతూ 2021 లో కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ని స్టేటజిక్ సేల్ లో భాగంగా 100% పెట్టుబడుల ఉపసంహరణ కేంద్ర ప్రభుత్వ సంస్థ దీపం తీసుకుందని, ఆ ప్రకటన వెలువడిన దగ్గర నుండి ప్రైవేటికరణకు వ్యతిరేకంగా అన్ని రాజకీయ పార్టీల మద్దతుతో పోరాటం చేస్తున్నామని, కాని కేంద్రం ఇంత వరకు నిర్ణయం వెనక్కి తీసుకోలేదని ఆయన తెలిపారు. కొద్ది నెలల క్రితం 11400 కోట్లు ఇచ్చి స్టీల్ ప్లాంట్ ని కాపాడేసామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించుకున్నాయని కాని అవి పదవి విరమణ పొందిన వారికి మరియు బ్యాంక్ అప్పులకి వడ్డీ కట్టడానికి మాత్రమే సరిపోయిందని, దాని ద్వారా ఎలాంటి ముడి సరుకు కూడ కొనడం జరగలేదని పోరాట కమిటీ వైస్ చైర్మన్ అయోధ్య రామయ్య వివరించారు. పోరాట కమిటీ టెంట్ కన్వీనర్ కే ఎస్ ఎన్ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కి సంవత్సరానికి 7.3 మిలియన్ టన్నులు ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉందని, అందుకు 10 లక్షల టన్నుల ఇనుప కనిజం అవసరం పడుతుందని, ప్రైవేట్ వ్యక్తుల దగ్గర కొనడం వల్ల సుమారు సంవత్సరానికి 4 వేల కోట్లు నష్టపోతున్నామని, స్టీల్ ప్లాంట్ ని చంపేయాలనే ఉద్దేశంతో కార్మికులను తొలగిస్తున్నారని, కేవలం ఒక సంవత్సరంలో 5000 మందికి పైగా కార్మికులను తొలిగించారని ఆయన తెలిపారు.రాహుల్ గాంధీ స్టీల్ ప్లాంట్ కి రావాలని, ఆయన ఉక్కు ఉద్యమాన్ని ముందుండి నడపాలని పోరాట కమిటీ నాయకులు సునీల్ అహిరాకు విజ్ఞప్తి చేసారు.కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షుడు వేగి వెంకటేష్, పీసీసీ స్పోక్స్ పర్సన్ అమర్ జహా బేగ్,డీసీసీ కోఆర్డినేటర్ ఎల్ ఎన్ హాసిని వర్మ, ప్రధాన కార్యదర్శి గౌతమ్ కుమార్,తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి,మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ అలి కనేమార్,కాంగ్రెస్ మాజీ కన్వీనర్ గవర వెంకటరమణ,ఉక్కు పోరాట సమితి సభ్యులు జె్రిపోతుల ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయండి

## – జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయానికే పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ ప్రధానకార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ ఇంజనీరింగ్ విభాగం పై అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, పర్యవేక్షక ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నగరంలో జీవీఎంసీ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు త్వరతగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పబ్లిక్ వర్క్, మెకానికల్ పనులు, తాగునీటి సరఫరా మొదలైన వాటిపై సుధీర్ఘంగా చర్చించి అధికారులకు కొన్ని సూచనలు చేశారు. అలాగే అభివృద్ధి పనుల అంచనాలను తయారు చేసేటప్పుడు పూర్తి వివరాలను పొందుపరచాలన్నారు. నగరంలో ప్రధాన రహదారులకు అదనంగా స్పీడ్ బ్రేకర్లు వేస్తున్నారని, సేఫ్టీ కమిటీ నిర్ణయం మేరకే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. గ్రాంట్లు, బడ్జెట్లకు అనుగుణంగా అవసరం ఉన్నచోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. 15వ ఆర్థిక సంఘం సంబంధించి ఎంత కేటాయింపు జరిగింది ఎంత ఖర్చు చేశారు. ఎంత విడుదల కావలసి ఉంది అని అధికారులను ఆరా తీశారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల ఆలస్యంపై కమిషనర్ అధికారులను అడిగి వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. పి.జె.ఆర్.ఎస్. లో రోడ్లు పై గుంతలు కాలువలు తాగునీటి విభాగంపై అధికంగా ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. నీటి చార్జీలు, భూగర్భ డ్రైనేజీ చార్జీలు వసూలు చేయాలని, సుదీర్ఘకాలం నీటి చార్జీలు చెల్లించని వారి నీటి కనెక్షన్లకు ముందుగా నోటీసులు జారీ చేసి అనంతరం తొలగించాలని ఆదేశించారు. అనంతరం బీచ్ రోడ్ ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు పలు ప్రాజెక్టుల అమలుపై ఎస్ ఆర్ యు టీం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కమిషనర్ తిలకించారు. ఇంజనీరింగ్ విభాగంతో సంయుక్తంగా విశాఖ నగర అభివృద్ధికి పలు వినూత్న ప్రాజెక్ట్ లను సూచించి తగు ప్రణాలికలను సిద్ధం చేయాలన్నారు. ఈ సమీక్షలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీర్లు ఉపకార్య నిర్వహణ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# 7 న పోర్టు పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

## – పూర్వ విద్యార్థిని, ఒలింపియన్ జ్యోతి ఎర్రాజీ రాక



**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల ఏడవ తేదీన శివాజీ పార్కు వేదికగా ఈ సమ్మేళనం నిర్వహించేందుకు విశాఖ పోర్టు పూర్వ విద్యార్థుల సంక్షేమ సంఘం (సాలగ్రామపురం) చురుగ్గా ఏర్పాటు చేస్తోంది. ఈ సమ్మేళనంలో పోర్టు స్కూల్ పూర్వ విద్యార్థిని, ఒలింపియన్ జ్యోతి ఎర్రాజీ పాల్గొంటున్నారు. పోర్టు స్కూల్ లో చదివి అంతర్జాతీయ క్రీడాకారిణిగా ఎదిగిన జ్యోతి ఎర్రాజీ తన చిన్న నాటి స్నేహితులను కలుసుకునేందుకు ఏడో తేదీన విశాఖ వస్తున్నారు. ఈ మేరకు సంఘం ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తోంది. ఆనాటి అనుభూతులను పూర్వ విద్యార్థుల ముందుకు తీసుకు వచ్చే ప్రయత్నం చేస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు నాగనబోయిన నాగేశ్వరరావు, ఆర్. అనిల్ కుమార్ తెలిపారు. వివిధ వ్యాపార సంస్థలకు చెందిన స్టాల్స్ ఈ సమ్మేళనంలో ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. పోర్టు యాజమాన్యం 1969 లో తమ ఉద్యోగుల పిల్లల కోసం సాలగ్రామపురంలో పాఠశాల నెలకొల్పింది. 1982లో మొదటి పదవ తరగతి బ్యాచ్ బయటికి వెళ్ళింది. ఈ పాఠశాల సేవలు 2024తో ముగిసాయి. పోర్టు యాజమాన్యం తమ సేవలను విరమించుకుంది. ఇప్పటి వరకు 42 బ్యాచ్ లు బయటికి వెళ్లాయి. ఏడవ తేదీన నిర్వహించే పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అన్ని బ్యాచ్ ల పూర్వ విద్యార్థులు పాల్గొంటున్నారు. ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న పూర్వ విద్యార్థిని, ఒలింపియన్ జ్యోతిని ఘనంగా సత్కరించుకునేందుకు తామంతా ఎదురుచూస్తున్నట్లు అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు.

# ఆనందపురం అడ్డాగా బెల్ట్ మాఫియా

## – లోకల్ పోలీసుల నిఘా శూన్యం..!



**ఆనందపురం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమ గా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో స్థానిక పోలీసులు ప్రత్యేక దాడులు నిర్వహించారు.సిటిఎఫ్ భాస్కరరావుకి అందిన సమాచారం మేరకు, ఆనందపురం పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పి. శివ , పోలీసు సిబ్బంది మరియు .సిటి ఎఫ్ సిబ్బందితో కలిసి మొదట మామిడిలోవ గ్రామంలో, జి. నాగరాజు (42) బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు అతనిని అదుపులోకి తీసుకొని అతను వద్ద నుంచి నుంచి 180 ఎం ఎల్ సామర్థ్యంలోని 95 మద్యం బాటిళ్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. రెండవది గండిగుండం గ్రామంలో నిర్వహించిన దాడిలో కె. గంగరాజు (42) అక్రమంగా మద్యం విక్రయం చేస్తూ కనిపించడంతో అతడిని అదుపులోకి తీసుకొని. అతని వద్ద నుండి 180 ఎమ్ ఎల్ 211 బాటిళ్లను స్వాధీనం పరుచుకున్నారు. నిందితుల ఇద్దరు పై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని పోలీసులు తెలిపారు. ఈ కేసును. ఎస్ ఐ జి. సంతోష్ దర్యాప్తు చేస్తున్నారు.



# అమ్మచెక్కిన బొమ్మను విజయవంతం చెయ్యండి -భీశెట్టి

**విశాఖపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** దేశవ్యాప్తంగా ఒక తెలుగు నాటిక కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తున్న అమ్మచెక్కిన బొమ్మ నాటికను విజయనగరం జిల్లా ప్రజలు యువతీ యువకులకు చూడాలనే ఉద్దేశంతో డాక్టర్ పి.వి.జి.రాజు కళావేధిక,మరియూ హెల్పింగ్ హ్యాండ్స్ ఇగ్రాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్ 7 ఆదివారం రాత్రి 7 నుండి 8 వరకూ స్థానిక గురజాడ కళాభారతి ఓపెన్ ఆడిటోరియం లో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశామని డాక్టర్ పీవీజీ రాజు కళావేధిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు, గురువారం కమీటీ సభ్యులతో కలిసి నాటక వివరాలు విడుదల చేసారు ఈ సందర్భంగా భీశెట్టి మాట్లాడుతూ గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్, తెలంగాణా కళాకారులు అమ్మచెక్కిన బొమ్మ నాటిక ద్వారా సమాజానికి మంచి సందేశాన్ని అందిస్తున్నారని రచయిత జ్యోతిరాజ్ భీశెట్టి, దర్శకుడు డాక్టర్ వెంకట్ గోవాడ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో ఈ నాటిక ఎక్కడ ప్రదర్శన జరిగినా అద్భుతమైన ప్రజాదరణ పొందుతుంది అందుకే విజయనగరం లో ఏర్పాటు చేశామని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చెయ్యాలని సమయానికి నాటిక ప్రారంభిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రేగాన శ్రీనివాసరావు, తుమ్మగంటి రామ్మోహన్ రావు,బోర రమేష్,తాడేపల్లి నాగేశ్వరరావు, ఇప్పలవలస గోపీ, దవడ కొండబాబు,పిడకల ప్రభాకరరావు, జలంత్రి రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.



# అవంతి లో అంగరంగ వైభవంగా అంబళం పూజ



**పద్మనాభం, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** అవంతి ఇంజినీరింగ్ కళాశాల తగరపువలస లో నిత్య దైవా ఆథ్యాత్మిక ఆరాధికుడు ముత్తం శెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అంబళం పూజ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. అంబళం పూజ లో బాగంగా విద్యుత్ దీపాలతో,పుష్పాలతో స్వామి వారి మండపాన్ని అంగరంగ వైభవంగా అలంకరించారు.బ్రహ్మశ్రీ ప్రవీణ్ కుమార్ నంబూద్రి (కేరళ తంత్రి) వారు ముత్తంశెట్టి శ్రీనివాసరావు తో వేద మంత్రాలు మద్య పలు రకాల ద్రవ్యాలు తో పాటు పలు రకాల పుష్పాలతో,పసుపు కుంకుమ లతో అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజాభిషేకాలు చేయించారు.శీరస్తు భజన మండలి తులసి దాస్ వారు ఆలపించిన భజన కీర్తనలు తో పూజా ప్రాంగణం అంతా పులకించి పోగా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి అదిక సంఖ్య లో వచ్చిన భక్తులు ఆథ్యాత్మికలో పునీతులు అయినారు. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ చరిత్ర లో ఆచారాలను మించిన దర్మాలు లేవని అన్నారు.కార్తీక మాసం వచ్చింది అంటే చాలు అయ్యప్ప స్వామి లకు ప్రత్యేక పండుగ వాతావరణం సంతరించుకున్నట్లే అని,ఆథ్యాత్మిక సేవలో నేటికి ఇరవై సంవత్సరాల కాలం నుంచి అయ్యప్ప స్వామి మాలాదారణ దీక్షలో కొనసాగడం జరిగింది అని,అంబళం పూజ అనేది ముఖ్యంగా అయ్యప్ప స్వామి భక్తులు నిర్వహించే ఒక ప్రత్యేక మైన పూజ నలభై ఒక్క రోజుల పాటు భక్తులు అత్యంత నిష్ట భక్తి శ్రద్ధలతో పూజలు స్వామి వారికి నిర్వహిస్తారని అని,మానవ జీవితంలో ఎన్ని సిరి సంపదలు ఉన్నా ఆథ్యాత్మికత ను మించినది ఏమి లేదని,దాని సాటి మరేది రాదని అన్నారు.అన్ని కలిగి ఉన్న నా జీవితంలో దైవ ఆథ్యాత్మికత కే తొలి ప్రాధాన్య ఇస్తానని అన్నారు. అనంతరం అవంతి ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వామి వారి బిక్ష లో స్వామి, భవాని,శివ భక్తులు పాల్గొని స్వామి వారి మెండైన ఆశీర్వాదాలు తీసుకున్నారు.ఈ కార్యక్రమం లో అవంతి విద్యా సంస్థల చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు,ప్రెసిడెంట్ జ్ఞానేశ్వరి, వైస్ ప్రెసిడెంట్ శివ నందీష్ బాబు, ప్రదాన కార్యదర్శి డా.ప్రియాంక, మెసేజింగ్ డైరెక్టర్ శ్రావణ్ కుమార్,కోడలు శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధికి ప్రత్యేక శిబిరం




విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 4 మేజర్ న్యూస్ : గాయత్రీ విద్యా పరిషత్ డిగ్రీ, పి జి కాలెజ్ ఎన్ ఎస్ ఎస్ యూనిట్ రిషికొండ గ్రామం లో. కొనసాగుతుంది. గురువారం ప్రత్యేక సేవా శిబిరం ఏం పి పి స్కూల్‌లో జరిగింది. ఈ సందర్భంగా గాయత్రీ కాలేజీ ప్రిన్సిపాల్ కె ఎస్ బోస్, ఇంజ నీరింగ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి వి వినయ్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ కుమార్ స్కూల్ హెచ్.ఎం సంతోష్ హెచ్.ఎం. పుణ్యవతి పాల్గొని విద్యార్థుల కు సమాజా భి వృద్ధి గురించి తెలిపారు. ఈ శిబిరం ఋషికొండ గ్రామంలో ఏడు రోజుల పాటు జరుగుతుంది ని ఈ శిబిరంలో 50 మంది పురుషులు మరియు మహిళా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ శిబిరం ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మి నారాయణ పర్యవేక్షణలో నిర్వహించబడింది.

# విద్యార్థులకు సమతుల్య ఆహారంపై అవగాహన కార్యక్రమం

**అనందపురం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం గంభీరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను విశాఖ అకాడమీ ఆఫ్ ఫిజియో మెడికల్ సైన్సెస్ కళాశాలకు చెందిన వైద్య సిబ్బంది, ట్రైనీ డాక్టర్లు మొత్తం 60 మంది సందర్శించారు. విద్యార్థుల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్య బృందం న్యూట్రిషన్ ఆహారం అవసరం, సమతుల్య ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, వ్యక్తిగత పరిశుభ్రత ప్రాముఖ్యతపై విద్యార్థులకు తెలియజేశారు. చేతులు సరిగ్గా శుభ్రపరచుకునే విధానం, బ్రష్ చేయు సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలు, పరిసరాల పరిశుభ్రత ఆరోగ్యంపై చూపే ప్రభావం వంటి అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్‌గా వివరించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు.వి.వి. ప్రసాద్, విద్యార్థులకు ఉపయోగకరమైన సమాచారాన్ని అందించిన వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ప్రత్యూష రెడ్డి, అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రామ తులసి, ఫిజియోథెరపీ విద్యార్థులు, ఉపాధ్యాయులు లలితాదేవి, శివగంగా వరలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.




# స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థుల ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వసంతాలు పూర్తిచేసుకొన్న సందర్భంగా డైమండ్ జూబ్లీ వేడుకల్లో భాగంగా గ్రీన్ సిటీ పాఠశాల ప్రిన్సిపల్ పి సుశీల పర్యవేక్షణలో గుండి యశోద కనకరాజు కుమార్ ఆధ్వర్యంలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ డాక్టర్, మారుతి హరీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కూడా స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని ప్రతి ఒక్క విద్యార్థి ఇందులో భాగం కావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైనింగ్ కౌన్సిలర్ గుండి జానకిరామ్,గైడ్ కెప్టెన్ ఎం భవాని,జి సౌజన్య పాఠశాల క్యాంపస్ ఇంచార్జ్ బి రంజిత్ కుమార్, కాటన్ గైడ్స్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో డెమ్‌కాన్-25 రెండురోజుల సదస్సు




**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** డిమెన్షియా వ్యాధి నివారణ, చికిత్స అవగాహన పై సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జాతీయ స్థాయి స్వచ్ఛంద సంస్థ డిమెన్షియా ఇండియా అలయన్స్, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) ఆసుపత్రి, స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్, నిమ్ హేన్స్-సెంటర్ ఫర్ బ్రెయిన్ రీసెర్చ్, ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ బిహేవియర్ అండ్ అల్కెడ్ సైన్సెస్, ప్రభుత్వ మానసిక ఆరోగ్య సంస్థ సంయుక్తంగా ఈ నెల 5,6 తేదీలలో డెమ్‌కాన్-2025 పేరిట సమావేశాలను నిర్వహిస్తున్నాయని సమావేశాల నిర్వాహక కార్యదర్శి డాక్టర్ ఎన్.ఎస్.రాజు తెలిపారు. రెండు రోజుల పాటు గీతం వైద్య కళాశాల వేధికగా జరిగే ఈ జాతీయ సమావేశాలకు దేశం లోని వైద్యులు, పరిశోధకులు, విధాన నిర్ణేతలు, విద్యార్థులు, ఆసుపత్రులు, వృద్ధాశ్రమాలు, సంరక్షకులు మరియు వృద్ధుల సంరక్షణ సంస్థలతో సహ దాదాపు 800 మంది ప్రతినిధులు హాజరవుతున్నారన్నారని ఆయన తెలాపారు. ఈ సమావేశాలకు ముఖ్యఅతిధిగా విశాఖపట్నం కలక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ ఎమ్.ఎస్. హరేంద్రప్రసాద్, డిఎమ్ఇ కార్యాలయంలో మానసిక ఆరోగ్యం కోసం రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ నీలిమా సురపనేని మరియు సీనియర్ న్యూరాలజిస్ట్, న్యూరోడిజెనరేటివ్ డిజార్డర్స్‌పై జాతీయ నిపుణురాలు డాక్టర్ రాజిందర్ కె.ధమిజా కూడా గౌరవ అతిధిలుగా పాల్గొనున్నారు. డిమెన్షియా ఇండియా అలయన్స్ ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖతో రాష్ట్ర డిమెన్షియా కార్యచరణ ప్రణాళికను అభివృద్ధి చేయడంలో దగ్గరగా పనిచేస్తోందని తెలిపారు. డెమ్‌కాన్-25 భాగంగా, జిల్లాలలో డిమెన్షియా సంరక్షణను బలోపేతం చేయడానికి, ముందస్తు గుర్తింపు కోసం సామర్థ్యాన్ని పెంపొందించడానికి రిఫెరల్ మరియు కమ్యూనిటి-స్థాయి మద్దతు కోసం ప్రభుత్వ వైద్యులకు ప్రత్యేక శిక్షణా సెషన్‌లు కూడా నిర్వహించబడతాయి. జిల్లా నాయకత్వం, రాష్ట్ర మానసిక ఆరోగ్య అధికారులు మరియు జాతీయ నిపుణులు ఉనికి "చర్యకు అవగాహన" అనే సమావేశాన్ని నడిపించే సహకార స్ఫూర్తిని తెలిపారు.

# 450 కుటుంబాలను దత్తత తీసుకున్న గీతం వైద్య విద్యార్థులు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** వైద్య విద్యార్థులకు ప్రజారోగ్యం పట్ల బాధ్యతను, అవగాహనను పెంచడానికి నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్ఎమ్‌సి) ఆదేశాల మేరకు గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ (జిమ్‌సర్) వైద్య కళాశాలలో ఈ ఏడాది కొత్తగా చేరిన ఎంబిబిఎస్ -2025 బ్యాచ్ కోసం ఫ్యామిలీ అడాప్షన్ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. స్థానిక రుషికొండ గ్రామంలోని 450 కుటుంబాలను 150 మంది వైద్య విద్యార్థులు ఈ సందర్భంగా దత్తతకు స్వీకరించారు. మూడు సంవత్సరాల పాటు ఆయా కుటుంబాల ఆరోగ్య పరిస్థితులను గీతం వైద్య విద్యార్థులు పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమ ప్రారంభ సందర్భంగా జిమ్‌సర్ సామాజిక వైద్య విభాగం ప్రొఫెసర్ డాక్టర్ బి.శ్రీవిద్య మాట్లాడుతూ ఫ్యామిలీ అడాప్షన్ ప్రోగ్రామ్ యొక్క ప్రధాన లక్ష్యం వ్యక్తిగత మరియు కుటుంబ ఆరోగ్యం పై సమాజపు అంశాలు ఎలా ప్రభావితం చేస్తాయో భవిష్యత్ వైద్యులకు అవగాహన కల్పించడం అని చెప్పారు. కుటుంబాలతో క్రియాశీలకంగా సంభాషణ జరపడం ద్వారా విద్యార్థులు కమ్యూనిటీ ఆరోగ్య అవసరాల పై విలువైన అవగాహన పొందుతారని, ఇది వారి క్లినికల్ శిక్షణకు తోడ్పడుతుందని పేర్కొన్నారు. మూడు సంవత్సరాల కాలం ముగిసే సమయానికి విద్యార్థులు తమకు కేటాయించిన కుటుంబాల ఆరోగ్య పురోగతి పై ఒక సమగ్ర నివేదిక సమర్పిస్తారని తెలిపారు. రుషికొండ గ్రామంలో జరిగిన ఉచిత వైద్య శిభిరంలో జిమ్‌సర్ సంద్వారా విద్యార్థులు ప్రజలతో నేరుగా మమేకమై అవగాహన పెంపొందించుకునే అర్ధంతమైన నేర్చుకునే అనుభవాన్ని పొందుతారని అన్నారు. మూడు సంవత్సరాల కాలంలో విద్యార్థులు కుటుంబ సభ్యులతో మాట్లాడి మౌలిక ప్రజాగణాంక వివరాలు పర్యావరణ ఆరోగ్య పరిస్థితులు, ఆహరపు అలవాట్లు ఇతర ఆరోగ్య నిర్ధారక కారకాలను అంచనా వేస్తారని అదనంగా రక్తపోట కొలతలు, పోషకాహార మూల్యాంకనాలు మరియు క్లీనికల్ పరీక్షలు వంటి ప్రాధమిక వైద్య సేవలను అధ్యాపకులు పర్యవేక్షణలో నిర్వహిస్తారని ఆమె తెలిపారు. జిమ్‌సర్ ఆపరేషన్స్ విభాగం అధిపతి డాక్టర్ బి.కార్తీక్ మాట్లాడుతూ దత్తత తీసుకున్న కుటుంబాల ఆరోగ్య పరీక్షలు మరియు ఔషధాలు సహ వైద్య ఛార్జీల పై 50 శాతం రాయితీను ఇప్పటికే అందుబాటులో ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి అదనంగా అందిస్తామన్నారు. రుషికొండలోని స్వర్ణభారతి నగర్ సామాజిక భవనంలో నిర్వహించిన ఉచిత వైద్య శిభిరంలో పాల్గొన్న రుషికొండ గ్రామ పెద్ద,పోలమాంబ ట్రస్ట్, ధర్మకర్త చెన్నాదాస్ జిమ్‌సర్ వైద్య సేవలను అభినందించారు. వైద్య విద్యార్థులు గ్రామాలను దత్తత స్వీకరించడానికి ముందుకు రావడం సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని కొనియాడారు. ఈ వైద్య శిభిరంలో భాగంగా ఉచిత పరీక్షలు, మందులను అందజేశారు.



# ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం పోస్టర్ ఆవిష్కరణ



**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం సౌజన్యంతో అనకాపల్లి దాడి వీరునాయుడు కళాశాలలో డిసెంబర్ 8వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్వహించనున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం(ఎఫ్.డి.పి) బ్రోచర్ ను యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ ఈ రోజు తన కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్ర విశ్వవిద్యాలయం వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా మూడు రోజులపాటు అనకాపల్లి జిల్లా పరిధిలోని అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, అచ్యుతాపురం మొదలగు ప్రాంతాలలోని యూనివర్సిటీ అనుబంధ రూరల్ కళాశాలల అధ్యాపకులకు ఆధునిక సాంకేతికతను అందిచే ఉద్దేశ్యంతో నిర్వహిస్తున్నామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మరియు మిషన్ లెర్నింగ్ కోర్సులలో శిక్షణా కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయ ఆచార్యులు, ప్రముఖ ఐ.ఐ.టి ప్రొఫెసర్లచే నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన అధ్యాపకులు వారి కళాశాలలో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యను అందించగలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. రాంబాబు, కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్, సి.డి.సి డీన్ ప్రొఫెసర్ టీ.వీ కృష్ణ, డీన్ ఔట్రీచ్ ప్రొఫెసర్ డి. లలిత భాస్కరి మరియు కళాశాల ప్రిన్సిపల్ కోరిబిల్లి రమేష్ పాల్గొన్నారు.

# దుప్పట్లు పంపిణీ

**కోటబొమ్మాళి, డిసెంబరు 4, మేజర్‌న్యూస్:** స్థానిక కొత్తమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు నౌగాపు నాగరాజుచే సంతబొమ్మాళి మండలం వల్లేవలస మా బడి స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆర్థిక సాయంతో గురువారం నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యకమ్రంలో సంస్థ ప్రతినిధులు రెడ్డి సూరిబాబు మాస్టర్, ఇప్పిలి అప్పన్న, శివ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు నౌగాపు సుశీల తదితరులు ఉన్నారు.



## 13 వార్డు రామాలయం వద్ద అన్నదానం

### - గ్రామ అధ్యక్షులు పి ఐ బాలరాజా ఆధ్వర్యంలో....



జీవీఎంసీ, 13 వార్డు పరిధి, సెక్టర్ -4, వెర్నిదుర్గానగర్లో గల శ్రీ వె ర్నిదుర్గాయువజన సంక్షేమ సంఘం అధ్యక్షులు పి ఐ బాలరాజు ఆధ్వర్యంలో ప్రతి గురువారం రామాలయంలో నిర్వహించే నారాయణ సేవలో భాగంగా దాతలు గండిబోయిన అప్పలస్వామి, దేవి దంపతులు, ఎస్ నాగేశ్వర్రావు, ఎస్ శ్రీనివాసరావు నవిరి కృష్ణవేణి కుటుంబాల ఆర్థిక సహాయం తో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. శివారు గ్రామాల నుంచి భక్తులు పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. కార్యక్రమం లో ఈ దాతల కుటుంబాల తో పాటు పాలక వర్గ సభ్యులు, సాయి సేవకులు పాల్గొన్నారు.

## సీసీ డ్రైనెజ్ నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన ఎంపిపి రాంబాబు



**పద్మనాభం, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** పద్మనాభం పంచాయతీ ఎస్టి కాలనీలో డ్రైనెజ్ వ్యవస్థ లేక పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కోలనీ వాసులకు చెప్పుకోగానే వెంటనే స్పందించిన మండల పరిషత్ అద్యుక్షులు కంటుభోతు రాంబాబు మండల పరిషత్ నిధుల నుంచి 5 లక్షల రూపాయలు డ్రేనెజ్ నిర్మాణం కి శంకుస్థాపన చేశారు. అనంతరం మండల పరిధిలో ఉన్న 11 గ్రామాల్లో ఉన్న అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు చేయడం కోసం 13 లక్షల రూ నిదులు విడుదల చేసి, పనులు అన్ని త్వరితగతిన పూర్తి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ తాలాడ పాప, పద్మనాభం ఎంపిటిసి కంటుభోతు లక్ష్మి నాయుడు,వైసిపి సీనియర్ నాయకులు తాలాడ పద్దు,తెలుగుదేశం సీనియర్ నాయకులు కంటుభోతు ఎర్రి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపిన రామలింగేశ్వరరావు

**గోపాలపట్నం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, జోన్8, కార్యాలయం పరిధిలో గల సచివాలయం సంఖ్య507,చిన్నముసిడివాడలో జరిగినటువంటి అనాధికారిక నిర్మాణం పై టౌన్ ప్లానింగ్ అధికారులు ఉక్కు పాదం మోపి చర్యలు తీసుకున్నారు. ఏసీపి మాట్లాడుతూ ప్లానింగ్ నియమ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ నిర్మించిన ఏ నిర్మాణం పైన చర్యలు తీసుకోవడానికి మేము సిద్ధంగా ఉన్నామని జోన్8 ప్లానింగ్ ఏసీపి రామలింగేశ్వరరావు,తెలిపారు ఈ నిర్మాణాలు మరల పునర్నిర్మాస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,మరికొన్ని నిర్మాణాలు మా దృష్టికి వచ్చాయని వాటిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు అక్రమ నిర్మాణాలు పై తీసుకున్న చర్యలతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు



## రీజినల్ ఇన్నోవేషన్ మీట్ లో ఏయూకు ఉత్తమ ఐఐసి పోస్టర్ అవార్డు

**విశాఖ ఎడ్యుకేషన్, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** ఇన్స్టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ రీజినల్ మీట్ లో ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఐఐసి ఉత్తమ పోస్టర్ అవార్డు లభించింది. ఇటీవల గీతం విశ్వవిద్యాలయంలో జరిగిన ఐఐసి రీజినల్ -మీట్ ఫేజ్ త్రీ లో ఈ అవార్డును ఏయూ సాధించడం జరిగింది. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ యొక్క ఇన్నోవేషన్ సెల్ ఇన్నోవేషన్ ఆఫీసర్ సెల్వరాణి సెల్వకుమార్ ఈ సర్టిఫికేట్ను ఏయూకు ప్రదానం చేశారు. ఇది ప్రాంతీయ వేదికపై విశ్వవిద్యాలయానికి దక్కిన విజయంగా ఇది నిలుస్తోంది. ఈ సందర్భంగా దీనికి కారణమైన వారిని ఏయూ ఉపకులపతి ఆచార్య జి.పి రాజశేఖర్ తన కార్యాలయంలో గురువారం అభినందించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఆవిష్కరణల ఆధారిత విద్యను బలోపేతం చేయడంలో బలమైన స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను పెంపొందించడంలో జరుగుతున్న కృషికి నిదర్శనంగా ఈ అవార్డు నిలుస్తోంది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం తరపున ఐ ఐ సి స్టూడెంట్ కన్వీనర్లుగా తడేలా వినయ్ కుమార్, సోమయాజుల వి. సౌజన్య సుదీక్ష, స్టూడెంట్ స్టార్టప్ కోఆర్డినేటర్ షేక్ సయ్యదా షిరీన్, ఇన్నోవేషన్ యాక్టివిటీ కోఆర్డినేటర్గా సయ్యద్ జునైద్ అహ్మద్ పాల్గొన్నారు. ఈ పోస్టర్ ఆంధ్ర విశ్వవిద్యాలయంలో అభివృద్ధి చెందుతున్న మరియు సమగ్రమైన ఆవిష్కరణ మరియు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా నిలిపే వ్యవస్థను సూచించింది. స్టార్టప్ ఇంక్యుబేషన్, ప్రీ-ఇంక్యుబేషన్ సౌకర్యాలు, రీసెర్చ్- డెవలప్మెంట్ మౌలిక సదుపాయాలు, మేధో హక్కులు, పరిశ్రమల సహకారం, మెంటార్షిప్ మద్దతు, ఇంటర్న్ షిప్లు మరియు విద్యార్థుల నేతృత్వంలోని ఆవిష్కరణ కార్యక్రమాలలో వృద్ధిని దీనిలో ప్రదర్శించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం గత మూడు విద్యా సంవత్సరాలుగా ఐఐసి ఫ్రేమ్వర్క్ లో భాగంగా స్థిరంగా 4- స్టార్ రేటింగ్ను కొనసాగిస్తోంది. ఈ కార్యక్రమంలో వివిధ విద్యాసంస్థలు తమ ఆవిష్కరణల ప్రయాణం, కార్యక్రమాలు మరియు గణనీయమైన విజయాలను ప్రదర్శిస్తూ పోస్టర్లను ప్రదర్శించాయి. ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రదర్శించిన పోస్టర్ ప్రత్యేకంగా నిలుస్తూ, స్పష్టత, సృజనాత్మకత, సంస్థాగత శ్రేష్ఠతకు గుర్తింపుగా ఐఐసి సంస్థలచే ఉత్తమ ఐఐసి పోస్టర్ల ప్రదర్శన గా సర్టిఫికేట్ను పొందింది. విశ్వవిద్యాలయ ఆవిష్కరణ మరియు ఔత్సాహిక పారిశ్రామివేత్తలను తీర్చిదిద్దే వవ్యవస్థను బలోపేతం చేస్తున్న ఐఐసి ప్రెసిడెంట్ ప్రొఫెసర్ జి. ఎం. జి. రాజు, ఆంధ్ర విశ్వవిద్యాలయ సిసిడిసి డీన్ ప్రొఫెసర్ వజీర్ మహమ్మద్ ల నిరంతర మార్గదర్శకత్వంలో ఈ విద్యార్థి బృందం ఈ ఘనతను సాధించింది. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జి. పి. రాజశేఖర్ ఐఐసి- ఏయూ బృందం ఆదర్శప్రాయమైన ప్రాతినిధ్యం, సాధిస్తున్న ప్రగతి పట్ల అభినందనలు తెలిపారు. విశ్వవిద్యాలయ ఆవిష్కరణ సంస్కృతిని అభివృద్ధి చేయడంలో మరియు భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న ఆవిష్కరణ- స్టార్టప్ పర్యావరణ వ్యవస్థలో ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని అగ్రగామిగా నిలబెట్టడంలో వారి కృషిని ఆయన అభినందించారు.

## భీమిలి మంగమారిపేటలో కోటి సంతకాలు కార్యక్రమం లో సిరమ్మ




**పద్మనాభం, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** గురువారం భీమిలి నియోజకవర్గం, భీమిలి 4వ వార్డు , మంగమారి పేటలో డి. కొండబాబు మరియు వైసీపీ యువజన విభాగం అధ్యక్షుడు భీమిలి నియోజకవర్గం పాల్ రమణ ఆధ్వర్యంలో జరుగు కోటి సంతకాలు కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వైయస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరమ్మ తన తండ్రి గారి ఆదేశాలు మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల ప్రజా ఉద్యమం లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య , వైద్యం ప్రజలకనీస హక్కు అని , ఇప్పుడు కూటమి ప్రభుత్వం వీటిని ప్రజలకు దూరం చేస్తోందని అన్నారు. మెడికల్ కాలేజీలకు వ్యతి రేకంగా ఈ కోటి సంతకాలు కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ ప్రజాప్రతినిధులు, స్థానిక ముఖ్య నాయకులు, కార్య కర్తలు,చిన్న శ్రీను సోల్జర్స్ ఉపాధ్యక్షుడు తోట వాసు, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సత్యనారాయణ స్వామి ఆలయంలో ఘనంగా మార్గశిర పౌర్ణమి!



**విశాఖ సిటీ, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్:** విశాఖ పూర్ణ మార్కెట్ ఇసుక కొండ పై కొలువై ఉన్న దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థానంలో గురువారం నాడు మార్గశిర పౌర్ణమి వైభవంగా జరిగింది. శ్రీ పాంచరాత్ర ఆగమ సంప్రదాయంలో ఆలయ ప్రధాన అర్చకులు పి నరసింహాచార్యులు స్వామివారికి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. ఉదయం 4:00 గంటల నుండి భక్తులందరూ ముందుగా ధ్వజస్తంభాన్ని మ్రొక్కి ఐదు ప్రదక్షణలు చేసినంతరం స్వామివారిని దర్శించుకున్నారు. 167 మంది భక్తులు తో సత్యనారాయణ స్వామి వ్రతములు ఘనంగా నిర్వహించారు. ఈ వ్రతంలో పాల్గొన్న దంపతులకు శేష వస్త్రం, స్వామి వారి ఫోటో, నూక ప్రసాదం అందజేసి వేద ఆశీర్వచనం చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమం నిర్వహించామని ఆలయ ఈఓటి రాజగోపాల్ రెడ్డి తెలిపారు.



## మినిమం టైమ్ స్కేల్ (ఎం టి ఎస్ ) మంజూరు చేయండి

### "మండల తహాశీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన క్లస్టర్ రిసోర్స్ మానటరింగ్ ఉపాధ్యాయులు"

**ఎల్ ఎన్ పేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** మండలంలో నేడు సి ఆర్ పి లందరూ తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల తహాశీల్దార్ జె. ఈశ్వరమ్మకు వినతిపత్రం ఇచ్చారు. స్కూల్ కాంప్లెక్షల్లో ఏ,బి అనే రెండు రకాల క్లస్టర్ ప్రతిపాదిత విధానాన్ని విరమించాలని మండలంలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నామని కానీ తమ వేతనాలలో మాత్రం ఏ మాత్రం పెరుగుదల లేకుండా మమ్మల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని సమాన పనికి సమాన వేతనం కల్పించడం లేదని 2019లోనే మా సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరికీ మినిమం టైం స్కేల్ మంజూరు చేస్తూ 24,40,5పేరిట 3 జీవోలు విడుదల చేశారని కానీ నేటికీ అవి అమలు జరగలేదని ఇప్పటికైనా ప్రభుత్వం మా సేవలను గుర్తించి వెంటనే టైమ్ స్కేల్ మంజూరు చేసి విద్యా శాఖలో విలీనం చేయాలని దశల వారీగా రెగ్యులర్ చేయాలనీ రానున్న డీఎస్సీలో సిఆర్పిలందరికీ వెయిటేజ్ కల్పించాలని ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలని వినతిపత్రం సమర్పించారు.



వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ సిఆర్పి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పి. తవిటినాయుడు, అచ్యుతరావు ఎం.సింహాచలం, ఎం.శ్రీధర్ పాల్గొన్నారు.

# మధురవాడ ట్రాఫిక్ అట్టర్ ఫ్లాప్...!!

- **ట్రాఫిక్ పోలీసులు పనితీరు పై వాహనదారులు విమర్శలు**
- **అడుగడుగునా ట్రాఫిక్ జామ్**
- **ప్రధాన జంక్షన్లో కనిపించని పోలీసులు**
- **కారుషేడ్ వద్ద నిత్యం ట్రాఫిక్ అవస్థలు**
- **ట్రాఫిక్ పై దృష్టి సారించని సీఐ,ఎస్ఐ లు..!**





మధురవాడ, డిసెంబర్ 04, మేజర్‌న్యూస్: మధురవాడలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీతో వాహనదారులతో పాటు పాద చారులు కూడా పలు అవస్థలు పడుతున్నారు.క్రికెట్ స్టేడియం, కార్ షెడ్, డీ మార్ట్ ప్రాంతాలలో ఎక్కువగా ట్రాఫిక్ రద్దీ కనిపిస్తుంది.కార్ షెడ్ సిగ్నల్ పాయింట్ నుంచి ఒక్కసారి కిలోమీటర్ల పొడవునా భారీగా వాహనాలు నిలిచిపోతున్నాయి.దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ అవుతుంది. దీనికి తోడు ఫుట్ పాత్, రోడ్ల ఆక్రమణ కారణంగా కూడా ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది.అంతేకాకుండా పలువురు వాహనదారులు ఇష్టానుసారం రోడ్లపైన వాహనాలను పార్కింగ్ చేయడం కూడా ట్రాఫిక్ సమస్యకు కారణం అవుతుంది.మధురవాడ లో ఎప్పుడు ట్రాఫిక్ గండం ఏర్పడుతూనే ఉంది.డి మార్ట్ షాపింగ్ వద్ద అయితే పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఇక్కడ ట్రాఫిక్ అవస్థలు అన్ని ఇన్ని కావు. చాలామంది డిమార్ట్ కి వచ్చే వాహనదారులు తమ వాహనాలను రోడ్డు మీదగా పార్కింగ్ చేయడంతోనే సమస్యలు వస్తున్నాయి.అసలే ట్రాఫిక్ జామ్ తో పలువురు అవస్థలు పడుతుంటే మధ్యలోఆటో లు కూడా గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.సరైన ట్రాఫిక్ ప్రణాళిక లేకపోవడంతోనే ఈ ఇబ్బందులువస్తున్నట్లు పలువురు చెబుతున్నారు.కార్ షెడ్, స్టేడియం ప్రాంతాల్లో మాత్రం ప్రతిరోజు కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతూనే ఉంది.విచ్చలవిడిగా ఫుట్ పాత్ ఆక్రమలతో ఈ సమస్య మరింత జటిలమైంది.ఈ ప్రాంతంలో పార్కింగ్ లేని ఎన్నో కమర్షియల్ నిర్మాణాలు కొనసాగుతున్న అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇటువంటి నిర్మాణాలకు సంబంధించిన వ్యక్తులు కూడా తమ వాహనాలను రోడ్లను ఆక్రమించి అక్కడే పార్కింగ్ చేస్తున్నారు.ఈ ప్రాంతంలో అడుగడుగునా నిబంధనల ఉల్లంఘన జరుగుతూనే ఉంది. ఇంజినీరింగ్ వ్యవస్థ, మేధావులు ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సరి చేసినప్పటికీ ట్రాఫిక్ కష్టాలు తప్పడం లేదు.సర్వీస్ రోడ్ల పై మాత్రం ఆక్రమణలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ రోడ్లపై ఉన్న ఫుట్ పాత్ లను పూర్తిగా కబ్జా చేసి అక్కడ కొందరు వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. అంతేకాకుండా రోడ్లను కూడా ఆక్రమించి తమ వాహనాల పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారు. ఇక జాతీయ రహదారిపై ఆటోల ప్రయాణంతో పలు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఎప్పుడు రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మితిమీరిన వేగంతో వాహనదారులు వెళ్తూ ఉండటం కూడా ప్రమాదాలకు కారణం అవుతుంది. ఇక్కడ ఎక్కువగా ద్విచక్ర వాహనాలే ప్రమాదాలకు గురి కావడం లేదా రోడ్డు దాటుతున్న పాదచారులు ప్రమాదాలకు గురవడం జరుగుతుంది.ఈ ప్రమాదాలలో ఎక్కువగా యువకులే మృతి చెందుతూ ఉండటం గమనార్హం.కొందరు మద్యం మత్తులో వాహనాలను వేగంగా పోనిస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారు.ఈ ప్రమాదాలలో మృతి చెందుతున్న వారి సంఖ్య కూడా ఎక్కువగానే ఉంటుంది.స్టేడియం దగ్గరికి వచ్చేసరికి ఇక్కడ ట్రాఫిక్ సమస్యలు మొదలవుతాయి.సర్వీస్ రోడ్లో వెళ్లినప్పటికీ అక్కడ వాహనాల పార్కింగ్ తో ఆ రోడ్డు కుదించుకుపోయి ట్రాఫిక్ ఇబ్బందులకు కారణమవుతుంది.ప్రధాన రహదారి మీదుగా వెళ్లే వాహనదారులు మాత్రం 100 కిలోమీటర్ల వేగం తక్కువ కాకుండా చాలా స్పీడ్ గా వెళ్తూ ఉండటం ప్రమాదాలకు కారణం అవుతుంది. కార్ షెడ్ వద్ద సిగ్నల్ వ్యవస్థ పనిచేసినప్పుడు వాహనాలు కిలోమీటర పొడవునా వేచి ఉండాల్సి వస్తుంది.దీంతో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది.ఇక్కడ సిగ్నల్ వ్యవస్థ పనిచేయని సమయంలో పరిస్థితులు చాలా దారుణంగా ఉంటాయి.ముఖ్యంగా మధురవాడ వంతెన రాష్ట్రంలో అత్యధికంగా విద్యార్థులు ఉండే ప్రభుత్వ పాఠశాల చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో సుమారు నాలుగువేలకు పైగా విద్యార్థులు అభ్యసిస్తున్నారు. ఈ పాఠశాలకు వెళ్లాలంటే మధురవాడ వంతెన కింద నుండి వెళ్ళాలి, ట్రాఫిక్ దాటి వెళ్ళటం వల్ల ఆలస్యం అవుతుందని జాతీయ రహదారిపై మధ్యలో ఏర్పాటు చేసిన గ్రిల్స్ దాటి వెళ్తుంటారు. విద్యార్థులు రహదారిలో వాహనాలు దాటి గ్రిల్స్ దాటే సమయం చాలా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రభుత్వ పాఠశాల ఎదురుగా జీవీఎంసీ నిధులతో పాదచారుల వంతెన నిర్మించేందుకు భీమిలి శాసనసభ్యులు శంకుస్థాపన చేసారు. జీవీఎంసీ అధికారులు గత కొద్దిరోజులు క్రితం సాయిల్ టెస్ట్ చేసారు. ఆరు నెలలలో పాదచారుల వంతెన పూర్తి చేస్తామని తెలిపారు. పాదచారుల వంతెన పూర్తయ్యితే ప్రమాదాలు నివారణ అవుతాయి. ముఖ్యంగా వంతెన కింద సర్వీస్ రహదారిలో నాలుగు చక్రాల వాహనాలను అనుమతించేవారు కాదు. ప్రస్తుతం వంతెన కింద ఇష్టాను సారం వాహనాలు వెళ్తుండటంతో వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతోంది. పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు మధురవాడ ప్రాంతంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.

### ట్రాఫిక్ పోలీసులు ఉన్న లేనట్లే..!!

మధురవాడ లో ట్రాఫిక్ సమస్యలకు నిలయంగా మారిపోయింది.నిత్యం రద్దీతో నానా అవస్థలు వాహనదారులు పడుతున్నారు.ప్రధాన జంక్షన్లో ఎక్కడ ట్రాఫిక్ పోలీసులు జాడ కనపడడం లేదు.కిలోమీటర్ల పొడవునా ట్రాఫిక్ జామ్ అయిన ట్రాఫిక్ పోలీసులు జాడ కరువైంది.కారుషేడ్ ప్రధాన జంక్షన్ లో కేవలం ఒక కానిస్టేబుల్ తప్ప ఇంకా ఎవరు ఉండరు దీనితో ట్రాఫిక్ కంట్రోల్ చేయడం లో మధురవాడ పోలీసులు విఫలమవుతున్నారనే స్థానిక ప్రజలు చెబుతున్నారు.మధురవాడ ట్రాఫిక్ రద్దీ పై సీపీ ఇప్పటికేనా దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని స్థానికంగా కోరుతున్నారు.

# క్రికెట్ మ్యాచ్ తో ట్రాఫిక్ ఆంక్షలు

- **కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలపాలి**
- **ట్రాఫిక్ ఆంక్షలు అందరూ తప్పక పాటించాలని సీపీ విజ్ఞప్తి**

(క్రైం బ్యూరో :మేజర్ న్యూస్)



పీఎం పాలెం, డాక్టర్ వైయస్సార్,ఏసీఏ,విడిసిఏ క్రికెట్ స్టేడియం లో ఈనెల 6తేదీన జరగనున్న భారత్ దక్షణాఫ్రికా మధ్య మూడో వన్ డే క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ప్రజల సౌకర్యం కోసం విశాఖ ట్రాఫిక్ పోలీసు అధికారులు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. మ్యాచ్ మధ్యాహ్నం 1.30 నుండి 11.30 గంటల వరకు కొనసాగనుంది.స్టేడియం కెపాసిటీ 28 వేలు. మధురవాడ క్రికెట్ స్టేడియం కు 28 వేల వచ్చే అవకాశం ఉంది. అలాగే వారి వాహనాలు కూడా వేల సంఖ్యలో ఉంటాయి.అదేవిధంగా మ్యాచ్ తో సంబంధంలేని వాహనదారులు మధురవాడ క్రికెట్ స్టేడియం వైపు ప్రయాణించకుండా వేరే మార్గాలలో ట్రాఫిక్ పోలీసులు తెలియజేస్తున్నారు.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే బస్సులు, ఇతర కమర్షియల్ వాహనాలు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి జురాంగ్ జంక్షన్ మీదుగా తిమ్మాపురం చేరి కుడివైపు తిరిగి బీచ్ రోడ్డు ద్వారా ప్రయాణించి ఋషికొండ, సాగర్ నగర్, జోడుగుళ్లపాలెం మీదుగా వెళ్లాలని సూచించారు.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే కారులు, ద్విచక్ర వాహనాలు, ఆటోలు మొదలైనవి కార్ షెడ్ ముందు పెప్సీ కటింగ్ గుండా మిథులాపురి కాలనీ మీదుగ ఎం వివి సిటీ వెనుకగా వెళ్లి, లా కాలేజీ రోడ్డు మీదగా ఎన్ హెచ్ 16 చేరుకుని నగరంలోకి వెళ్లాలని తెలిపారు. లా కాలేజ్ రోడ్డు నుండి పనోరమ హిల్స్ మీదుగా, ఋషికొండ మీదుగా నగరంలోకి వెళ్ళవచ్చని చెప్పారు.విశాఖ నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళ్ళు బస్సులు ఇతర కమర్షియల్ వాహనములు హనుమంతవాక నుండి ఎడమవైపు తిరిగి ఆరిలోవ బి ఆర్ టి ఎస్ రోడ్డులో వెళ్లి అడవివరం వద్ద కుడివైపు తిరిగి ఆనందపురం మీదుగా వెళ్లాలని పేర్కొన్నారు.విశాఖ నగరంలో నుండి ఆనందపురం, విజయనగరం, శ్రీకాకుళం వైపు వెళు ్ళ కార్లు, ద్విచక్ర వాహనాలు ఆటోలు మొదలైనవి హనుమంతవాక జంక్షన్ నుండి ఎడమవైపు తిరిగి అడవివరం మీదుగా ఆనందపురం వెళ్ళవచ్చని లేదా హనుమంతవాక జంక్షన్ లేదా విశాఖ వ్యాలీ జంక్షన్ లేదా ఎండాడ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి బీచ్ రోడ్ గుండా వెళ్ళి తిమ్మాపురం వద్ద ఎడమవైపు తిరిగి మారికవలస వద్ద ఎన్ హెచ్ 16 చేరుకోవచ్చన్నారు.

### క్రికెట్ మ్యాచ్ చూడడానికి వచ్చే వాహనదారులకు సూచనలు..



విశాఖ నగరం నుండి స్టేడియం వైపుకు వచ్చే వివిఐపి విఐపి వాహనదారులు ఎన్ హెచ్-16 నందు స్టేడియం వరకు ప్రయాణించి ఏ- గ్రౌండ్, బి- గ్రౌండ్ అలాగే వి- కన్వెన్షన్ గ్రౌండ్లలో వారి వారి పాసు ప్రకారం చేరుకోవాలని స్పష్టం చేశారు.విశాఖ వైపు నుండి క్రికెట్ స్టేడియంకు వచ్చే ఇతర టికెట్ హోల్డర్స్ ఎన్ హెచ్-16 లో ప్రయాణించి స్టేడియం వద్ద గల ఓల్డ్ఏజ్ హోం జంక్షన్ వద్ద ఎడమవైపు తిరిగి సాంకేతిక ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్లో పార్కింగ్ చేరుకోవాలని సూచించారు.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం, గంభీరం, బోయపాలెం, కొమ్మాది వైపు నుండి వచ్చువారు కార్ షెడ్ జంక్షన్ వద్ద కుడివైపు తిరిగి సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ చేరవలెను లేదా కార్ షెడ్ జంక్షన్ ముందు గల పెప్సీ కటింగ్ నుండి ఎడమవైపు తిరిగి మిధులాపురి కాలనీ మీదుగా వచ్చి ఎం వివి సిటీ డబల్ రోడ్డు, పోలిశెట్టి వేణుగోపాలరావు గ్రౌండ్ లో పార్కింగ్ చేయవలెనని చెప్పారు.విశాఖ నగరం నుండి లేదా భీమిలివైపు నుండి బీచ్ రోడ్డు మీదగా స్టేడియం కు వచ్చు వారు ఐటి సెజ్ మీదుగా వచ్చి ఎం.వి.వి. సిటీ డబల్ రోడ్డు చేరి పార్కింగ్ చేసుకోవలెనని పేర్కొన్నారు.విశాఖ నగరం నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు ఎం.హెచ్-16 లో రాకుండా బీచ్ రోడ్ లో వచ్చి ఐటి సెజ్ మీదుగా లా కాలేజీ రోడ్డు లో పార్కింగ్ చేయవలెనని సూచించారు.శ్రీకాకుళం, విజయనగరం, ఆనందపురం వైపు నుండి వచ్చే ఆర్టీసీ స్పెషల్ బస్సులు మారికవలస వద్ద ఎడమవైపు తిరిగి తిమ్మాపురం రోడ్డు మీదుగా వచ్చి జురాంగ్ జంక్షన్ వద్ద కుడివైపుకు తిరిగి లా కాలేజ్ వద్దకు చేరుకుని పార్కింగ్ చేయవలెనని వెల్లడించారు.పత్రికా విలేకరులు తమ వాహనాలను తమకు కేటాయించిన గేట్ నెంబర్ .10 అలాగే 11 (శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద) పార్కింగ్ స్థలమునకు కార్ షెడ్ మీదుగా చేరుకొని పార్కింగ్ చేసుకోవలేనని తెలిపారు.మ్యాచ్ అనంతరం సాంకేతిక కాలేజ్ పార్కింగ్ గ్రౌండ్ లో పార్కింగ్ చేసుకున్న వాహన దారులు తిరిగి వెళ్ళేటప్పుడు విజేత సూపర్ మార్కెట్ అలాగే కార్ షెడ్ మీదుగా ప్రయాణించవలెనని సూచించారు.

# గోవింద్ క్లస్టర్లో భారీ అక్రమ నిర్మాణాలు

- ప్లాన్ లేకుండా ఆసుపత్రి,
- రోడ్డు వైండింగ్ ఆక్రమిస్తూ భారీ నిర్మాణాలు
- ప్లానింగ్ సెక్రటరీ గోవిందు పర్యవేక్షణ శూన్యం



**కంచరపాలెం, డిసెంబర్ 3, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ,జోన్5,57వార్డు సచివాలయం సంఖ్య 266, ప్లానింగ్ సెక్రటరీ గోవింద్ క్లస్టర్లో నిబంధనలకు విరుద్ధంగా రెండు అక్రమ నిర్మాణాలు ప్రక్క ప్రక్కనే జరుగుతున్నాయి బిఆర్టిసి రోడ్ నానుకొని 25 అడుగుల రోడ్డు వైన్డింగ్ ఆక్రమిస్తూ భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంది దాని వెనుక నిబంధనకు విరుద్ధంగా వ్యక్తిగత నివాస అనుమతులతో భారీ ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది ఈ రెండు చట్ట విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలే వీటికి ప్లాన్లు లేవు వీటిపై ఇంతవరకు టౌన్ ప్లానింగ్ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకున్న లేదు పైపెచ్చు నిర్మాణదారులకు టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ నిర్మాణాలను కొనసాగే దిశగా అడుగులు వేస్తున్నారు ప్లానింగ్ సెక్రటరీ ఇంతవరకు ఈ నిర్మాణంపై ఎటువంటి స్పందన ఇవ్వలేదు నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు ఈ అక్రమ నిర్మాణాలపై జోనల్ కార్యాలయం,5,జ్ఞానాపురం ఏసీపీ తిరుమలరావు,టిపిఓ ప్రవీణ్ కుమార్,పర్యవేక్షించిన దాఖలు లేవు కుర్చీలకే పరిమితం అవుతున్న అధికారులు అక్రమ నిర్మాణాలు ద్వారా వచ్చే ప్యాకేజీలకు మొగ్గు చూపుతున్నారు తప్ప ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొడుతూ ప్రభుత్వ ఆస్తులను కోల్పోతున్నాం అన్న స్పృహ లేకుండా వీరి నిర్వహణ ఉంది అంటే ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం అనే చెప్పవచ్చు సంస్థలో ఉన్నతాధికారులు ఉన్న చర్యలు తీసుకున్న విషయంలో అందరూ అలసత్వం చూపుతున్నవారే ప్రభుత్వ నిధులను కాపాడే దిశగా ఏ అధికారి అడుగులు వేయటం లేదు అనడంలో ఈ అక్రమ నిర్మాణాల ప్రత్యక్ష సాక్ష్యం జీవీఎంసీ కమిషనర్ స్పందించి జరుగుతున్న అక్రమాలకు సహకరిస్తున్న ప్లానింగ్ అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకొని నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని కమిషనర్ని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా కెల్ల సత్యనారాయణ జన్మదిన వేడుకలు



- కార్పొరేటర్ కెల్ల సునీత....
వార్డు అధ్యక్షులు ఏడవాక

**ఆరిలోవ, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలోగల ఆరిలోవకాలనీ జీవీఎంసీ కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్పొరేటర్ కెల్ల సునీత భర్త సత్యనారాయణ జన్మదిన వేడుకలు నాయకులు కార్యకర్తలు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆశీస్సులతో వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత , వార్డు అధ్యక్షులు ఎడువాక.సన్యాసిరావు , వార్డు కమిటీ, కూటమి కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. అనంతరం 18 వ వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణి పోలరావు, 62వ కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు, 90వవార్డు కార్పొరేటర్ బొమ్మిడి రమణ, ముక్కా కిషోర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొల్లిశోభ 11వ వార్డు అధ్యక్షులు ముగడ రాజారావు, క్యాటరింగ్ రాజు 12వ అధ్యక్షులు ఒమ్మి అప్పలరాజు, గాడి సత్యం, క్లస్టర్ ఇంచార్జ్ మద్దిల రాజేష్, 13 వార్డు ప్రధాన కార్యదర్శి తురకపూడి బాలస్వామి, సీనియర్ నాయకులు పోత్రకొండధర్మారావు, యల్లమిల్లి సురేష్, మహిళా అధ్యక్షురాలు మజ్జి రమణి, పి ఐ బాలరాజు, బిజెపి మండల అధ్యక్షులు సతీష్ కూటమి నాయకులు పాల్గొని కెల్ల సత్యనారాయణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఐఐఐటీలో ఇంటర్ క్యాంపస్ క్రీడా సంరంభం ప్రారంభం

**ఎచ్చెర్ల, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం (ఐఐఐటీ) పరిధిలోని నాలుగు క్యాంపస్‌ల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకమైన 'ఇంటర్ క్యాంపస్ స్పోర్ట్స్ టోర్నమెంట్' శుక్రవారం శ్రీకాకుళం ఐఐఐటీ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైంది. శ్రీకాకుళం స్పోర్ట్స్ బోర్డు, ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మెగా టోర్నమెంట్‌ను యూనివర్సిటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కొక్కిరాల వెంకట ధనబాలాజీ ముఖ్య అతిథిగా విచ్చేసి, క్రీడా మైదానంలో రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడా పోటీలలో ఆర్.కె. వ్యాలీ, నూజివీడు, ఒంగోలు, శ్రీకాకుళం ప్రాంగణాల విద్యార్థులు పాల్గొంటున్నారు. వాలీబాల్, చెస్ వంటి పలు క్రీడాంశాలలో వారు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనా అధికారి డాక్టర్ ముని రామకృష్ణ, డీన్ డాక్టర్ శివ రామకృష్ణ, ఫైనాన్స్ ఆఫీసర్ డాక్టర్ వాసు, వెల్ఫేర్ డీన్ డాక్టర్ రవి గేదెల పాల్గొన్నారు. స్పోర్ట్స్ డిపార్ట్‌మెంట్ అధ్యాపకులు దిలీప్ కుమార్, కృష్ణంరాజు, ఇతర క్యాంపస్‌ల ఫిజికల్ ఎడ్యుకేషన్ అధ్యాపకులు డాక్టర్ నవీన్, లావణ్యతో పాటు పెద్ద సంఖ్యలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# కొత్తూరు లో లోకేష్ కు దేశం శ్రేణులు స్వాగతం

**కొత్తూరు, డిశంబర్ 04, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెచ్ ఆర్ డి, మరియు, ఐటి, కమ్యూనికేషన్స్ మంత్రి నారా లోకేష్ ,పార్వతీపురం మన్యం జిల్లా భామిని మండలం పర్యటనకు గురువారం రాత్రి వెళ్తుండగా కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ లో తెలుగుదేశం శ్రేణులు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన పర్యటన షెడ్యూల్ అలికాం బత్తిలి రోడ్డు గుండా భామిని చేరుకుంటారని విడుదల చేశారు.మంత్రి నారా లోకేష్ సుమారు గంటన్నర ఆలస్యంగా పాలకొండ,సీతంపేట కొత్తూరు చేరుకొన్నారు. అంతవరకు లోకేష్ కోసం నిరీక్షణ చేసిన తెలుగుదేశం శ్రేణులు ఆయన్ని చూసేందుకు ఒక్కసారి ఆయన చుట్టు ముట్టా రు. మంత్రి నారా లోకేష్ ను గజమాలతోసత్కరించాడానికి మండల తెలుగుదేశం శ్రేణులు ప్రయత్నించినా ఆయన ఆగలేదు. మంత్రి నారా లోకేష్ తో జిల్లా తెలుగుదేశం అధ్యక్షులు కలమట వెంకటరమణ ఉన్నారు. లోకేష్ రాకకోసం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు సాయంత్రం ఐదు గంటల నుండి కొత్తూరు నాలుగు రోడ్ల జంక్షన్ లో నిరీక్షించారు. లోకేష్ కొత్తూరు వచ్చే సమయానికి దేశం శ్రేణులను కంట్రోల్ చేయలేకపోయారు. లోకేష్ ను చూసేందుకు పెద్ద ఎత్తున కార్యకర్తలు, నేతలు, అభిమానులు కొత్తూరు చేరుకోవడం తో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మంత్రి లోకేష్ కొత్తూరు లో నిలువ లేక పోవడం తో దేశం వర్గాల్లో తీవ్ర నిరాశ నిస్పృహలు వ్యక్తమయ్యాయి.

# పరుగు పందెంలో సత్తా చాటిన పుష్పలత...



**నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం కోడి రామ్మూర్తి స్టేడియంలో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి స్పోర్ట్స్ మీట్ లో నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి పి. పుష్పలత సత్తా చాటింది. 100 మీటర్స్ పరుగు పందెంలో జిల్లాస్థాయి 2వ స్థానాన్ని పుష్పలత సాధించినట్లు ప్రిన్సిపల్ పి. లత, తెలియజేశారు. 2025- 26 మేరా యువభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నారు. ఈ పోటీలలో పాల్గొన్న పుష్పలత పరుగు పందెంలో తన ప్రతిభ చాటింది. విద్యార్థిని వైస్ ప్రిన్సిపల్ శాంతిహెమ్, అధ్యాపకులు, పిడి భోగేశ్వరరావు అభినందించారు.

# అరుణాచలంలో శ్రేయ నృత్య ప్రదర్శన



**పాతపట్నం, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్:** పాతపట్నం జర్నలిస్ట్ కాలనీకి చెందిన శ్రేయ మిశ్రా అరుణాచలేశ్వర దివ్యక్షేత్రంలో నృత్య ప్రదర్శన జరిగింది. తమిళనాడు రాష్ట్రంలోని అరుణాచలేశ్వర్ దేవస్థానం ప్రాంగణంలో బుధవారం శ్రేయ కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది. అరుణాచలేశ్వర దేవస్థానం వారి ఆహ్వానం మేరకు అరుణాచల అగ్ని లింగ మహాదీపం మహోత్సవం లో సాంస్కృతిక కార్యక్రమాల లో భాగంగా శ్రేయ బృందం నృత్యం తో పాటు శ్రేయ ప్రదర్శించిన సోలో అన్నపూర్ణాదేవి అను కూచిపూడి శాస్త్రీయ గీత నృత్యానికి ప్రేక్షకులను ఆకట్టుకుంది. శ్రేయ నృత్యానికి ఆద్యాంతము ప్రేక్షకుల నుండి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమం నిర్వహించిన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ శ్రేయ దేశంలో అన్ని ప్రసిద్ధ దేవాలయాల్లో నృత్య ప్రదర్శన జరిగిందని త్వరలో తిరుపతి దేవస్థానంలో కూడా తన నృత్య ప్రదర్శన ఉంటుందని సభా ముఖంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాట్యాచార్యులు అర్చన ఉషశ్రీ, సారిక లు పాల్గొన్నారు.

# ముమ్మురంగా పొలీసుల తనిఖీలు




**కోటబొమ్మాళి, డిసెంబరు 4, మేజర్‌న్యూస్:** మండలంలోని పలు గ్రామాల్లో కిరాణా దుఖానాలలో దానికి ఎస్ఐ వి సత్యనారాయణ ఆదేశాల మేరకు ఏఎస్ఐ శంకరరావు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. దీనిలో భాగంగా మండలంలో గల నిమ్మాడ, నిమ్మాడ జంక్షన్, తిలారు రోడ్డు, జాతీయ రహదారిలో పలు దుఖానాల్లో ఏఆర్ నుంచి వచ్చిన జాగిలంతో నిషేదిత మద్దుపదార్థాల్కైన గంజాయి, డ్రగ్స్ తదితర మత్తుపదార్థాల కోసం తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా నిషేధిత మత్తుపదార్థాలు విక్రయించిన కొన్న కఠిన చర్యలు తీసుకోబడతాయని దుకాణదారులకు హెచ్చరించారు.

# కుమార్తె ఆచూకీ కోసం

కోటబొమ్మాళి, డిసెంబరు 4, మేజర్‌న్యూస్: అందరినీ కోల్పోయి ఆఖరికి ఎప్పుడో దూరమైన కుమార్తె అయినా తనకు తోడు నీడ అవుతుందేమోనని ఆ వృద్ధురాలి ఆవేదన అసంచలమైనది. వివరాల్లోకి వెళితే మండలం పట్టుపురం గ్రామానికి చెందిన బారికి లక్ష్మికి చెందిన కుమార్తె అయిన కరుణమ్మ (వివాహిత) కొన్నేళ్ల క్రితం మతమార్పిడి పేరుతో ఇల్లు వదిలి మరో మహిళతో కలిసి అదృష్టమైంది. అయితే అప్పట్లో తమకు చెప్పకుండా కుటుంబాన్ని వదిలి వెళ్ళిపోయిందని బాధతో ఎటువంటి ఫిర్యాదులు చేయలేకపోయారు. కాలక్రమేనా వృద్ధాప్యం మీద పడడం భర్త పోతయ్య ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందడంతో అనాదిగా మిగిలిన ఈ వృద్ధ లక్ష్మి తోడు కోసం నేడు కుమార్తె ఆచూకీ కోసం ప్రాకులాడుతుంది. మానసికంగా కూడా ఆమె అదుపుతొప్పుతోంది. ఈ తరుణంలో ఆమె కోటబొమ్మాళి ప్రకాష్ నగర్ కాలనీలో తమ బంధువుల సహాయంతో నివాసం ఉంటుంది. ఇప్పటికైనా కుమార్తె ఆచూకీ దొరికితే ఆఖరి క్షణాల్లో తనకు తోడుగా ఉంటుందేమోనని ఆమె ఆక్రందన వ్యక్తం చేసింది. అయితే ఇప్పుడు కన్నప్రేగు, నిస్సహాయ స్థితిలో దిక్కు తోచని పరిస్థితిలో బిడ్డ కోసం ఆమె తపిస్తున్న వైనం అందరినీ ఆలోచింప చేస్తుంది.



## మూడు జీవోలు ఇచ్చినా మోక్షం లేదు..

### – సి ఆర్ ఎం టి ల ఆవేదన...

నరసన్నపేట, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం సిఆర్ఎంటిలు గురువారం తాహసిల్దార్ సత్యనారాయణకు, ఎంఈఓ లు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడుకు తమ సమస్యలపై వినతి పత్రం అందించారు. సంవత్సరాల తరబడి రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నామని కానీ తమ వేతనాలలో మాత్రం ఏ మాత్రం పెరుగుదల లేకుండా మమ్మల్ని నిర్లక్ష్యం చేస్తున్నారని సమాన పనికి సమాన వేతనం కల్పించడం లేదని, అప్పటి ప్రభుత్వం 2019లోనే సమగ్ర శిక్ష ఉద్యోగులు అందరికీ మినిమం టైం స్కేల్ మంజూరు చేస్తూ 24,40,5, పేరిట 3 జీవోలు విడుదల చేశారు కానీ నేటికీ అవి అమలు కాలేదు అన్నారు. టైమ్ స్కేల్ మంజూరు చేసి విద్యా శాఖలో విలీనం చేయాలని, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్ మంజూరు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఎంటి జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. గిరిధర్, సిఆర్పి జి. శ్రీనివాసరావు, పెద్దవాడు, శైలజ, పొట్టన్న పాల్గొన్నారు




## పాఠశాలను సందర్శించిన సమగ్ర శిక్ష జిల్లా ఏపీసీ వేణుగోపాలరావు

కోటబొమ్మాళి, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: మండలంలోని కోటబొమ్మాళి కస్తూరిబా గాంధీ విద్యాలయం, బోయిన శారదా గోవిందరాజులు జడ్పీ బాలికోన్నత పాఠశాల, ఊడికలపాడు ప్రాథమికోన్నత పాఠశాలలను గురువారం సమగ్ర శిక్ష జిల్లా అదనపు ప్రాజెక్టు సమన్వయకర్త (ఏపీసీ) పి. వేణుగోపాలరావు సందర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని, అసెస్మెంట్ పుస్తకాలను పరిశీలించారు. కేజీబీవీలో పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లల హోలీ స్టిక్ ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. శుక్రవారం జరగనున్న మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ కార్యక్రమం ఆహ్వానితులు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం (ఎఫ్.ఎల్.ఎన్.) కార్యక్రమం పక్కాగా అమలు జరగాలని అన్నారు.సిబ్బందితో కలిసి పలు అంశాలు ముఖాముఖి మాట్లాడారు. విద్యా ప్రమాణాలు గూర్చి చర్చించారు. పదవ తరగతి విద్యార్థుల 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిశీలించారు. పిల్లల హెల్త్ కార్డులు పరిశీలించారు. లైబ్రరీ, లేబరేటరీ పరిశీలించారు. పాఠశాల విషయాలు, ప్రహరీ గోడ, కాలువలు విషయమై చర్చించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఏపీసీ వెంట మండల విద్యాశాఖ అధికారి 2 డి. గోవిందరావు, కేజీబీవీ ప్రిన్సిపల్ కె. లక్ష్మీ ప్రశాంతి, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజల ఆకాంక్షల మేరకు పలాస ను జిల్లా కేంద్రంగా ప్రకటించాలి

- జిల్లా కేంద్ర ఏర్పాటుకు అన్ని మౌలిక రంగ సౌకర్యాలు ఉన్నాయి
- వెనుకబడిన ప్రాంత అభివృద్ధికి పలాస జిల్లా తోనే సాధ్యం
- ఉద్దానం ప్రాంత చిరకాల స్వప్నం
- కళింగ సీమ అస్థిరత్వం ప్రశ్నార్థకం చేసిన ఆంధ్ర పెత్తందారులు
- పలాసను జిల్లా కేంద్రంగా సర్కార్ ప్రకటించే వరకు..పోరాటం కొనసాగిస్తాం - క్షేత్రస్థాయిలో జేపీసీతోనే మరింత ఉద్యమిస్తాం
- రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రజా సంఘాలు స్పష్టీకరణ



పలాస, డిసెంబర్ 4, మేజర్‌న్యూస్: రాష్ట్ర విభజన అనంతరం పరిపాలన సౌలభ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త జిల్లాల ఏర్పాటుకు శ్రీకారం చుడుతూ, వెనుకబడిన ప్రాంతమైన పలాసను జిల్లా కేంద్రంగా ఏర్పాటుచేసే ప్రతిపాదన ఉందంటూ,సూత్రప్రాయంగా తెలియజేసిన తర్వాత పలాస జిల్లా లేదంటూ కూటమి సర్కార్ చేసిన ప్రకటన పలాస ప్రాంత ప్రజల మనోభావాలను దెబ్బతీసినట్లు అయిందని ప్రముఖ సామాజికవేత్త,న్యాయవాది దువ్వాడ శ్రీధర్ (బాబా) నేతృత్వంలో పలు ప్రజా సంఘాలనాయకులు,న్యాయవాదులు, వైద్యులు,జర్నలిస్టులు,ఇతర మేధావి వర్గం ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం పలాస లోని గాలి మేడ వద్ద 'పలాస ను జిల్లా కేంద్రం' గా ప్రభుత్వం ప్రకటించాలంటూ ఒక రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్ దువ్వాడ శ్రీధర్ (బాబా) మాట్లాడుతూ ఉమ్మడి మద్రాస్ రాష్ట్రం లో కొంతకాలం, అంతకుముందు ఒడిస్సా రాష్ట్ర పాలకుల పాలన,ఆంధ్ర రాష్ట్ర పాలకులు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్,తరువాత విభజన ఆంధ్ర ప్రదేశ్,రాష్ట్ర పాలకులు పరిపాలించిన గాని శ్రీకాకుళం జిల్లాలో అత్యంత వెనుకబడిన ప్రాంతంగా,వలసల అడ్డాగా ముద్రపడిన పలాస ప్రాంతం స్వాతంత్ర్యం సిద్ధించి 7 దశాబ్దాలు గడిచిన గాని ఎటువంటి స్వాతంత్ర ఫలాలకు నోచుకోకుండా ఎంతో వెనుక బాటు తనంతో పాటు జరుగు బాటుతనం లేక ఇక్కడ ప్రజల జీవన ప్రమాణాలు అట్టడుగున ఉన్న తీరు చూస్తే ఆందోళన కలిగిస్తుందన్నారు.స్వాతంత్రం రాకముందు బర్మా (మయన్మార్) రాజధాని రంగూన్ వలస వెళ్లిన పరిస్థితి ఇక్కడ ఉండేదని,తర్వాత తీవ్ర కరువు కాటకాలు వల్ల భిలాయ్,అండమాన్ వంటి ప్రాంతాలకు ఈ ప్రాంత ప్రజలు వలసలు పోవడం పరిపాటయిందన్నారు.నేడు కూడా దేశంలో ఇతర ప్రాంతాలతో పాటు విదేశాలకు కూడా ఇచ్చాపురం,పలాస, టెక్కలి,పాతపట్నం నియోజకవర్గ ప్రజలు స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక వలసలు పోవడం జరుగుతుందని దువ్వాడ శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విశాల భావంతో రాజకీయాలకు అతీతంగా వెనుకబాటుకు గురైన నాలుగు నియోజకవర్గాలకు అనువైన ప్రాంతమైన పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించాలని ఆయన కోరారు. జేఏసీ కో కన్వీనర్ డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు మాట్లాడుతూ, వాస్తవానికి ఒకప్పుడు కటక్ సమీపంలో మహానది నుంచి పిఠాపురం సమీపంలో గోదావరి నది వరకు ఉన్న ప్రాంతం కళింగ సీమగా ఉండేదని,పరిపాలన సౌలభ్యం కోసం అనేకమార్లు కళింగ సీమ ముక్కలు ముక్కలుగా విడగొట్టడం జరిగిందని, ఎన్నో దశాబ్దాల నుంచి ఇక్కడ ప్రజానీకం తమ సొంత ప్రాంతం అస్థిరత్వం కాపాడుకునే ప్రయత్నంలో పలాస ను జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆకాంక్ష ప్రతి కలింగ సీమ పౌరుడు లో ఉందని ఆయన స్పష్టం చేశారు.అయితే పరిపాలన సౌలభ్యం అంటూ కలింగసీమను ఆంధ్రీకరించారని,కళింగ సీమ విస్తీర్ణం చాలా పెద్దదని,అయితే తక్కువ విస్తీర్ణం కలిగిన ఆంధ్ర ప్రాంతం లో విలీనం చేసిన తర్వాత కళింగ సీమ ఉనికి కనుమరుగైందన్నారు.ఈ ప్రాంత ప్రజలకు పోరాటాలు కొత్త కాదని,పూర్వకాలంలో అశోకుడు దండయాత్ర చేస్తే వీరోచితంగా కళింగ సీమలో ప్రజలంతా యుద్ధంలో తీవ్రంగా పోరాటం చేశారని,అలాగే స్వాతంత్ర ఫలాలు అందరికీ అందకుండా పెత్తందారులు దోచుకుంటే,వారికి బుద్ధి చెప్పేందుకు వామపక్ష తీవ్రవాదం ఇక్కడ విస్తరించిందని,మందస జమీందారీ అనుసరించిన ప్రజా వ్యతిరేక విధానంపై కూడా స్థానిక ప్రజలు పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు.అలాగే సోంపేటలో, సంతబొమ్మాలి లో నెలకొల్పాలనుకున్న థర్మల్ ప్లాంట్లకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడి తరిమికొట్టిన చరిత్ర ఈ గడ్డకు ఉందన్నారు.విద్య,వైద్య,పారిశ్రామికంగా వెనకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా కేంద్రంగా పలాస ప్రకటించే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని డాక్టర్ దువ్వాడ జీవితేశ్వరరావు స్పష్టం చేశారు.ఈ రౌండ్ సమావేశంలో ప్రముఖ న్యాయవాది వరిస హరిప్రసాద్ మాట్లాడుతూ.. పలాస ను జిల్లా కేంద్రంగా చేసేందుకు అన్ని మౌలికంగా వసతులు ఇక్కడ ఉన్నాయని,పలాస లో పెద్ద రైల్వే స్టేషన్,ఆర్డీవో కార్యాలయం,ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి,పలాస కిడ్నీ రీసెర్చ్ కేంద్రం,300కు పైగా జీడిపప్పు పరిశ్రమలు,జాతీయ రహదారి సౌకర్యం, పలాసలో ఆర్టీసీ డిపో,సమీపంలో మూలపేట పోర్ట్,మరి కొన్ని విద్యాసంస్థలు ఈ ప్రాంతంలో ఉన్నాయని ఆయన వివరించారు.మరో న్యాయవాది కామేశ్వర రావు పట్నాయక్ మాట్లాడుతూ,ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల స్వప్నమైన పలాసను జిల్లా కేంద్రంగా చేయాలన్న ఆకాంక్షను ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, అందుకు శాంతియుతంగానే ఇక్కడ ప్రజలు ఉద్యమిస్తారని,అంతేకాక పలాసను జిల్లా కేంద్రంగా ప్రకటించే వరకు క్షేత్రస్థాయిలో స్వచ్ఛందంగా ప్రజలు వివిధ రూపాలలో తమ నిరసనను తెలియజేస్తారని ఆయన సుతిమెత్తగా హెచ్చరించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో ఎన్.జి.ఓ సంఘ నాయకుడు బోనెల గోపాల్,మజ్జి పున్నయ్య,ఎల్ వి చలం,వంకల మాధవరావు,కుమార్ నాయక్,రోణంకి వెంకటరమణ,దువ్వాడ నవీన్ చౌదరి, మద్దిల రామారావు,కె.వినోద్,మహారాణా, మండపాక నర్సింగరావు,జర్నలిస్ట్ తలగాపు వెంకటరమణ,శేఖర్,రవి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం లో వృశ్చిక దీపారాధన మహోత్సవం

- అత్యంత వైభవంగా స్వామి వారి ఉత్సవం

(ప్రత్యేక ప్రతినిధి, మేజర్ న్యూస్)



ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం, కలియుగ వైకుంఠవాసి అయిన సింహాద్రిప్పన్న దేవస్థానం లో గురువారం నాడు వృశ్చిక దీపారాధన మహోత్సవం అత్యంత ఆధ్యాత్మిక శోభతో వైభవంగా జరిగింది. దేవదేవుని దర్శనం, ఉత్సవాల్లో పాల్గొనేందుకు భక్తులు తరలివచ్చారు. గురువారం సాయంత్రం దేవస్థానం పర్యవేక్షణ అధికారి బి. సత్య శ్రీనివాస్ పర్యవేక్షణలో ఉత్సవ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఆలయ స్థానాచార్యులు డాక్టర్ టి.పి. రాజగోపాల్ ఆధ్వర్యంలో,వేద పండితుల మంత్రోచ్ఛారణల నడుమ కార్యక్రమం కొనసాగింది.?ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసాచార్యులు, సీతారామాచార్యులు, మరియు ఇతర అర్చక స్వాముల చేత శ్రీ స్వామివారి,పరమ పవిత్రమైన వృశ్చిక దీపారాధన ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణలు, పూజలు నిర్వహించబడ్డాయి. దేవాలయం దివ్యమైన దీపాల కాంతులతో వెలుగులీనగా,భక్తజనం పారవశ్యంతో నరసింహనామ స్మరణ చేశారు.?దీపారాధన ముగిసిన అనంతరం, స్వామివారి తిరువీధి మహోత్సవం అత్యంత నేత్రపర్వంగా నిర్వహించబడింది. దేవదేవుని ఉత్సవమూర్తిని అత్యంత సుందరంగా అలంకరించి, పురాణ ప్రాశస్త్యం కలిగిన ఆలయ మాడ వీధులలో ఊరేగింపుగా మంగళకరమైన నాదస్వర వాయిద్యాలు, మధురమైన వేద మంత్రాల ఘోషతో మాడ వీధులు ప్రతిధ్వనించాయి.తిరువీధి సేవ అనంతరం, జోడి భద్రాల వద్ద అగ్నిహోత్రం కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ అగ్నిహోత్ర దర్శనం వల్ల సమస్త పాపాలు నశించి, శుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.?అనంతరం,ఉత్సవమూర్తిని ఆస్థాన మండపంలో వేంచేయింపజేసి, స్థానాచార్యుల ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, అర్చక బృందం వేద పండితులు, అధ్యాపకులు, ఉత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ?ఈ మహత్తరమైన ఆధ్యాత్మిక కార్యక్రమంలో దేవాలయం చుట్టుపక్కల ప్రాంతాల భక్తులు, గ్రామస్థులు పాల్గొన్నారు. నరసింహుని దర్శనం, ఊరేగింపులో పాల్గొన్నారు.

